

## ఒలింపిక్స్ నిర్వహణకు పూర్తిస్థాయిలో సన్నద్ధం

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ

'ఒలింపిక్స్-2036 క్రీడల నిర్వహణకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందని చెప్పారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లో 20కిపైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని ప్రధాని గుర్తుచేశారు.

- న్యూఢిల్లీ, (నినాదం)

2


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 5 జనవరి 2026 | సంపుటి: 22 | సంచిక: 104 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


# కార్పోరేషన్.. కాంప్రమైజ్ నో వన్

నువ్వా.. నేనా అన్నట్టుగా ఎత్తుగడలు

## పోటీకి ప్రధాన పార్టీల దూకుడు

- సన్నాహక సమావేశాలతో 'హస్తం' బిజీబిజీ..
- సైలెంట్‌గా కంకి కొడవలి పావులు
- సత్తా చాటేందుకు గులాబీ ప్రయత్నాలు..
- స్నేహ'హస్తం' కోసం సుత్తి కొడవలి చూపు..!!




కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. రాష్ట్రం ప్రభుత్వం సంక్రాంత్రి పండుగ తర్వాత ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేసింది. అందులో భాగంగా 60 డివిజన్లతో ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌లో ఉన్న ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రధాన పార్టీలు పావులు కదుపుతున్నాయి. గెలుపు గుర్రాల వేటలో ప్రధాన పార్టీల నేతలు బిజీబిజీగా ఉంటున్నారు.

– భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి 4 (నినాదం)

ఆర్థికంగా, ప్రజల్లో ఉన్న ఆదరణ వంటి విషయాలను పరిగణంలోకి తీసుకుని గత పంచాయతీ ఎన్నికల ఫలితాలను, పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏ పార్టీతో ఏ పార్టీ జట్టు కట్టనున్నది..? ఎవరితో ఎవరు కలిసి మేయర్ పీఠాన్ని దక్కించుకోనున్నారు..!? అన్న చర్చ ఇప్పుడు తెరపైకి వచ్చింది.

**కాంగ్రెస్‌తో సిపిఐ ప్రచ్ఛన్న యుద్ధమేనా..!?**

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పొత్తుతో సీపీఐ గెలవగా, ఆ తర్వాత జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల నుంచి ప్రతీ ఎన్నికలోనూ ఢీ అంటే ఢీ అన్నట్టుగానే పోటీలో తలపడ్డాయి. మా వల్లే గెలిచారన్న కాంగ్రెస్ నేతల ప్రచారం.. మా బలంతో గెలిచామన్న సీపీఐ ధీమా ఈ రెండు పార్టీల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి దారి తీసిందన్న చర్చ జరుగుతోంది. అందుకు ఆజ్యం పోసేలా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేయాలని చూస్తే నమ్మించి గొంతు కోశారని, ఎమ్మెల్యే ఎన్నికల్లో మీరు సపోర్ట్ చేస్తే.. ఎంపీ ఎన్నికల్లో మేము సపోర్ట్ చేశామని, చెల్లుకు చెల్లు అయ్యిందని, ఇక యుద్ధమే అన్నట్టుగా ఎమ్మెల్యే కూనంనేని చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపాయి. కాంగ్రెస్ ఎంపీ రాంసహాయం రఘురాం రెడ్డి సైతం ఓడిరచాలని చూసిన సింహం పార్టీకి చెందిన వారినే అభ్యర్థులుగా పంచాయతీ ఎన్నికల్లో పోటీకి ...మిగతా 2లో



# దుర్గాప్రసాద్ ద్రోహం చేశాడా?

## మావోయిస్టుల లేఖ నిజమైనదేనా?

- లేక నకిలీ నక్సలైట్ల బెదిరింపు లేఖా?
- ఆరా తీస్తున్న నిఘా వర్గాలు
- హిడ్మా ఆచూకీ చెప్పాల్సిన అవసరం ఏంటి?
- రాజకీయ కుట్ర ఏమైనా దాగి ఉందా?
- రకరకాలుగా జోరుగా జనంలో చర్చ



**ఏజెన్సీ ప్రతినిధి (భద్రాద్రి కొత్తగూడెం)**

టిపిసిసి ప్రధాన కార్యదర్శి, చర్ల మండల నివాసి నల్లపు దుర్గాప్రసాద్‌పై ఆరోపణలతో మావోయిస్టు పార్టీ విడుదల చేసిన లేఖ రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనమైంది. దాడుల సూత్రధారి, మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా ఎన్‌కౌంటర్‌కి బాధ్యులైన వారిలో అధికార కాంగ్రెస్ పార్టీ లీడర్ నల్లపు దుర్గాప్రసాద్ కూడా ఒకరనేది మావోయిస్టు నేత విప్లవ విడుదల చేసిన లేఖ సారాంశం. నిజంగా ఇది మావోయిస్టు పార్టీ విడుదల చేసిన లేఖేనా.. లేక నకిలీలు సృష్టించిన బ్లాక్‌మెయిల్ లేఖా.. అనేది తెలియాల్సి ఉంది. ఎందుకంటే గతంలో మావోయిస్టుల పేరుతో నకిలీలు విడుదల చేసిన బ్లాక్‌మెయిల్ హెచ్చరిక లేఖలు చర్ల ప్రాంతంలో ...మిగతా 2లో

## అభిషేక్ సింఘ్వీతో సీఎం రేవంత్ భేటీ

పోలవరం-నల్లమల సాగర్‌పై పిటిషన్‌పై నేడు సుప్రీంకోర్టులో విచారణ



2

## తెలంగాణకు నెం.1 విలన్ కాంగ్రెస్సే

మాజీ మంత్రి హరీశ్‌రావు

సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణభవన్‌లో పీపీటీ



**హైదరాబాద్, జనవరి 4 (నినాదం):** తెలంగాణ ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం అంతా ఇంతా కాదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రాతో కలిపింది కాంగ్రెస్సే, మన విద్యార్థులను పొట్టనపెట్టుకుంది కాంగ్రెస్సే, మన ప్రాజెక్టులను రద్దుచేసింది కాంగ్రెస్సే అని ఆయన విమర్శించారు. చివరికి 11వ షెడ్యూల్‌లో కూడా పాలమూరు, ...మిగతా 2లో



## అస్సాం స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్‌గా ప్రియాంక గాంధీ

కీలక బాధ్యతలు అప్పగింత

**న్యూఢిల్లీ, (నినాదం):**

కాంగ్రెస్ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీకి ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ ఏడాది అస్సాంలో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఆమెను నియమించింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రియాంక కమిటీలో లోకసభ ఎంపీలు ఇమ్రాన్ ...మిగతా 2లో




## భోగాపురం కల సాకారం.. ల్యాండైన తొలి విమానం

విజయవంతంగా పూర్తయిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్

- విమానంలో ప్రయాణించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- 96 శాతానికి పైగా పూర్తయిన ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు
- జూన్ 26న విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు

**విజయనగరం, జనవరి 4 (నినాదం):** ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తొలిసారి విమానం ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఏ320 కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది.

2

## మా పునాది వల్లే ఈ మైలురాయి

భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్

భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్‌పై స్పందించిన జగన్

ఇది ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయి అని వ్యాఖ్య

మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి

## ఆదివాసీల అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర

చిలకలగుట్ట పవిత్రత కాపాడటం మన అందరి బాధ్యత

మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఆదివాసీల ఆత్మగౌరవం అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర రూపు దిద్దుకుంటుందని , సమ్మక్క దేవత కొలువైన చిలకలగుట్ట పవిత్రత కాపాడటం మన అందరి బాధ్యత అని, పూజారులు – ఆదివాసి సంఘాలు – అధికారుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలని ...మిగతా 2లో

## మార్చి 3న తిరుమల ఆలయం మూసివేత

ఆర్జిత సేవలు రద్దు

**తిరుమల, జనవరి 4 (నినాదం):** చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న తిరుమల శ్రీవారి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. ఆ రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సుమారు 10.30 గంటల పాటు మూసివేయనున్నట్లు పేర్కొన్నారు.

2





## అవినీతిపై తెలంగాణ జాగృతి పోరాటం

కల్వకుంట్ల కవిత

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 4( నినాదం)**

రాష్ట్రంలో జరిగే అవినీతిపై తెలంగాణ జాగృతి పోరాడుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్వీకే బాంకెట్ హాలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... కృష్ణా నది నీళ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరలిస్తుంటే జిల్లా ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చోద్యం చూస్తున్నారని అన్నారు. కర్ణాటక ప్రభుత్వం 5 టీఎంసీల డ్యాం ఎత్తును పెంచితే 100 టీఎంసీల నీటిని కోల్పోతున్నామని తద్వారా పది లక్షల ఎకరాలను సాగు చేయవచ్చని అన్నారు. కృష్ణా నది నీటి వాటపై అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి చర్చించడం ...మిగతా 2లో

## వెనెజువెలాలో దారుణ పరిస్థితులు

కరెంటు లేదు.. ఆహారం, ఫోన్ల ఛార్జింగ్ కోసం బారులు



2

## వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్

అమెరికా దాడుల్లో 40 మంది మృతి!

వెనెజువెలా రక్షణ కోసం డెల్సీ రోడ్రిగ్జ్ పదవి చేపట్టాలన్న ఆ దేశ సుప్రీంకోర్టు






## ఒలింపిక్స్ నిర్వహణకు పూర్తిస్థాయిలో సన్నద్ధం

అండర్–17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ లాంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ ఆతిథ్యం ఇచ్చిందన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని చెప్పారు. భారత్ అభివృద్ధి వృత్తాంతాన్ని ప్రధాని మోదీ వాలీబాల్ క్రీడతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరితో సాధ్యం కాదనే విషయాన్ని ఈ వాలీబాల్ క్రీడ తెలియజేస్తుందని, మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని, వాటిని నెరవేర్చినప్పుడే మనం విజయం సాధిస్తామని చెప్పారు. కాగా జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యి మందికిపైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో వారణాసి నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని వాలీబాల్ ఛాంపియన్‌షిప్ నిర్వాహకులు చెబుతున్నారు.

## దుర్గాప్రసాద్ ద్రోహం చేశాడా?

**మొదటి పేజీ తరువాయి**

అనేకం ఉన్నాయి. వాటి గుట్టుని నిఘా వర్గాలు రట్టు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అదే క్రమంలో ఈ లేఖపై కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రత్యేక నిఘా వర్గాలు, భద్రాద్రి పోలీసులు ఆరా తీస్తున్నట్లుగా సమాచారం. ప్రభుత్వ నిషేధిత మావోయిస్టులతో ఆయనకు ఎలాంటి పంచాయితీ లేదు. మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆయన స్టేట్మెంట్స్ ఇచ్చిన సందర్భాలు కూడా లేవు. పోలీసులకు మెప్పుగా పనిచేసిందీ లేదు. డబ్బు కోసం కక్కుర్తిపడి రాజకీయం చేసే వ్యక్తిత్వం కూడా కాదు. అలాంటప్పుడు నిజంగా హిడ్మా గుట్టు ఆయనకు తెలిసినా అది పోలీసులకు చెప్పాల్సిన అవసరం ఏంటి.. ఆయన నిజంగా హిడ్మా సమాచారం పోలీసులకు చెప్పి ఉంటే తన ప్రాణాలకు ముప్పు తప్పదని తెలిసి ఊరు విడిచి పోకుండా చర్లలోనే ఎందుకు ఉంటున్నట్లు.. మావోయిస్టు పార్టీ ఇతర ఏ కారణాలకైనా క్షమాభిక్ష పెడుతుంది. కానీ ఉద్యమ నష్టాన్ని సహించదని ఆయనకు తెలియదా.. తెలిసి కూడా ప్రాణాలకు తెగించి ఎందుకు ద్రోహం చేసినట్లు అనే రకరకాల ప్రశ్నలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల్లో జోరుగా చర్చ జరుగుతోంది. గతంలో ఇదే నల్లపు దుర్గాప్రసాద్‌పై కొన్ని దుష్టశక్తులు మావోయిస్టుల పేరుతో ఫేక్ లెటర్ విడుదల చేసి భంగపడ్డారు. ఇప్పుడు కూడా ఆయన రాజకీయ ఎదుగుదలని జీర్ణించుకోలేని శక్తులు మావోయిస్టులని అడ్డం పెట్టుకొని ఈ లెటర్ విడుదల చేసి ఉంటారని దుర్గాప్రసాద్ అనుచరులు భావిస్తున్నారు. ఇది ముమ్మాటికి నకిలీ లేఖ అనేది వారి నమ్మకం. ఇందులో రాజకీయ కుట్ర కోణం దాగి ఉందనేది వారి ఆరోపణ. ఈ లేఖపై పోలీసుల స్పందన కోసం వారు వేచి చూస్తున్నారు. త్వరలోనే దుర్గాప్రసాద్ అనుచరులు, అభిమానులు మీడియా ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



## అవినీతిపై తెలంగాణ జాగృతి పోరాటం

**మొదటి పేజీ తరువాయి**

లేదని విమర్శించారు. కర్ణాటక ప్రభుత్వం అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని తద్వారా కృష్ణానది నీళ్లను తెలంగాణ రాష్ట్రం కోల్పోతుందని అన్నారు. సూర్యాపేట పట్టణం మధ్యలో కలెక్టరేట్ కార్యాలయాన్ని నిర్మించాల్సింది పోయి మూడు కిలోమీటర్ల దూరంలో నిర్మించడంతో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు జగదీశ్ రెడ్డి అనుచరులు చుట్టుపక్కల భూములపై అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. తుంగతుర్తి లో కస్తూర్బా కాలేజ్ పరిస్థితి అధ్వానంగా మారిందని వర్షాకాలంలో నీరు వస్తుండడంతో దోమలతో విద్యార్థులు తీవ్ర జ్వరంతో ఆసుపత్రి పాలవుతున్నారని అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రికి రెండుసార్లు శంకుస్థాపన చేశారని ఎద్దేవ చేశారు .వెలుగుపల్లిలో రుద్రమ చెరువుకు రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని సూచించారు. సూర్యాపేటలో ఇల్లు కూల్చి నష్టపరిహారం ఇవ్వడం మర్చిపోయారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇష్టం వచ్చినట్టుగా సిమెంట్ రోడ్డు వేసి నేడు డ్రైనేజీ నిర్మాణం పనుల కోసం ఆ సీసీ రోడ్డును తవ్వి వదిలేసి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నారని పేర్కొన్నారు. జగదీశ్ రెడ్డి దత్తత తీసుకున్న చేదేళ్ల గ్రామం రోడ్లు దీనస్థితిలో ఉన్నాయని సూర్యాపేటలో ఉన్న కర్ణాల కాలువలు జగదీశ్ రెడ్డి అనుచరులు కబ్జా చేసి వెంచర్ కు దారి మళ్ళించుకున్నారని అన్నారు. ఆటోనగర్ కు 50 ఎకరాల స్థలం ఇస్తారని ఐదు ఎకరాల స్థలం కూడా ఇవ్వలేదని విమర్శించారు. గతంలో జగదీశ్ రెడ్డి తల్లి జ్ఞాపకార్థం పాత ఎస్పీ ఆఫీసులో ఏర్పాటు చేసిన కమిటీ పోటీలలో 26 మంది తీవ్ర గాయాలు కాగా కనీసం వారికి ఆసుపత్రి ఖర్చులను కూడా భరించలేదని పేర్కొన్నారు నాగారం సర్పంచ్ ఎన్నికలలో 10,000 పట్టుచీర ఇచ్చి తన తండ్రిని గెలిపించుటలో శ్రద్ధ చూపించిన జగదీశ్ రెడ్డి సూర్యాపేటలో జరిగిన అవినీతిపై ఏనాడూ చర్చించలేదని విమర్శించారు. అనంతరం తెలంగాణ జాగృతి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

## మార్చి 3న తిరుమల ఆలయం మూసివేత

మార్చి 3న సాయంత్రం 3.20 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 6.47 గంటలకు పూర్తవుతుందని చెప్పారు. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం జరుగుతుందని, అదే రోజు సాయంత్రం 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యహవచనం నిర్వహిస్తరాని తెలిపారు. ఆ తర్వాత రాత్రి 8:30గంటల నుంచి ఆలయం పునః ప్రారంభవుతుంది. చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న అష్టదళ పాద పద్మారాధన సేవ, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల యాత్రకు ప్లాన్ చేసుకోవాలని భక్తులకు సూచించారు.



# వెనెజువెలాలో దారుణ పరిస్థితులు

**కారకాస్ (నినాదం)**

ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా.. వెనెజువెలాపై అమెరికా ఒక్కసారిగా మెరుపుదాడులకు పాల్పడింది. ఈ దాడులతో ఆ దేశ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వైమానిక దాడుల్లో కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్ గ్రిడ్‌లు దెబ్బతినడంతో కారకాస్‌లోని అనేక ప్రాంతాల్లో కరెంట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూపర్ మార్కెట్లు మూతపడటంతో.. చిన్న దుకాణాల వద్ద ప్రజలు ఆహారం కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి తలెత్తింది. కారకాస్‌లోని భారతీయుడు సునీల్ మల్హోత్రా మీడియాతో మాట్లాడుతూ అక్కడి పరిస్థితులను వివరించారు. 'భారీ నష్టం జరిగింది. కారకాస్‌లోని విమానాశ్రయంపై కూడా అమెరికా దాడి చేసింది. నగరానికి 100 కి.మీల దూరంలో ఓ వైమానిక స్థావరం ఉంది. దేశంలోనే అతిపెద్దది. అది కూడా దెబ్బతింది. ఫోర్ట్‌ట్యూనా మిలిటరీ స్థావరం వద్ద ఎక్కు నష్టం జరిగింది. దాడి అనంతరం అన్ని సూపర్ మార్కెట్లు మూసేశారు. చిన్న దుకాణాలు మాత్రమే తెరిచి ఉన్నాయి. వాటి ముందు పొడవైన క్యూలు కన్పిస్తున్నాయి. ప్రతి చోటా 500– 600 మంది బారులు తీరారు. ఫార్మసీల వద్ద చాలా పెద్ద క్యూలు కన్పిస్తున్నాయి' అని పేర్కొన్నారు. ప్రజా రవాణా సేవలు కూడా నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు. భయంతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు కూడా రావడం లేదన్నారు. కరెంటు లేకపోవడంతో ఫోన్ల ఛార్జింగ్‌కు కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. రోడ్లపై ఉన్న కొన్ని విద్యుత్ దీపాల వద్ద కరెంటు ఉండటంతో.. దాని నుంచి ప్రజలు ఫోన్‌లకు ఛార్జింగ్ పెట్టుకుంటున్నారని వెల్లడించారు. తన ఫోన్‌ను ఛార్జ్ చేసుకోవడం కోసం చాలా దూరం నడిచి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని మల్హోత్రా తెలిపారు. కరెంటు సమస్య ఎప్పుడు తీరుతుందనే దానిపై స్థానిక యంత్రాంగం నుంచి స్పష్టమైన ప్రకటన ఏదీ రాలేదన్నారు. ఇక, కారకాస్‌లో భారతీయుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆ దేశంలో నివసిస్తున్న భారతీయుల కోసం అక్కడి భారత రాయబార కార్యాలయం ఓ వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసింది. దాని నుంచి ముఖ్యమైన సూచనలు చేస్తోంది.




## వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్

వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను అమెరికా అదుపులోకి తీసుకోవడంతో ఆ దేశ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. వెనెజువెలా రక్షణ కోసం డెల్సీ రోడ్రిగ్జ్ ఈ పదవి చేపట్టాలని పేర్కొంది. వెనెజువెలాను తామే నడిపిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇంతకుముందు ప్రకటన చేశారు. అధికార బదిలీ జరిగే వరకూ వెనెజువెలాను నడిపిస్తామన్నారు. ఈ నేపథ్యంలోనే వెనెజువెలా సుప్రీంకోర్టు అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలని ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను ఆదేశించడం ప్రాధాన్యం సంతరించుకుంది.వెనెజువెలా రాజధాని కారకాస్‌పై మెరుపుదాడి చేసి ఆ దేశాధ్యక్షుడు నికొలస్ మదురో, ఆయన భార్యను అమెరికా సైన్యం బంధించి తీసుకెళ్లింది. దీంతో ప్రభుత్వ పరిపాలనా కొనసాగింపు, దేశ రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెనుజువెలా సుప్రీం కోర్టు వెల్లడించింది.

# కార్పొరేషన్.. కాంప్రమైజ్ నో వన్

**మొదటి పేజీ తరువాయి**

దింపారంటూ ఘాటుగానే మాట్లాడారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్, సిపిఐ మధ్య దోస్తీ కటీఫ్ అయ్యిందన్న భావన అన్ని రాజకీయ వర్గాల్లో స్పష్టంగా కనిపించింది. ఎన్నికల ముగిశాక ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాత్రం మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే కూనంనేని కాంగ్రెస్, సిపిఐ మధ్య స్నేహపూర్వక పోటీనే నడిచిందంటూ చేసిన వ్యాఖ్యలు అందర్నీ ఆశ్చర్యానికి గురిచేయగా, రెండు పార్టీల మధ్య మళ్లీ స్నేహగీతం పాడాలని చూశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే త్వరలో జరగనున్న కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో హస్తం, కంకి కొడవలి దోస్తీ ఉంటుందా..!? పోటీ ఉంటుందా.!? అన్నది ఇప్పుడు చర్చ జరుగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్‌పై పట్టు సాధిస్తే తిరుగులేని శక్తిగా ఎదగొచ్చన్న భావన రెండు పార్టీల నేతల్లో ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే సన్నాహక సమావేశాలతో కార్పొరేషన్ ఎన్నికలకు సమరశంఖం పూరించగా, సీపీఐ మాత్రం సైలెంట్‌గా పని మొదలుపెట్టింది. ఈ పరిణామాలు చూస్తే కాంగ్రెస్, సీపీఐ మధ్య మళ్లీ పోటీ హోరాహోరీగానే ఉండనున్నదన్న చర్చ ఇప్పుడు కొత్తగూడెంలో జోరుగా సాగుతోంది.

**అంతర్గత పోరుతో గులాబీ సత్తా చాటేనా..!?**

ఈ ఎన్నికల్లో ఎలాగైనా పట్టు నిలుపుకుని సత్తా చాటాలని అటు గులాబీ పార్టీ సైతం భావిస్తోంది. గతంలో మున్సిపాలిటీగా ఉన్న కొత్తగూడెంలో 36 వార్డులకు గాను 25 వార్డులు గెలవడంతో పాటుగా చైర్మన్, వైస్ చైర్మన్ స్థానాల బిఆర్ఎస్ ఖాతాలోనే ఉండేవి. 8 వార్డులు సీపీఐ గెలిచి సత్తా చాటింది. స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు గెలవగా, కాంగ్రెస్ మాత్రం ఒక్క సీటుకే పరిమితమైంది. ఈ సారి కూడా అదే పట్టు నిలుపుకోవాలని కార్యకర్తలు భావిస్తుండగా, పార్టీలో మాజీ ఎమ్మెల్యే వర్సెస్ జిల్లా అధ్యక్షుని మధ్య అంతర్గత పోరు పార్టీకి నష్టం చేకూర్చే అవకాశం లేకపోలేదు. ఇది చాలదన్నట్టు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తన ప్రాభాల్యాన్ని నిరూపించుకునే పనిలో ఇక్కడ పావులు కదుపుతుండడంతో కొందరు నేతలకు మనసు పట్టడం లేదన్నట్టుగా ఆ పార్టీ వర్గాల్లోనే చర్చ జరుగుతోంది. అసలే అధికారం కోల్పోయి ఉన్న గులాబీ పార్టీని బలోపేతం చేయాల్సింది పోయి ఇలా అంతర్గత కుమ్ములాటలతో బలం కోల్పోయే పరిస్థితి ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.




**కమల వికాసం సాధ్యమేనా..!?**

రాష్ట్రంలో 8 ఎంపీ స్థానాలు, 8 ఎమ్మెల్యే స్థానాలతో ఓ పక్క పట్టు బిగిస్తున్న బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాత్రం తన మనుగడ సాధించలేకపోతోంది. జిల్లా అధ్యక్షుల ఒంటెద్దు పోకడలు, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో వైఫల్యం, బలమైన క్యాడర్ నిర్మాణంలో విఫలం చెందడం అందుకు కారణాలుగా పార్టీ నేతలు భావిస్తున్నారు. అయితే గత పంచాయతీ ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల కలుపుకుని బరిలో నిలిచినా ఒక్కటంటే ఒక్క సర్పంచ్ స్థానం గెలవకపోవడం కార్యకర్తల్లో నిరుస్సాహం నెలకొంది. అయితే ఈ కార్పొరేషన్ ఎన్నికల్లోనైనా తమ సత్తా చాటాలన్న భావనలో పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర వ్యాప్తంగా ఒంటరిగా పోటీ చేసినా సోదర వామపక్ష పార్టీ సీపీఐకి మద్దతు ఇచ్చింది. పొత్తులు, ఎత్తుగడల వైఫల్యంతో మున్సిపాలిటీ పాలకవర్గంలో ప్రాతినిధ్యం కోల్పోయిన సీపీఐ(ఎం) ఈ ఎన్నికల్లో అయినా తన మనుగడ సాధించేందుకు గెలుపు గుర్రాలతో కలిసి పనిచేయాలని భావిస్తున్నట్టుగా ఆ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఏది ఏమైనప్పటికీ ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్ని పార్టీలు మల్లగుల్లాలు పడుతున్నాయి. ఈ ఎన్నికలలో ఏ పార్టీకి ప్రజలు పట్టం కట్టనున్నారు..!! ఏ పార్టీ నేతలు ఎటువైపు ఉంటారో..!? ఓటర్ల నాడి ఏ పార్టీ నేతలు పట్టనున్నారో వేచి చూడాలి..!!

## అస్సాం స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్‌గా ప్రియాంక గాంధీ

**మొదటి పేజీ తరువాయి**

మసూద్, సప్తగిరి శంకర్ ఉలకతో పాటు సిరివెల్ల ప్రసాద్‌ను సభ్యులుగా నియమించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖరారు, ఎన్నికల ముందు జరగాల్సిన అంతర్గత సంప్రదింపులు వంటివి ఈ కమిటీ నిర్వహించనుంది. ఇక, పశ్చిమ బెంగాల్, కేరళ. తమిళనాడు పుద్దుచ్చేరిలకు కూడా స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## అభిషేక్ సింఘ్వితో సీఎం రేవంత్ భేటీ

**ముంబయి, జనవరి 4 (నినాదం):**

సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్విని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముంబయిలో కలిశారు. పోలవరం–నల్లమల సాగర్‌పై రాష్ట్ర పిటిషన్‌పై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్థ వాదనలు వినిపించాలని సీఎం సూచించారు. అన్ని ఆధారాలను సిద్ధం చేసుకోవాలని అధికారులను సీఎం, మంత్రి అప్రమత్తం చేశారు.




## తెలంగాణకు నెం.1 విలన్ కాంగ్రెస్సే

**మొదటి పేజీ తరువాయి**

దిండి ప్రాజెక్టులను పెట్టకుండా పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణభవన్‌లో పీపీటీ ఇస్తూ హరీశ్‌రావు ఈ కామెంట్స్ చేశారు. హరీశ్‌రావు కామెంట్స్ ఆయన మాటల్లోనే.. 'తెలంగాణ ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం అంతా ఇంతా కాదు. మన ప్రాంతాన్ని ఆంధ్రాతో కలిపింది కాంగ్రెస్. మన విద్యార్థులను పొట్టన పెట్టుకుంది కాంగ్రెస్. మన ప్రాజెక్టులను రద్దుచేసింది కాంగ్రెస్. చివరికి 11వ షెడ్యూల్‌లో కూడా పాలమూరు, దిండి ప్రాజెక్టులను పెట్టకుండా పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేసింది కాంగ్రెస్. ఇంక సోనియాగాంధీ రక్షణలు కల్పించిందని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నడు. ఏం రక్షణలు కల్పించింది..? పాలమూరు, దిండి ప్రాజెక్టులను 11వ షెడ్యూల్‌లో పెట్టకపోవడం రక్షణనా, నీటి పంపకాలు సెక్షన్ 3 ప్రకారం చేయాలని చెప్పకపోవడం రక్షణనా..?' అని ప్రశ్నించారు. 'తెలంగాణ ప్రాంతానికి నాడైనా, నేడైనా నెంబర్‌వన్ విలనే కాంగ్రెస్ పార్టీ' అని కేసీఆర్ చెప్పిన మాటలు అక్షర సత్యమని ఇయ్యాల తేలిపోయింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కృష్ణా ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పజెప్తం అంటడు. కృష్ణానదీ జలాల్లో అతితక్కువ వినియోగం చేస్తరు. ఇప్పుడు గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై లోపాయికారిగా ఒప్పందం చేసుకుంటరు' అని హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు.

## ఆదివాసీల అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం హరిత హోటల్ లో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 నిర్వహణపై మేడారం వన దేవతల పూజారులతో , ఆదివాసి సంఘాల నాయకులు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రాలతో కలిసి అభిప్రాయాల సేకరణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర 2026 విజయవంతం చేయడానికి పూజారుల ఆదివాసి సంఘాల నాయకుల సహకారం ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పూజారుల , ఆదివాసి సంఘాల సలహాలు సూచనలు వారి సమన్వయం తో జాతర విజయవంతం చేస్తామని తెలిపారు. కోట్లాదిమంది భక్తుల విశ్వాసం మేడారం జాతర తరతరాలకు గుర్తుండిపోయేలా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని, సమ్మక్క సారలమ్మ వారసులుగా గిరిజనులకు గుర్తింపు లభిస్తుందని, ఆదివాసి సంఘాలు వారి సభ్యుల వివరాలు అధికారులకు అందించాలని పేర్కొన్నారు. చిలకలగుట్ట నుంచి సమ్మక్క దేవతను తీసుకవచేటప్పుడు ఆదివాసి యువజన సంఘాలు సమన్వయం పాటించాలని , వాలంటరీ సభ్యులకు మహిళలకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. జాతర సమయంలో ఇసుక లారీలను పూర్తిగా బంద్ చేయడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు దర్శనం ఏ విధంగా చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ మనన్ భట్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ఐటీడీఏ ఏ పి ఓ వసంతరావు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆదివాసి సంఘాల నాయకులు, ఐటిడిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భోగాపురం కల సాకారం.. ల్యాండైన తొలి విమానం

**మొదటి పేజీ తరువాయి**

ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులు ప్రయాణించారు. విమానాశ్రయం ప్రారంభానికి ముందు రన్‌వే, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించేందుకు ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో, ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలనేది నారా లోకేశ్ ఆలోచన అని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టంపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, ప్రధాని మోదీ దార్శనికతతో 2014–19 ఎన్డీఏ హయాంలో ప్రారంభించిన ఈ విమానాశ్రయం, 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్రను కొత్త శిఖరాలకు చేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ పీపీపీ పద్ధతిలో ఈ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దారు. రానున్న 4–5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆదివారం ఉదయం 10.15 గంటల సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్ ఇక్కడి రన్‌వేపై దిగింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ ఛైర్మన్ తదితరులు ప్రయాణించారు. అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు పనులు ఇప్పటికే 96 శాతం పూర్తయినట్లు నిర్మాణ సంస్థ జీఎంఆర్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో విమానాశ్రయాన్ని జూన్ 26న అధికారికంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేశారు. ఈ టెస్ట్ ఫ్లైట్ విజయవంతం కావడంతో త్వరలోనే ఈ ప్రాంతం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.



## మా పునాది వల్లే ఈ మైలురాయి

**భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్**

విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, "మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్టమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం" అని వివరించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



CHANGE OF NAME

I, KAMESWARARAO KANTIPUDI S/O K CHITTI KAMANNA born on 17/04/1964 residing at B 203 MUPPA AISWARYA SAI BABA TEMPLE STREET PUPPALAGODA NARSINGI HYDERABAD 500089 my father name to KAMANNA CHITTI KATIPUDI a/s KAMESWARAO K vide affidavit dated 02-01-2026 at NARSINGI

## కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం అందించిన నెమలి అనిల్ కుమార్



కాప్రా, జనవరి4 (నినాదం) : కిడ్నీ సంబంధిత వ్యాధితో ఇబ్బందులు పడుతున్న మల్లాపూర్ డివిజన్ న్యూ భవాని నగర్ కాలనీ వాసి హరి కుటుంబానికి గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అండగా నిలిచారు. మల్లాపూర్ కాంగ్రెస్ కార్యకర్తల సమాచారంతో హరి కుటుంబాన్ని వారి నివాసంలో నెమలి అనిల్ కుమార్ పరామర్శించి 10000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి తగిన పథకాలు ఇప్పించే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అక్బర్, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్, కోయలకొండ రాజేష్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బాతరాజు రాహుల్, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం
Email : knrcmnr@rediffmail.com
'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నెం. E1 / DB / MCK / 8201 / 246 / 2025-26 తేది: 03.01.2026
సమ్మక్క జాతర సందర్భంగా 05 నెంబర్ల తాత్కాలిక ఏర్పాట్లు - మొత్తం అంచనా వ్యయం రూ. 52.00 లక్షలు MGF మరియు MCK లో 4 నెంబర్ల అత్యవసర అభివృద్ధి పని - మొత్తం అంచనా వ్యయం రూ. 39.10 లక్షలు MGF క్రింద.
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 05-01-2026న సా. 04.00 గం.లకు
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 13-01-2026న సా. 04.00 గం.లకు
తదుపరి వివరాలను www.tender.telangana.gov.in వెబ్ సైట్ వద్ద చూడవచ్చును.
సం/- కమీషనర్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్
DIPR RO NO. 13040-PP/CL/ADVT/1/2025-26, Dt: 04.01.2026

# గిరిజన సంస్కృతికి శాశ్వత చిరునామాగా నిలుపుతాం

**చరిత్రలో కని విని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహణ**

**ఆదివాసి బిజిల సుందర శిల్పాలతో ఆలయ ప్రాంగణం ఏర్పాటు**

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): ఆదివాసీ బీజిల సుందర శిల్పాలతో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణం గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు శాశ్వత చిరునామాగా నిలుస్తుందని, చరిత్రలో కని విని ఎరుగని రీతిలో ప్రజా ప్రభుత్వం మేడారం జాతరను నిర్వహించ దానికి సంకల్పించుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయానికి హెలికాప్టర్ లో చేరుకున్న మంత్రికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మహబూబాబాద్ ఎస్పీ శబరీష్, భూపాల పల్లి ఎస్.పి. సిరిశెట్టి సంకీర్త్, ఐటీడీఏ పి ఓ చిత్ర మిశ్రా, పుష్ప గుచ్ఛాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణ ల్యాండ్ స్కేపింగ్ పనులను, ప్రధాన ఆర్చి నిర్మాణ పనులు, హరిత హోటల్ జంక్షన్ సుందరీకరణ, రహదారి నిర్మాణ పనులను, జంపన్న వాగు స్నాన ఘట్టాలను, లెవెలింగ్ పనులను , నీటి నిల్వ కోసం ఏర్పాటు చేస్తున్న ఆనకట్టల నిర్మాణ పనులను పరిశీలించారు. జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి బ్యాంబు చికెన్ క్యాంటీన్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు, ఎంపి బలరాం నాయక్ తో కలిసి మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో , గద్దె దారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాకార పిటి బీమ్స్ అమరిక పనులను, గద్దెల రాతి స్తంభాలపై బ్రాకెట్ లను త్వరిత గతిన ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణ మరియు జాతర సివిల్ వర్క్స్, క్యూ లైన్స్ షెడ్స్ నిర్మాణం మొత్తం జనవరి 12 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. నూతనంగా నిర్మించిన రహదారులకు ఇరువైపులా సైడ్ బర్మ్‌లను ఏర్పాటు చేయాలని పబ్లిక్ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి చూస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేడారం జాతర చుట్టూ ప్రక్కల ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా బోర్ వెల్స్ చేతి పంపులు ఏర్పాటు చేయాలని, మేడారం ప్రాంతం సంక్రాంతి పండుగ ముందు నుంచి జనవరి 31 వరకు విద్యుత్ కాంతుల వెలుగులతో భక్తులకు కనిపించాలని వాటికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**ప్రపంచ చరిత్రలో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి..**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

దేశ చరిత్రలోనే కాదు ప్రపంచ చరిత్రలో గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా, కోట్లాదిమంది గిరిజనేతరులు ఆరాధ్య దైవంగా పూజించే సమ్మక్క సారలమ్మ ఆలయ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సమ్మక్క సారలమ్మ దర్శన అనంతరం మీడియాతో మాట్లాడుతూ అనుకున్న గడువులోగా ఆలయ పునరుద్ధరణ పనులు సాగుతున్నాయని. ఈనెల 20లోగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరోజు ముందే ఇక్కడికి వచ్చి రాత్రి బస చేసి తెల్లవారి ఉదయం ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా ప్రారంభించుకునే కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ భక్తులు సంతోషపడే విధంగా శుభవార్తగా ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం జాతరను పురస్కరించుకొని ప్రతి జాతరకు వచ్చే దాని కంటే కూడా తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని రాష్ట్రాలకు చెందిన కోట్లాదిమంది భక్తులు సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేస్తున్నారని, దానికి తగ్గట్టుగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఇక్కడే ఉండి పునరుద్ధరణ పనులను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నారు. అమ్మవార్ల దయతో ఆలయ పునరుద్ధరణ పనుల కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఛాలెంజ్ గా తీసుకొని చేపట్టిందని, తక్కువ సమయంలో రాతితో 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాం అని స్పష్టం చేశారు. ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభించుకున్నది మొదలుకుని అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు వేగవంతంగా సాగే విధంగా సహకరిస్తున్న, సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, మహబూబాబాద్ ఎస్పీ శబరీష్, భూపాలపల్లి ఎస్పీ శిరీశెట్టి సంకీర్త్, ఏఎస్పీ మనన్ భట్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, ఓఎస్ డి శివ ఉపాధ్యాయ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కోదాడ టౌన్ బ్రాంచి (17568), మెయిన్‌రోడ్డు, కోదాడ, సూర్యాపేట జిల్లా-508206, Email: sbi.17568@sbi.co.in

స్వాధీనత ప్రకటన రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

Home Loan A/c No. 37605478251, Insta Home Top up Loan A/c No. 41600798987 & Suraksha Loan A/c No. 37663136127

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోదాడ టౌన్ బ్రాంచి, కోదాడ, సూర్యాపేట జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ రంగిశెట్టి రాము, తండ్రి: వెంకటనారాయణ,** హెచ్.నెం.1-112/5/3/2, సాయిబాబా థియేటర్ రోడ్డు ప్రక్కన, హుజూర్‌నగర్, సూర్యాపేట జిల్లా-508234 వార్లను నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **ది.03-03-2025** తేదీనాటికి **రూ.18,96,078/- (అక్షరాల పద్దెనిమిది లక్షల తొంభై ఆరు వేల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే)** ప్లస్ వడ్డీ + ఛార్జీలు & అనుషంగిక ఖర్చులు సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా **ది.03-03-2025న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.**

ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు నోటీసు ఇచ్చి, ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **02 జనవరి 2026న** దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బ్యాంకు వారికి **ది.02-01-2026** తేదీనాటికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **రూ.19,19,967/- (అక్షరాల పంతొమ్మిది లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే)** + వడ్డీ & ఖర్చులు మొ॥నవి **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడి ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**తనఖావుంచిన షెడ్యూలు యొక్క షెడ్యూలు**

**హుజూర్‌నగర్ సబ్ జిల్లా రిజిస్ట్రార్ మరియు నల్గొండ రిజిస్ట్రేషన్ జిల్లా యొక్క న్యాయపరిధిలో రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1968/2018, తేది.21-03-2018 ద్వారా శ్రీ రంగిశెట్టి రాము, తండ్రి: వెంకటనారాయణ పేరునగల ఆస్తి.** సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ పంచాయతీ & రెవెన్యూ లిమిట్స్, సర్వే నెం.208, 211, 212 నందు 200.00 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.149 మరియు అందులోని రెసిడెన్షియల్ ఇంటి నెం.1-112/5/3/2 సంబంధించిన యావదాస్తి. **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** 30 అ॥ నగర పంచాయతీ రోడ్డు; **పడమర :** ప్లాట్ నెం.104 యొక్క ప్రదేశము; **ఉత్తరం:** ప్లాట్ నెం.148 యొక్క ప్రదేశము; **దక్షిణం:** ప్లాట్ నెం.150 యొక్క ప్రదేశము.

తేది : 02-01-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : కోదాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## ఉద్యమకారుల రిలే నిరాహార దీక్ష



అల్వాల్, జనవరి 4( నినాదం) : తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్. ఛీమ శ్రీనివాస్ రావు పిలుపు మెరకు ఆదివారం నాడు మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ ప్రొ. జయశంకర్ ప్రాంగణంలో రిలే నిరాహార దీక్ష ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జి పుట్నాల కృష్ణ నిర్వహణ బాధ్యత వహించిన ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల ఆవేదనను, ఉద్యమకారుల ఫోరం కృషిని అసెంబ్లీలో ప్రస్తావించిన బీజేపీ పక్ష నేత నిర్మల్ శాసనసభ సభ్యులు శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి కి కృతజ్ఞులు తెలిపారు. సానుకూలంగా స్పందించే టి.పి.సి.సి. అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు కూడా దన్యవాదాలు తెలియజేశారు. కానీ సానుకూల స్పందనలు కాదు ఉద్యమకారుల హామీ లపై స్పష్టమైన ప్రకటన చేసి కార్యాచరణ ప్రారంభించే వరకు ఈ రిలే నిరాహార దీక్షలు రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా జరుగుతాయని ప్రకటించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ఢిల్లీ నుండి వీడియో కాల్ ద్వారా ఈ నిరాహార దీక్షకు తన సంగీభావం తెలిపారు. టియుజేఏసీ, టిపీఎస్ ఉద్యమకారులు కూడా హాజరై ఈ దీక్షకు మద్దతు తెలిపారు. దయానంద్, పుట్నాల కృష్ణ మంద శోభన్ బాబు, డోలి సుధీర్, మొకాటి రాంబాబు, కొంతం యాదిరెడ్డి, దొమ్మటి కిరణ్ కుమార్ రావు, రాజుగౌడ్, లక్ష్మణ్ యాదవ్, జగన్ యాదవ్, జ్యోతి, నస్రీన్ సుల్తానా, జ్యోతి రెడ్డి, నాగ జ్యోతి, శ్యామల, తెలంగాణ నలుమూలల నుండి వివిధ సంఘాల నాయకులు, నాయకురాలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు మీ ప్రాణాలకు శ్రీరామ రక్ష

**ఎస్పీ స్నేహ మెహ్రా**



వికారాబాద్, జనవరి 4(నినాదం): రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్స్ ల పరిధిలో రోడ్డు భద్రత పైన అవగాహన కార్యక్రమాలను జిల్లా ఎస్పీ శ్ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు ప్రజల నుండి మిశ్రమస్పందన లభించింది. ఎస్పీ జిల్లా పరిధిలోని కొడంగల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో విస్తృత స్థాయిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కూడళ్ల వద్ద, బస్ స్టాండ్లు, మార్కెట్ ప్రాంతాలలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్క మానవ జీవితం అమూల్యమైనదని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు కేవలం ఒక నెలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రతి రోజు జీవితంలో భాగం కావాలని ఆమె పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులకు తక్షణమే సహాయం అందించేలా గోల్డెన్ అవర్ ప్రాధాన్యత, సామాన్య ప్రజలు భయపడకుండా సహాయానికి ముందుకు రావాలి అనే అంశాలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రమాదం జరిగితే వెంటనే డైల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా యువత వేగానికి కాకుండా జీవితం విలువకు ప్రాధాన్యత ఇవ్వాలని, తమ కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు. మీ క్షమమే మా ప్రాధాన్యత అని పేర్కొంటూ, వికారాబాద్ జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమాల్లో అదనపు ఎస్పీ రాములు నాయక్, డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సి ఐ లు, ఎస్ ఐ లు, సిబ్బంది, ఆయా సంస్థల అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు పలు ఆహ్వానాలు, వినతులు




కుత్బుల్లాపూర్, జనవరి4 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం శ్రీ చిత్తారమ్మ దేవాలయ ప్రాంగణంలో నియోజకవర్గంలోని వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీలలో ఉన్న సమస్యలను శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాలనీలలో ఉన్న సమస్యలు ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నియోజవర్గ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం

**వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి టిడబ్ల్యూజేఎఫ్**



కుత్బుల్లాపూర్, జనవరి 4 (నినాదం) : మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టెల మల్లేశం, గడ్డమీది అశోక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం షాపూర్ నగర్ ఉషోదయ టవర్ లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిసులకు సంక్షమ పథకాలు అందజేయాలని కోరారు. విద్యాశాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలని తెలిపారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఎమ్ ప్యానల్ మెంట్లో చేర్చాలని, వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కోశాధికారి అమరేందర్ గౌడ్, సహాయ కార్యదర్శి పి. శంకర్, చిన్నబాబు, బాలరాజు, చైతన్య రెడ్డి, రఫియొద్దీన్ ఖాద్రి, రమేష్, కొండల్ రెడ్డి, పర్వేజ్ ఆహ్మద్, లింగారెడ్డి, సంతోష్ రెడ్డి, సౌభాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



మహేశ్వరం, జనవరి 4 (నినాదం) : సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గంలోని పలు గ్రామాల సర్పంచులు ఆమనగల్ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి,గ్రామాల అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందించాలని కోరిన కడ్తాల్ మండలం గానుగుమర్ల తండా సర్పంచ్ సేవ్య నాయక్,రేఖ్య తండా సర్పంచ్ పాత్లవత్ లక్ష్మ, వెల్దండ మండలం చెర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్, ఆమనగల్ మండలం మాలేపల్లి గ్రామ సర్పంచ్ రవి ప్రశాంతి గారు,ఉప సర్పంచ్ రాములు, మాడుగుల మండల పకీర తండా సర్పంచ్ కొండావత్ శ్రీను నాయక్,ఉప సర్పంచ్ రాజేందర్ నాయక్.. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు అభినందనలు తెలుపుతూ గ్రామాల అభివృద్ధికి తన వంతు తోడ్పాటును తప్పకుండా అందిస్తానని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో.. ఆయా గ్రామాల సర్పంచ్ లతో పాటు, వార్డు సభ్యులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

**జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



కోదాడ,నినాదం: కర్ల రాజేష్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని గాంధీ నగర్ లో కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. రాజేష్ ను రిమాండ్ చేసి నాలుగు రోజులపాటు హింసించడం దారుణం అన్నారు. దేశంలో మానవ హక్కు లు లేనట్లుగా పోలీసులు అధికారులు వ్యవహరించారని విమర్శించారు. కేసు విషయం లో బీసీ వర్గానికి చెందిన సిఐని మాత్రమే సస్పెండ్ చేసి అగ్రవర్ణానికి చెందిన ఎస్సైని కాపాడటంలో ఆంతర్యం ఏమిటోనని ప్రశ్నించారు. రాజేశ్ కేసు విషయంలో మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతిలు స్పందించాలని డిమాండ్ చేశారు.రాజేషు దళితుడు కాబట్టి మాట్లాడడం లేదా అని వెంటనే రాజేష్ బాధ్యులైన వారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్న దళితుల పక్షన డిజిపితో మాట్లాడేందుకు అపాయింట్మెంట్ కోరిన ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులు, బీసీలు, బడుగు బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర కార్యదర్శి కందుల మధు, రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్, జితేందర్, హరి ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వడ్డేపల్లి కోటేష్ మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, కార్ల శివ, కర్ల కమల్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లుపై అసెంబ్లీలో ఎమ్మెల్యే జారె ప్రసంగం

**గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ రాజ్ కీలక పాత్ర**

**నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల ప్రధాన సమస్యలు అసెంబ్లీ దృష్టికి**

**ఎమ్మెల్యే ప్రసంగానికి పలువురు మద్దతూ, ప్రశంసలు**




దమ్మపేట, జనవరి 4(నినాదం): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లుపై అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ శాసనసభలో సమగ్రంగా స్పష్టంగా, ప్రజల పక్షన గళమెత్తారు. గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా రూపొందించిన ఈ బిల్లు ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యంలో గ్రామ పంచాయతి లే ప్రాథమిక శక్తి కేంద్రాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వేగవంతం కావాలంటే పంచాయతీలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి, పరిపాలనా అధికారాలు, నిర్ణయ స్వేచ్ఛ తప్పనిసరిగా కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లులోని ముఖ్య అంశాలను వివరించిన ఎమ్మెల్యే. ఈ బిల్లు ద్వారా గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు చేరే విధానం బలోపేతం అవుతుందని, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల పాత్ర మరింత విస్తరిస్తుందని గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజల పాల్గొనడం పెరుగుతుందని, నిర్ణయాలలో వేగం పెరిగి పనులు ఆలస్యం కాకుండా పూర్తయ్యే అవకాశాలు ఉంటాయని వివరించారు.

**గ్రామాల అభివృద్ధికి పంచాయతీ రాజ్ కీలకం.. ఎమ్మెల్యే**

పంచాయతీ రాజ్ వ్యవస్థతో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేకంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఉన్న గిరిజన గ్రామాలు, అటవీ ప్రాంతాలు, దూర గ్రామాల పరిస్థితులను అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక వసతులు ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అవసరాలను తీర్చడంలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే పంచాయతీల ద్వారా అమలు చేసే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేకురేలా పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. అవినీతి రహిత పాలన పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనం ఈ సవరణ బిల్లుతో మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా పంచాయతీల పాత్ర పెరగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే జారె అన్నారు. ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాలు, రైతు సంక్షమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలంటే స్థానిక సంస్థలకు అధికారం ఇవ్వాలని సూచించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతమైతేనే గ్రామాల్లో నిజమైన అభివృద్ధి కనిపిస్తుందని, పట్టణాలకు వలసలు తగ్గుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ చట్ట సవరణ బిల్లు గ్రామ పాలనలో ఒక చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయన ప్రసంగానికి అసెంబ్లీలోని పలువురు సభ్యులు మద్దతు తెలిపారు. గ్రామీణాభివృద్ధిపై ఆయన చూపిన అవగాహన, అనుభవం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను సభ ప్రశంసించింది. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు తమ ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతూ, గ్రామాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై ఆయన చేసిన ప్రసంగం గ్రామీణ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే విధంగా ఉందని స్థానిక నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## దమ్మాయిగూడలో దొంగను.. పట్టుకున్న కాలనీవాసులు



జవహర్ నగర్, జనవరి 4 (నినాదం): దమ్మాయిగూడ అంజనాద్రి నగర్ లో దొంగత నానికి వచ్చిన ఓ వ్యక్తిని పట్టుకొని కాలనీవాసులు దేహశుద్ధి చేశారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడ లోని అంజనాద్రి నగర్ రోడ్ నెంబర్ 4 లో ఇంట్లో ఎవరూ లేని విషయాని గమనించిన ఓ వ్యక్తి ఇంట్లోకి చొరబడి తాళం పగలగొడుతుండగా పక్కింటి వారు చూసి కాలనీవాసులను అప్రమత్తం చేశారు. వెంటనే కాలనీవాసులు సాయికిరణ్ అనే దొంగను పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం జవహర్ నగర్ పోలీసులకు దొంగను అప్పజెప్పారు. ఈ ఘటనపై జవహర్ నగర్ పోలీసులను వివరణ అడగ్గా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



జవహర్ నగర్, జనవరి 4 (నినాదం): కురుమ సాంఘిక సంక్షమ సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ హాజరై ప్రారంభించారు. శంకర్ గౌడ్ మాట్లాడుతూ సంఘాలు ఐక్యమత్యానికి సూచికలని, సంఘాల వల్ల శాంతి సామరస్యం వెల్లివిరుస్తుందని, అభివృద్ధికి కుల సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. సంఘం అనగా సమాజంలో జట్టు అని జట్టుతో సమైక్యత సంఘీభావాన్ని పెంపొందించుకోవచ్చునని తద్వారా సమ సమాజ నిర్మాణం చేపట్టవచ్చు నన్నారు. సంఘాలు తెలంగాణ తద్వారా భారత దేశ అభివృద్ధికి తోడ్పడాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేందర్, ఐలయ్య, సాయికృష్ణ, చంద్రయ్య, మీనయ్య, శ్రీనివాస్, కురుమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంగమ్మకు నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం, జనవరి 04(నినాదం):** రఘునాథపాలెం మండలం బూడిదంపాడు బీఆర్ఎస్ నాయకులు దిరిశాల శ్రీనివాసరావు మాతృమూర్తి దిరిశాల మంగమ్మ ఇటీవల మరణించగా వారి దశదిన ఖర్మకు హాజరై నివాళులర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, మండల అధ్యక్షులు వీరునాయక్..నాయకులు వెంకట అప్పారావు, తుమ్మలపల్లి మోహన్ రావు, దిరిశాల వెంకటేశ్వర్లు, చంద్రయ్య, సోందుమియా, పాషా, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు, ఆటోడ్రైవర్లకు అవగాహన




**ఆర్మూర్, జనవరి 4(నినాదం):** జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు ఆర్మూర్ లో ఆదివారం రోజున ఆర్మూర్ సి.ఐ. సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత మాతోత్సవ0 లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కల్పించారు. అవగాహన సదస్సులో ద్విచక్ర వాహనదారుల, ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ఆర్మూర్ సీ.ఐ. సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, హెల్మెట్, లైసెన్స్,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, యూనిఫామ్ ధరించాలని, లైసెన్స్ తో పాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ప్రభుత్వ రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించాలని సిఐ సత్యనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ట్రాఫిక్ ఎస్.ఐ. రఘుపతి, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, తదితరులు,పాల్గొన్నారు.

### గిరిజన ప్రాంత గ్రామాలలో..
## వైద్య శిబిరాలు నిర్వహిస్తాం



**ఆర్మూర్, జనవరి 4(నినాదం):** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని మారుమూల గ్రామమైన కారేపల్లి గ్రామంలో ఆదివారం రోజున జిల్లా బంజారా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు ముఖ్య చంద్రు నాయక్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు తుక్కాజి నాయక్ ఆధ్వర్యంలో భీంగల్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు బాదావత్ శర్మ నాయక్ సమక్షంలో అశ్విని రెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు అశ్విని రెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది చికిత్సలు నిర్వహించి గ్రామస్తులకు మందులు సైతం ఉచితంగానే అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతిలాల్ నాయక్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, తమ కారేపల్లి గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించి సేవలందించిన అశ్విని రెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యానికి, వైద్యులకు, వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుక్కాజి నాయక్, భీంగల్ మండల బంజారా సేవా సంఘం అధ్యక్షులు బాదావత్ శర్మ నాయక్ లు మాట్లాడుతూ, గిరిజన ప్రాంత గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మున్సిపోల్‌కు రంగం సిద్ధం

**24వార్డులో 33777 ఓటర్లలో మహిళలే అధికం**

**పురుషులు -16250, మహిళలు- 17523, ట్రాన్స్ జెండర్స్ -4**

**రిజర్వేషన్లపై నెలకొన్న ఉత్కంఠ**

**రిజర్వేషన్ పాత పద్ధతా.. రొటేషనా**



**ఇల్లందు, జనవరి 03 (నినాదం):** మున్సిపల్ కి రాష్ట్ర ప్రభుత్వం సూచన ప్రాయంగా వెల్లడించటంతో ఎన్నికల కమిషన్ ఇందుకోసం ఓటర్ల జాబితా సవరణ, తుది జాబితా సిద్ధం చేయాలని సూచించింది.ఈ నేపథ్యంలో ఇల్లందు మున్సిపల్ కి సంబంధించిన ఓటర్ జాబితాను దానికి మున్సిపల్ అధికారులు సిద్ధం చేశారు.

**24 వార్డులో 3 3777 ఓటర్లు..**

పట్టణంలో మొత్తం 24 వార్డులు ఉండగా మొత్తం 33,777 ఓటర్లు ఉన్నారు.వీటిలో 16250, పురుషులు,17523, ట్రాన్స్ జెండర్ -4 ఉన్నారు. పట్టణంలో ఉన్న మొత్తం ఓటర్లలో పురుషుల కంటే 1273 మహిళలే అధిక ఓటర్లుగా ఉన్నారు. వార్డుల వారిగా పరిశీలిస్తే 1 వార్డులో 1311,పురుషులు664, మహిళలు 646 ట్రాన్స్ జెండర్ 1, 2 వార్డు 1608, పురుషులు 76 మహిళలు 842, 3వ వార్డు 1532 పురుషులు 739 మహిళలు 793, 4వ వార్డు 1363 పురుషులు పురుషులు 658 మహిళలు 705, 5 వార్డ్1347 పురుషులు 635 మహిళలు 712, 6 వార్డు 1405 పురుషులు 675 మహిళలు 731, 7వ వార్డు 1422 పురుషులు 693 మహిళలు 729, 8 వ వార్డు 1322 పురుషులు 618 మహిళలు 704 , 9 వ వార్డు 1401 పురుషులు 677 మహిళలు 724, 10 వ వార్డు 1232, పురుషులు 605 మహిళలు 627, 11 వ వార్డు 1335, పురుషులు 700 మహిళలు 635, 12వ వార్డు 1334 పురుషులు 646 మహిళలు 688, 13వ వార్డు 1425, పురుషులు 667 మహిళలు 756, ట్రాన్స్ జెండర్ 2, 14 వ వార్డు 1362 పురుషులు 647మహిళలు 715, 15వ వార్డు 1280 పురుషులు 613 మహిళలు 667, 16వ వార్డు 1417 పురుషులు 662 మహిళలు 775 , 17వ వార్డు 1471 పురుషులు 788 మహిళలు 733, 18 వ వార్డు 1340 పురుషులు 647 మహిళలు 693, 19వ వార్డు 155 పురుషులు 742 మహిళలు 813, 20వ వార్డు 1548 పురుషులు 732 మహిళలు 816, 21 వ వార్డు 1468 పురుషులు 692 మహిళలు 776, 22వ వార్డు 1380 పురుషులు 663 మహిళలు 717, 23 వ వార్డు 1336 పురుషులు 639 మహిళలు 696, ట్రాన్స్ జెండర్ 1, 24 వ వార్డు 1582, పురుషులు 732 మహిళలు 850 ఓటర్లు ఉన్నట్లు మున్సిపల్ అధికారులు జాబితాను విడుదల చేశారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ...**

మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో స్థానిక అధికారులు ఓటర్ల జాబితా విడుదల చేయడంతో గత రెండేళ్లుగా తాజా మాజీ కౌన్సిలర్లు, పదేళ్లుగా ఆశావాహులు ఎన్నికల నోటిఫికేషన్ కోసం కండ్లు కాయలు కాసినట్లుగా ఎదురుచూస్తున్నారు. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల విషయంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల సంబంధించిన రిజర్వేషన్ల విషయంలో పది సంవత్సరాలు కొనసాగించాలని పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ క్రమంలో రెండో దఫా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకునే క్రమంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అయితే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్ణయాన్ని కొనసాగిస్తుందా లేక ఆ చట్టాన్ని రద్దుచేసి రిజర్వేషన్ల ప్రక్రియను మార్చుతుందా అని దానిపై అటు మాజాతాజీ కౌన్సిలర్లతో పాటు ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. దీనికి తోడు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇవ్వగా ప్రస్తుతం అది న్యాయపరమైన చిక్కులతో కోర్టు పరిధిలో ఉంది. క్రమంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన ప్రభుత్వం ఊహించిన ఫలితాలు రావడంతో మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమైంది. ఎన్నికల్లో రిజర్వేషన్లపై తీవ్ర ఉత్కంఠత నెలకొంది పాత పద్ధతి ప్రకారమే రిజర్వేషన్లు కొనసాగిస్తుందా లేక రొటేషన్ విధానాన్ని అమలు చేసి ఆశావాహుల్ని శాంతింప చేస్తశీదా చూడాలి.

**చైర్మన్ సీటుకు తీవ్ర పోటీ...**

వార్డులవారిగా రిజర్వేషన్ పరిస్థితి ఇలా ఉంటే ఇక మున్సిపల్ చైర్మన్ విషయంలో తీవ్రమైన పోటీ నెలకొన్నది. చైర్మన్ స్థానం జనరల్ అయిన బీసీ అయిన పోటీ తీవ్రతరంగా ఉండటమే కాకుండా ఈ పోటీ అధిష్టానానికి స్థానిక అధికార ర పార్టీకి ఇబ్బందికరంగా మారనుంది. చైర్మన్ రేసులలో దాదాపుగా పదిమందికి పైగానే ఉన్నారు. దీన్ని ఎదురుకోవడానికి అధికార పార్టీ చైర్మన్ స్థానాన్ని ఎలాంటి వివాదాలు లేకుండా ఎస్టీకి రొటేషన్ పద్ధతిలో కేటాయించాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇది జరిగిన వైస్ చైర్మన్ విషయంలో కూడా పోటీ తీవ్రతరంగానే ఉంది.

కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉన్నటువంటి వామపక్ష పార్టీ అయిన సిపిఐ ఇక్కడ నాలుగు నుండి 8 స్థానాలను కోరడంతో పాటు వైస్ చైర్మన్ స్థానాన్ని కూడా కోరే అవకాశం లేకపోలేదు ఇది సైతం అధికార కాంగ్రెస్ పార్టీకి కొంత ఇబ్బందికరంగానే ఉంది ఏది ఏమైనా అధికారికంగా నోటిఫికేషన్ తో పాటు రిజర్వేషన్లు ఖరారు అయితే కానీ ఈ సమస్య ఎంత కొలిక్కి వచ్చేలా లేదు.

# ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

**ప్రతి అర్హుడికీ సొంతింటి కల నిజం చేస్తాం**

**ఏదులాపురంలో రూ. 1.07 కోట్ల పనులకు**

**మంత్రి పొంగులేటి శంకుస్థాపన**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 04 (నినాదం):** గడిచిన పదేళ్లలో పేదవాడికి ఒక ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం గత ప్రభు త్వానికి లేదు. ఆత్మగౌరవంతో పేద వాడు తలదాచుకునే నీడ ఇవ్వ కుండా పదేళ్లూ బొమ్మలు చూపి కాలక్షపం చేశారు. కానీ మన ఇం దిరమ్మ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే రూ. 22,500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్ల కు శ్రీకారం చుట్టిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచా ర శాఖల మంత్రి పొంగులేటి శ్రీని వాస రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్య టించి సుమారు రూ. 1.07 కోట్ల వ్యయంతో పలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు చేశారు. మాట ఇస్తే వెనక్కి తగ్గేది లేదుగత ప్రభుత్వంలాగా అబద్ధపు హామీల తో ప్రజలను వంచించే రకం ఈ ప్రజా ప్రభుత్వనిది కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్ప టికే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 560 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. ఏప్రిల్‌లో రెండో విడత ఇస్తాం. మొత్తం ఇంకా మూడు విడతలుగా అర్హులైన ప్రతి పేదవా డికి పక్కా ఇల్లు కట్టించి తీరుతాం. ఇది మీ శీనన్న మాట అని భరోసా ఇచ్చారు. ఏదులాపురం అభివృద్ధికి గడిచిన రెండేళ్లలోనే సుమారు రూ. 70 కోట్లు ఖర్చు చేశామని మిగిలిన సమస్యలను కూడా మీ ఇంటి పెద్ద కొడుకుగా నేనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**సంక్షేమంలో సరికొత్త అధ్యాయం...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షమాన్ని రెండు కళ్లలా చూస్తోం దని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభు త్వంలో హాస్టల్ విద్యార్థులకు చా లీచాలని బువ్వ పెట్టి ఇబ్బంది పెడితే, మన ప్రభుత్వం మెస్ ఛార్జీ లు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని గుర్తుచే శారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, పాత కార్డుల్లో కొత్త పేర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేశామని వివరించారు.

**అభివృద్ధికి చిరునామా ఏదులాపురం..**

టెంపుల్ సిటీలో రూ. 35 లక్షలు, చి న్నతండాలో రూ. 22 లక్షలు, సూ ర్యనగర్‌లో రూ. 25 లక్షలు, 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో రూ. 25 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శ్రీ కారం చుట్టారు. కాలనీల్లో పర్య టిస్తున్న సమయంలో మహిళలు తనను ఆపి సమస్యలు వివరించా రని వారి కోరిక మేరకు మిగిలిపో యిన ప్రతి రోడ్డును, డ్రైన్‌ను పూర్తి చేసే బాధ్యత తనదేనని హామీ ఇ చ్చారు. హైటెన్షన్ లైన్ల తొలగింపు వంటి సమస్యలను కూడా త్వరలో నే పరిష్కరిస్తామన్నారు.

**ప్రజల దీవెనలే మా బలం..**

ప్రజా సమస్యలను పరిష్కరించడ మే లక్ష్యంగా ముందుకు సాగుతు న్న ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉండాల ని మంత్రి కోరారు.రాబోయే ఏ ఎన్నికలు వచ్చినా ఇందిరమ్మ ప్రభు త్వం అభ్యర్థుల పట్ల ఇదే ప్రేమ, అభిమానాలు చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సు నీల్ దత్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, హరినాథ్ బాబు, ఇతర అధికా రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పాలెం సర్పంచ్




**ఆర్మూర్, జనవరి 4(నినాదం):** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామ సర్పంచ్ పలిగిరి రాధ రవి మోర్తాడ్ లోని ప్రజానీలయ భవనంలో ఆదివారం రోజున బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన పాలెం గ్రామ సర్పంచ్ పలిగిరి రాధ రవికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేరు సంఘం నగర కమిటీకి నియామక పత్రాల అందజేత



**నిజామాబాద్ ప్రతినిధి. జనవరి 4(నినాదం):** మేరు సంఘం నగర కమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులకు జిల్లా అధ్యక్షులు సోమ హనుమంతురావు, కోశాధికారి కొట్టూర్ చంద్రకాంత్ లు నియామక పత్రాలను అందజేశారు. ఆదివారం నగరంలోని ఆదర్శనగర్ లోని మేరు సంఘంలో జిల్లా మేరు సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 21న జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నగర కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన నగర కమిటీ అధ్యక్షులు వెన్ను దేవానంద్, సెక్రటరీ దర్బాసు గంగాధర్, కోశాధికారి రెబ్బ ఆనంద్, ఉపాధ్యక్షులుగా పుట్టకోటు పాండు, కొట్టూర్ సురేష్, సంయుక్త కార్యదర్శులుగా రాచర్ల అరుణ్ చంద్, తాళ్ళ శివకుమార్ లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కమిటీ 2026-2028 వరకు పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు పోల్కం గంగాకిషన్, నరేందర్, కొట్టూర్ అంజయ్య(జగ్గర్) పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్‌కు కమ్యూనిజమే మార్గం






**గెలుపోటములను సమపాళ్లలో చూసింది కమ్యూనిస్టు పార్టీ**

**సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా**

**మణుగూరు, జనవరి 4 (నినాదం):** నూరేళ్ల చరిత్రలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన ఉద్యమాలు, పోరాటాలు ఫలితమే దేశ భవిష్యత్తు ఆధారపడిందని, అందుకు గెలుపు ఓటమి లను సమపాళ్లల్లో జీర్ణించుకున్న సిపిఐ పార్టీ అని ఆ పార్టీజిల్లా కార్యదర్శి షబీర్ పాషా పేర్కొన్నారు. ఆదివారం పినపాక నియోజకవర్గం లో మొండికుంట, మణుగూరు పట్టణంలో జిల్లా ప్రచార జాత కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ పుట్టుక నుంచే పినపాక నియోజకవర్గం లో అనేక ప్రజా పోరాటాలు భూ పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉందని ఆయన స్పష్టం చేశారు. అనునిత్యం అలుపెరగని పోరాటాలు చేసి ప్రజల గుండెల్లో ఉన్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలోనే అనేక రాష్ట్రాల్లో సాయుధ పోరాటాలు నిర్వహించిన ఘనత సిపిఐ పార్టీదని అని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో సమరశీల పోరాటాలు నిర్వహించి న చరిత్ర సిపిఐ పార్టీని ఎక్కడికి వెళ్లి చూసిన భారత కమ్యూనిస్టు పార్టీ అడుగుజాడలు కనబడుతూనే ఉంటాయని దానిని చెరపటం ఎవరివల్లా కాదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో రాష్ట్రాల్లో మతోన్మాద శక్తులు ఎక్కువైపోయి దోపిడీకి పాల్పడుతూ ఖనిజం సంపదను దోచుకుంటూ కమ్యూనిస్టుపార్టీపై భౌతిక దాడులు చేసేందుకు సిద్ధపడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేయడంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని వారికి త్వరలో బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సుదీర్ఘమైనటువంటి చరిత్ర ఉందని కమ్యూనిస్టు పార్టీని భద్రాద్రి జిల్లాలో ప్రజలు కడుపులో పెట్టుకొని ప్రేమిస్తారని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అంటేనే కమ్యూనిస్టులు జిల్లాగా పేరు పడిందని పోరాటాలకి పెట్టింది పేరు అని పోరాటాల కెల్లాగా మారిపోయిందని ఆయన స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీకి నూరు వసంతాలు ముగిశాయని ఈ సభలు సమావేశాలు ఈనెల 18న ఖమ్మంలో ముగింపు జరుగుతుందని, ఈ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా ఉన్నటువంటి సిపిఐ పార్టీని మరింత ముందుకు నడపాలని ఆయన అన్నారు.

స్వార్థ రాజకీయాల కోసం సిపిఐ పార్టీ ఎప్పుడు తలవంచదని సిపిఐ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షన ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందని ఆయన అన్నారు. అధికారం ఉన్న లేకపోయినా కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు కూడా ప్రజల పక్షన నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. మొండికుంట గ్రామంలో పర్యటించి ప్రజా పోరాటాలు నిర్వహించిన మహోన్నత వ్యక్తి కొల్లు శ్రీనివాస్ రెడ్డి మరణం ఈ పార్టీకి తీరని లోటు అని ఆయన స్పష్టం చేశారు. పార్టీ సమావేశాలకు వెళుతూనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీనివాస్ రెడ్డి సేవలు సిపిఐ పార్టీ సుదీర్ఘకాలంగా గుర్తుంచుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు, పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మకుమారి, మువ్వా వెంకటేశ్వరావు, ఏటీసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, పేరాల శ్రీను, సిపిఐ మండల నాయకులు కొల్లు ఆశాకుమారి, పగిడిపల్లి జంపన్న, స్వరూప, దంతాలు జగదీష్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద కాలువ గండికి మరమ్మతులు చేయించండి



**ఆర్మూర్, జనవరి 4(నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని గాండ్లపేట్ - దొనకల్ గ్రామాల మధ్య పెద్ద వాగు పై నిర్మించిన వరద కాలువకు గత వర్షాకాలంలో భారీ వర్షాల వల్ల వరద ఉధృతికి గండి పడిన విషయం అధికారులకు, నాయకులకు, నేతలకు తెలిసిన విషయమే. కాగా గతంలో ఎస్సారెస్పీ ఉన్నత అధికారులు వరద కాల్వకు పడ్డ గండిని డిసెంబర్ లోపు మరమ్మత్తులు చేయించి రబీ పంటలకు సాగునీరు అందిస్తామని అప్పట్లో సందర్శనకు వచ్చిన ఎస్సారెస్పీ సి.ఇ. సుధాకర్ రెడ్డి వెల్లడించారని భీంగల్ తాలూకా వ్యవసాయ దారుల సంఘం నాయకులు, రైతులు పేర్కొన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో భీంగల్ తాలూకా వ్యవసాయ దారుల సంఘం ఆధ్వర్యంలో రైతు నాయకులు, రైతులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా భీంగల్ తాలూకా వ్యవసాయ దారుల సంఘం నాయకులు, రైతులు మాట్లాడుతూ, ఒకపక్క రబి సీజన్లో పంటలు సాగు చేసుకునేందుకు పంటలు వేసుకున్నామని, చలి తీవ్రత అధికంగా ఉండడం వల్ల తూకాలకు రోగాలు వచ్చినప్పటికీ, చేసేదేమీ లేక వరి నాట్ల తూకాలను భగవంతునిపై భారం వేసి అలాగే వేసుకోవడం జరిగిందని, మరోపక్క పంటల సాగుకు మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్, పాలెం, మోర్తాడ్, గాండ్ల పెట్, కమ్మర్పల్లి మండలంలోని నాగపూర్, ఉప్పులూరు, కమ్మర్ పల్లి గ్రామాలకు పంటల సాగుకు వరద నీరు డిసెంబర్లో అందిస్తారని ఆశపెట్టుకుంటే, అధికారులు ఇప్పట్లో మరమ్మత్తులు చేయడం జరగదని తెలియజేయడంతో, ఈ రెండు మండలాల్లోని ఆయా గ్రామాల రైతులు వరద కాలువ నీరు అందుతుందన్న ఆశతో పంటలు సాగు చేశామని, ఇప్పుడు అధికారులు గండి మనమత్తుల జాప్యం పట్ల రైతులు పంటల నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద కాలువ సాగునీరు పై ఆశలు పెట్టుకొని మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాలలో 15 00 వందల ఎకరాల పంటలకు నష్టం జరుగుతుందని, అదేవిధంగా కమ్మర్పల్లి మండలంలో పలు గ్రామాలలో 1100 ఎకరాల పంట నష్టం జరుగుతుందని రెండు మండలాల్లోని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు జరిగే పంట నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని, అధికారులు, నాయకులు, నేతలు వెంటనే స్పందించి, రైతుల పంటలు నష్ట పోకుండా ఉండేందుకై వెంటనే రివర్స్ పంపింగ్ ద్వారా వరద కాలువలోకి నీటిని వదిలి తమ పంటలకు సాగునీరు అందించాలని రైతులు డిమాండ్ చేశారు. ఒకవేళ రైతులకు సాగునీరు అందించకుంటే రైతులు ఐక్యవేదిక, భీంగల్ తాలూకా వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులు ఐక్యంగా ఆందోళనలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆయా మండలాల్లోని గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను..
# వెంటనే అమలుచేయాలి

**• పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్‌రెడ్డి**



**పాలేరు, జనవరి 04 (నినాదం):** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్రెడ్డి డిమాండ్ చేశారు.ఈ నెల 10 న సూర్యాపేట లో జరిగే మహాసభ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు లో జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షమ బోర్డు ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు, నాలుగు గదుల ఇంటిని నిర్మించాలని కోరారు. రూ.30 వేల గౌరవ వేతనం ను చెల్లించాలని డిమాండ్ చేశారు.వివిధ డిమాండ్ల సాదన కోసం ఉద్యమ భవిష్యన్ కార్యచరణ ను రూపొందించేందుకు వేల గౌరవ వేతనం ను చెల్లించాలని డిమాండ్ చేశారు.వివిధ డిమాండ్ల సాధన కోసం ఉద్యమ భవిష్యన్ కార్యచరణ ను రూపొందించేందుకు 10 వ తేదిన సూర్యాపేట లో భారీ బహిరంగ సభ ను నిర్వహిస్తున్నట్లు. తెలిపారు.కావునా సభ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్,మోహన్ బైరాగి, మాదాసు శ్రీనివాసరావు, తీగ రాములు,మందాడి వెంకటేశ్వర్లు,వడ్డె జగన్, కోయ వెంకటనారాయణ, కాకామాను మల్లిఖార్జున్, ఏపూరి స్వామి, కర్లపూడి కోటయ్య,ధనమూర్తి, కూరపాటి కృష్ణమూర్తి, తోట వెంకన్న,రామనాధం, అంబటి వెంకటేశ్వర్లు, భాస్కర్రావు,జి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి అభినందనలు



**పాలేరు, జనవరి 04 (నినాదం):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు అధ్యక్షతన ఆర్యవైశ్యులలో పార్టీలకు అతీతంగా రాజకీయంగా గ్రామపంచాయతీ ఎలక్షన్లో గెలుపొందిన సర్పంచులకు ఉపసర్పంచులకు వార్డ్ మెంబర్స్ కు సన్మానించుట జరిగినది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలముకు సంబంధించి రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్ వంగవేటి పవన్ కుమార్ రాయపూడి రోహిత్ రాజేశ్వరపురం గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ పెనుగొండ పద్మావతి సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా మహాసభ కార్యవర్గం మరియు జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్ కల్పన గెలుపొందిన వారికి అభినందనలు తెలియజేయడం జరిగినది రాజకీయంగా గెలుపొందిన వారు మాట్లాడుతూ ప్రజలు మా మీద నమ్మకంతో ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకున్నందుకు మా వంతుగా గ్రామపంచాయతీలకి కృషి చేస్తూ బాధ్యతగా ప్రతి ఒక్కరి సమస్యలలో పాల్గొని అధికారులు గౌరవ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించి గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు.

# ఏపీ విమానయాన రంగంలో సరికొత్త మైలురాయి

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**అమరావతి, (నినాదం):** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తూ విజయనగరం జిల్లాలోని భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆదివారం చారిత్రాత్మక ఘట్టానికి వేదికైంది. ఢిల్లీ నుంచి బయలుదేరిన ఎయిర్ ఇండియా వ్యాలిడేషన్ విమానం ఉదయం 11 గంటల సమయంలో రన్‌వేపై సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ ప్రత్యేక విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇతర ఉన్నతాధికారులతో కలిసి విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానం ల్యాండ్ అయిన వెంటనే వాటర్ సెల్యూట్‌తో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ విజయం ఏపీ విమానయాన రంగంలో



సరికొత్త మైలురాయి అని ఆయన తన పోస్టులో అభివర్ణించారు. 2014-19 ఎన్డీఏ ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాజెక్టుకు బీజం పడిందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో నేడు ఇది సాకారమవుతోందని ఆయన పేర్కొన్నారు.

**జూన్ నాటికి పూర్తి స్థాయిలో...**

సుమారు 2,203 ఎకరాల్లో రూ. 4,592 కోట్ల భారీ వ్యయంతో జీఎంఆర్ సంస్థ ఈ విమానాశ్రయాన్ని అత్యంత అత్యాధునిక సాంకేతికతతో నిర్మిస్తోంది. ఇప్పటికే దాదాపు 95 శాతానికి పైగా పనులు పూర్తికాగా, 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై భారీ విమానాలు కూడా సులభంగా రాకపోకలు సాగించగలవు. ఈ విమానాశ్రయానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరును ప్రభుత్వం ఖరారు చేసింది. జూన్ 2026 నుంచి పూర్తిస్థాయి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయని, ఇది ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చడమే కాకుండా వేలాది మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేసింది. ఐటీ పార్కులు, ఏవియేషన్ హబ్‌ల ఏర్పాటుతో విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాలు అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందనున్నాయని పేర్కొంది.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై సీఎం రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన ఏపీ




**అమరావతి, (నినాదం):** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను తాను నిలిపివేయించానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వం ఖండించింది. తెలంగాణ ప్రయోజనాల కోసం పనులను నిలిపివేశారన్న ఆయన వ్యాఖ్యలను తప్పుబట్టింది. తన విన్నపం మేరకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పనులు నిలిపివేశారని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమైనవిగా పేర్కొంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుమతులు లేకుండానే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను చేపట్టారని పేర్కొంది. సీమకు రోజు 3 టీఎంసీల నీరు అందిస్తామని ప్రకటనతో గత ప్రభుత్వంలో సీఎంగా ఉన్న వైయస్ జగన్ పనులను చేపట్టారంది. మాజీ సీఎం జగన్ ప్రచారం కారణంగానే లిఫ్ట్ పనులపై తెలంగాణ ప్రభుత్వం కోర్టులో కేసులు వేసిందనే విషయాన్ని ఏపీ ప్రభుత్వం గుర్తు చేసింది. కేంద్ర ప్రభుత్వంతోపాటు నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ కు తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసిందని స్పష్టం చేసింది. ఫిర్యాదును విచారించిన సంబంధిత వ్యవస్థలు, అనుమతులు లేని కారణంగా పనులు నిలిపివేశాయని తెలియజేసింది. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న 2020లోనే ఈ మేరకు ఎన్జీటీ, కేంద్ర ప్రభుత్వం పనులను నిలిపివేశాయని స్పష్టం చేసింది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే పనులు నిలిపివేశారని కుండ బద్ధలు కొట్టింది. చంద్రబాబు కేంద్రంగా తెలంగాణలో అధికార, విపక్షలు రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నాయనే అనుమానాలను వ్యక్తం చేసింది. నీటి హక్కులు, సీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో రాజీ ఉండబోదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# రైల్వేస్టేషన్ల అభివృద్ధికి.. కీలక అడుగులు

## అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి పనులు



**బాపట్ల, (నినాదం):** బాపట్ల జిల్లా పరిధిలోని చీరాల, బాపట్ల, రేపల్లె రైల్వే స్టేషన్ల అభివృద్ధికి సంబంధించి కీలక అడుగులు పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ భారత్ పథకం కింద ఈ స్టేషన్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు పనులు కొనసాగుతున్నాయి. అయితే నిర్మాణ పనులు కాస్త నెమ్మదిగా సాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. పనులు నత్తనడకన సాగడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దాని వల్ల కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలో జాప్యం జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల బాపట్ల, చీరాల, రేపల్లె రైల్వే స్టేషన్లను సందర్శించిన బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆయా రైల్వే స్టేషన్లలో జరుగుతున్న ఆధునీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వెంటనే పనుల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్ల అభివృద్ధిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూనే, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అయితే పనులు జరుగుతున్న తీరుపట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంత కాలం క్రితం ఎంపీ కృష్ణ ప్రసాద్ కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిశారు. తమ ప్రాంతంలో ప్రాంత రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కొత్త రైల్వే లైన్ ప్రతిపాదనలను కేంద్రానికి విన్నవించారు. ఆ ప్రతిపాదనల్లో బాపట్ల - రేపల్లె మధ్య కొత్త రైల్వే లైన్, బాపట్ల - పర్చూరు - మార్టూరు రైలు మార్గం ప్రధానమైనవి. ఈ కొత్త మార్గాల ఏర్పాటు వల్ల దివిసీమ ప్రాంత ప్రజలకు గుంటూరు, విజయవాడ వైపు ప్రయాణించేందుకు సౌకర్యవంతంగా ఉంటుందనే అభిప్రాయాలు రైలు ప్రయాణికుల్లో వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రేపల్లె - బాపట్ల మధ్య రైలు మార్గం ప్రయాణ దూరం గణనీయంగా తగ్గుతుందని.. వాణిజ్యపరంగా కూడా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అంచనాలు నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రేపల్లె - బాపట్ల మార్గానికి సంబంధించిన డీపీఆర్ సర్వేకు అనుమతులు లభించగా, మిగిలిన ప్రతిపాదనలపై కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందనే ధీమా ప్రజాప్రతినిధులు.. అధికారుల్లో వ్యక్తమవుతుంది.

# ఈ సంక్రాంతికి మీ జేబులు ఖాళీ..

**అమరావతి, (నినాదం):** ఊరెళ్లిపోతా మామ.. ఊరెళ్లిపోతా మామ.. ఎర్రబస్సెక్కి నేను సంక్రాంతికి పోతా మామ అని సంక్రాంతికి ఊరెళ్లేందుకు రెడీ అవుతున్నారా? మరి టికెట్లు బుక్ చేసుకున్నారా? ఇప్పటి వరకూ చేసుకోకపోతే మాత్రం నీ జేబుకు చిల్లు పడటం ఖాయం. ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్లు ఇప్పటికే ఫుల్ అయ్యాయి. ట్రైన్లైతే చెప్పనక్కర్లేదు. స్లీపర్, టూ టైర్, త్రీ టైర్, ఫస్ట్ క్లాస్ ఏసీల్లో కూడా రిజర్వేషన్ చేసుకునే వీల్లేదు. ఏ ట్రైన్ రిజర్వేషన్ ఓపెన్ చేసినా రిగ్రెట్ చూపిస్తోంది. తత్కాల్ లో రిజర్వేషన్ చేసుకోవచ్చు అంటే.. అది కత్తి మీద సాములాంటిదే. సరిగ్గా ఆ టైమ్ లోనే [illegible] యాప్ హ్యాంగ్ అవ్వడం, సర్వర్ డౌన్ అవ్వడం, పేమెంట్ ఫెయిల్ అవ్వడం జరుగుతుంటాయి. రెండంటే రెండే నిమిషాల్లో తత్కాల్ టికెట్లు కూడా హాట్ కేకుల్లా అయిపోతాయి. ఇక మిగిలిన ఆప్షన్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు.



**అడ్డంగా దోచుకుంటున్న ట్రావెల్స్**

సంక్రాంతి, దసరా వంటి పెద్ద పండుగలు వస్తే చాలు. దొరికిందే సందు అన్నట్లుగా టికెట్ ధరలను ఇష్టారాజ్యంగా పెంచేస్తారు. సాధారణంగా హైదరాబాద్ నుంచి విజయవాడకు బస్సు ఛార్జీ రూ.700 ఉంటుంది. కానీ.. పండుగ పేరు చెప్పి ఈ టికెట్ ను రూ.2700 నుంచి రూ.4000 వరకూ పెంచేశారు. నలుగురు సభ్యులున్న ఒక ఫ్యామిలీ ఊరెళ్లాలంటే రూ.10,000 నుంచి రూ.16,000 వెళ్లేందుకే ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి. తిరిగి వచ్చేటపుడు కూడా ట్రావెల్స్ బస్సులు ఓన్లీ వన్ ఆప్షన్ అయితే.. మళ్లీ అదేస్థాయిలో టికెట్ల కోసం వెచ్చించాల్సి ఉంటుంది. పైగా బస్సులో ఒక్కో సీటు/బెర్త్ కు ఒక్కో రేటు ఉంటుంది. ఆదాయమే లక్ష్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా.. ఓపెన్ గానే దోచుకుంటుంటే ప్రభుత్వాలు వీటిపై స్పందించకపోవడం గమనార్హం. పండగ సీజన్లో ట్రావెల్స్ బస్సుల్లో టికెట్ రేట్ల పెంపుకు ఒక లిమిట్ విధించి, దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ టికెట్ రేట్లతో.. సంక్రాంతి పండక్కి దాచుకున్న డబ్బులన్నీ టికెట్లకే ధారపోయాల్సి వస్తోందని మధ్యతరగతి ప్రజలు వాపోతున్నారు. పండుగ ముందు ఎన్ని స్పెషల్ బస్సులు, రైళ్లు నడిపినా.. వాటితో ప్రయాణికుల అవసరాలు తీరడం లేదన్నది వాస్తవం.

# కొత్త డీసీసీ అధ్యక్షుల నియామకం

**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా కాంగ్రెస్ కమిటీల (డీసీసీ) అధ్యక్షుల నియామకాలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమోదం తెలిపినట్లు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రకటించింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ.వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా చేపట్టిన 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా ఈ నియామకాలు జరిగినట్లు ఏఐసీసీ తెలిపింది. ఈ ప్రక్రియలో ప్రతి జిల్లాకు నియమితులైన ఏఐసీసీ పరిశీలకులు విస్తృత సమీక్షలు నిర్వహించి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇతర భాగస్వాములతో చర్చలు జరిపిన అనంతరం సమగ్ర నివేదికలు సమర్పించారు. ఆ నివేదికల ఆధారంగా పరిశీలకులతో పాటు సీనియర్ నాయకులతో ఒక్కొక్కరిగా చర్చలు జరిపి తుది నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

**మొత్తం 41 మంది డీసీసీ అధ్యక్షులు**

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 41 జిల్లాలు/నగర కాంగ్రెస్ కమిటీలకు కొత్త అధ్యక్షులను నియమించారు. అల్లూరి సీతారామరాజు, అనంతపురం, చిత్తూరు, గుంటూరు, కడప, కాకినాడ, కృష్ణా, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, శ్రీకాకుళం,



తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, పశ్చిమ గోదావరి తదితర జిల్లాలు, నగర కమిటీలకు నూతన నాయకత్వం ఏర్పాటైంది. ఈ నియామకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడమే లక్ష్యమని ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డీసీసీ అధ్యక్షులు పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని, ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఉధృతం చేయాలని పార్టీ అధిష్ఠానం సూచించినట్లు సమాచారం.

# మంగళగిరిలో ఇంటర్ విద్యార్థిని కిడ్నాప్

## షాకింగ్ సంఘటన నుంచి తేరుకోని కుటుంబసభ్యులు

**మంగళగిరి, (నినాదం):** ఇంటర్ చదువుతున్న విద్యార్థిని కిడ్నాప్ కు గురైన సంఘటన మంగళగిరి పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మంగళగిరి పరిధిలో బాధిత కుటుంబం నివసిస్తోంది. కుటుంబానికి చెందిన బాలిక విజయవాడలోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ చదువుతోంది. ప్రతిరోజూ కాలేజీకి ఇంటి వద్ద నుంచి రాకపోకలను సాగిస్తోంది. ఈ క్రమంలో శనివారం రాత్రి కలకలం రేగింది. వారి ఇంటి వద్దకు గుర్తు తెలియని యువకులు రాత్రి వేళ వచ్చారు. విద్యార్థిని బలవంతంగా తమ బండిపై ఎక్కించుకున్నారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన వారిని గదమాయించి అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. షాక్ నుంచి తేరుకున్న తరువాత ఆందోళనపడ్డారు. తరువాత మంగళగిరి పట్టణ పోలీసు స్టేషనుకు వెళ్లారు. అక్కడ పోలీసులను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఇంటర్ చదువుతున్న తమ కూతురు కిడ్నాప్ కు గురైందని వాపోయారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను బలవంతంగా తీసుకెళ్లారని ఆరోపించారు. తమ బిడ్డను కాపాడాలని.. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# విశాఖలో రెండు రోడ్డు ప్రమాదాలు

**విశాఖ, (నినాదం):** విశాఖ నగరంలో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలయ్యాయి. అయితే ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. పోలీసులు వివరాల ప్రకారం గాజువాక పోలీసు స్టేషన్ వద్ద ఓ టిప్పర్ ఆగి ఉంది. అటుగా వెళ్తున్న ఓ కాంక్రీట్ లారీ ఆగి ఉన్న ఆ టిప్పరును ఢీకొట్టింది. దీంతో కాంక్రీట్ లారీ ముందు భాగం ధ్వంసం అయ్యింది. దాన్ని నడిపిస్తున్న డ్రైవర్ లారీలోని క్యాబినులో చిక్కుకుపోయాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలకు దిగారు. ముందుగా కేబిన్ లో చిక్కుకున్న డ్రైవరును బయటకు తీశారు. అతన్ని చికిత్స నిమిత్తం సమీపంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**మరో ఘటనలో..**

మరో రోడ్డు ప్రమాదం కొత్తగాజువాకలోని రైతు బజార్ సమీపంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం కూరగాయలు విక్రయించే ఓ మహిళ (ఔశీఎవఅ) రైతు బజార్ సమీపంలో రోడ్డు దాటేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో మహిళ రోడ్డు దాటుతున్న విషయాన్ని అటుగా వచ్చిన ఆర్టీసీ బస్సు డ్రైవరు గమనించలేదు. దీంతో మహిళను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. బస్సు బలంగా ఢీకొట్టడంతో సదరు మహిళకు గాయాలయ్యారు. చెయ్యి నుజ్జునుజ్జు కావడంతో ఆమె ఆర్తనాదాలు పెట్టింది. ప్రమాదాన్ని గమనించిన ట్రాఫిక్ పోలీసులు సత్వరమే స్పందించారు. బాధిత మహిళను సమీపంలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేలిన గీజర్ సిలిండర్..

## ఇద్దరు చిన్నారులు సహా 8మందికి తీవ్రగాయాలు

**తాడిపత్రి, (నినాదం):** తాడిపత్రిలో అగ్నిప్రమాదం జరిగింది. ఓ ఇంట్లో గీజర్ సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు సహా 8 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. వారందరినీ ఆస్పత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. గాయపడినవారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన ప్రదేశానికి చేరుకుని ప్రమాద తీవ్రతను పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్..

## ఇకపై మీరు ఉన్న దగ్గరకే జల ప్రసాదం

**తిరుమల, (నినాదం):** శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం తరచూ అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉంటుంది. ఇందులో భాగంగానే టీటీడీ తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. మానవ సేవయే మాధవ సేవగా సాగుతున్న టీటీడీ సేవలను విస్తరిస్తూ, వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చే భక్తుల తాగునీటి కష్టాలను తీర్చేందుకు టీటీడీ మొబైల్ జల ప్రసాదం విధానాన్ని ప్రారంభించింది. టీటీడీ పాతికేళ్లుగా శ్రీవారి సేవకులతో వెంకన్న భక్తులకు సేవలు అందిస్తుంది. 25 ఏళ్లలో 17 లక్షల మందికి పైగా సేవకులతో శ్రీవారి సేవ కొనసాగిస్తోంది టీటీడీ. భక్తుల సేవే పరమావాదిగా తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు సేవలు అందించేలా ప్రణాళిక అమలు చేసస్తోంది. ఆసక్తి చూపే భక్తులకు శ్రీవారి సేవలో పాల్గొనే అవకాశం కల్పిస్తుంది. ఈ సేవల్లో సమాన్యుడి నుంచి సంపన్నుడి దాకి ప్రతి ఒక్కరూ పాల్గొంటున్నారు. మానవ సేవే మాధవ సేవలా భక్తులకు సేవ చేయడమే పరమావధిగా 2000 సంవత్సరం నవంబర్‌లో టీటీడీ ఈ శ్రీవారి సేవను ప్రారంభించింది. అయితే తాజాగా ఈ సేవలను మరింత విస్తరించేందుకు టీటీడీ మరో నిర్ణయం తీసుకుంది. తిరుమలలో మొబైల్ జల ప్రసాదం విధానాన్ని ప్రయోగత్మకంగా అమలు చేస్తోంది. వైకుంఠ ద్వార దర్శనాల కోసం తిరుమలకు వస్తున్న భక్తుల వద్దకే



తాగునీటిని తీసుకెళ్లేలా టీటీడీ మొబైల్ జల ప్రసాదం విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం కంపార్ట్మెంట్లు, క్యూ లైన్లలో అక్కడక్కడ కులాయిలు, డ్రమ్ముల ద్వారా తాగునీటిని అందిస్తున్న టీటీడీ.. వెలుపల క్యూ లైన్లతోపాటు రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు ఈ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే.. శ్రీవారి సేవలో ఉన్న వారికి 10 లీటర్ల సామర్థ్యంతో ఉండే వాటర్ క్యాన్ ఇచ్చి.. రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో భక్తులకు తాగునీటిని అందించే విధంగా చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం తిరుమలలో 15 క్యాన్లతో శ్రీవారి సేవకుల ద్వారా తాగునీటిని అందిస్తున్న టీటీడీ.. భక్తుల నుంచి వచ్చే స్పందనను బట్టి దీన్ని మరింత విస్తరించాలని నిర్ణయించింది.

# ముగ్గురు బిడ్డలను చంపి.. ఆపై తానూ..

**నంద్యాల, (నినాదం):** అభం శుభం తెలియని ముగ్గురు పసి బిడ్డలను తండ్రే హతమార్చాడు. నాలుగు నెలల క్రితం భార్య ఆత్మహత్య, ఇప్పుడు తండ్రి దారుణరౌ ఒకే కుటుంబం కాలగర్భంలో కలిసిపోయిన ఘటన నంద్యాల జిల్లాలో విషాదాన్ని మిగిల్చింది. పూర్తి వివరాల ప్రకారం .. చుక్కల్లాంటి ముగ్గురు బిడ్డలను చంపి.. ఆపై తానూ.. కారణం ఏంటంటే..? కన్న తండ్రి కర్కశంగా మారాడు. అభంఉశుభం తెలియని ముగ్గురు పసిబిడ్డలను హతమార్చి, అనంతరం తానే ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనకు ముందు నాలుగు నెలల క్రితమే పిల్లల తల్లి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో మొత్తం కుటుంబం కాలగర్భంలో కలిసిపోయింది. ఈ దారుణ ఘటనతో గ్రామం మొత్తం విషాదంలో మునిగిపోయింది. నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం తుడుములదిన్నెలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. సురేంద్ర అనే వ్యక్తి మద్యం మత్తులో తన ముగ్గురు పిల్లలు కావ్యశ్రీ, ధ్యానేశ్వరి, సూర్య గగన్‌లను హతమార్చిన అనంతరం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సురేంద్ర భార్య నాలుగు నెలల క్రితం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా, అప్పట్లో కడుపునొప్పితో ఆమె మృతి చెందినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. భార్య మృతి అనంతరం పిల్లలను పోషించలేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు పెరగడంతో సురేంద్ర మానసికంగా కుంగిపోయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే రాత్రి సమయంలో తన ముగ్గురు పిల్లలను హతమార్చిన సురేంద్ర, అనంతరం తానే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, పిల్లలకు పాలలో విషం కలిపి ఇచ్చి చంపి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# డ్రైవర్ రాయుడు హత్య కేసులో కొత్త ట్విస్ట్

**అమరావతి, (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రైవర్ రాయుడు హత్య కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి జనసేన పార్టీ మాజీ ఇంచార్జి వినుత కోట భర్త చంద్రబాబు విడుదల చేసిన తాజా వీడియో డ్రైవర్ రాయుడు హత్య కేసులో కొత్త ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వీడియోలో ఆయన స్థానిక టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చెన్నై పోలీసులు రిమాండ్ రిపోర్టును అధికారికంగా బయటపెట్టక ముందే ఎమ్మెల్యేకు ఆ వివరాలు ఎలా తెలిశాయని ఆయన ప్రశ్నించారు. తమను అరెస్టు చేసే ముందు శ్రీకాళహస్తి సీఐ గోపి తమిళనాడు పోలీసులను ఎందుకు కలిశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్‌లో పేర్లు చేర్చకముందే అసలు అది హత్యో లేదా ఆత్మహత్యో తేలకముందే తమపై నిందారోపణలు చేయడం వెనుక ఎమ్మెల్యే రాజకీయ కుట్ర ఉందని చంద్రబాబు ఆరోపించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థుల ఎదుగుదలను సహించలేక పోతున్నారని విమర్శలు గుప్పించారు. చెన్నై కేంద్రంగా ఉన్న తన వ్యాపార పలుకుబడిని ఉపయోగించి తమపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. హత్య జరిగినట్లు చెబుతున్న సమయంలో తాము చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో సొంత మామగారి చికిత్స నిమిత్తం ఉన్నామని స్పష్టం చేశారు. అందుకు సంబంధించి ఆసుపత్రి పార్కింగ్ ఏరియాలోని సీసీ కెమెరా దృశ్యాలే నిదర్శనమని పేర్కొన్నారు. తాము రిమాండ్‌కు వెళ్లకముందే ఎమ్మెల్యే మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడటం, డ్రైవర్ రాయుడు తన తమ్ముడు వంటివాడని చెప్పడం అంతా ముందస్తు ప్రణాళికలో భాగమేనని ఆయన విమర్శించారు. ఈ కేసులో అసలు నిజాలు బయటకు రావాలంటే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక విచారణ బృందం లేదా సీబీఐతో విచారణ జరిపించాలని కోట చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ కుట్రలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాత్ర ఉందని ప్రజలందరికీ తెలుసని, అయినప్పటికీ అధికారులు ఎందుకు విచారణ చేపట్టడం లేదని ఆయన నిలదీశారు. రాజకీయ ప్రాబల్యంతో కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఉన్నత స్థాయి విచారణ ద్వారానే తమకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.



# ఆలయ ఈఓ, ప్రధాన పూజారే దొంగలు..

## వెంకన్న నగలే కాజేశారు..

**తిరుమల, (నినాదం):** వెంకటేశ్వర స్వామి ఆలయంలో తీవ్ర అపచారం వెలుగుచూసింది. ఆలయ ఈవో, ప్రధాన అర్చకుడు కుమ్మక్కై స్వామివారి వెండి ఆభరణాలను అమ్ముకున్న ఘటన నంద్యాల జిల్లాలో కలకలం రేపుతోంది. పోలీసు విచారణలో సంచలన విషయాలు బయటపడ్డాయి. పూర్తి వివరాల ప్రకారం.. నంద్యాల జిల్లాలో తీవ్ర అపచారం చోటు చేసుకుంది. ఆలయ అధికారి, ప్రధాన అర్చకుడు కుమ్మక్కై వెంకటేశ్వర స్వామి ఆభరణాలను అమ్ముకున్న ఘటన పోలీసు విచారణలో వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలో దశాబ్దాల క్రితం గ్రామస్తులంతా కలిసి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయంలో స్వామివారికి వెండి కిరీటం, శంఖుఉచక్రాలు, పాదపద్మాలు తదితర ఆభరణాలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో చేయించారు. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈ ఆభరణాలతో స్వామివారిని అలంకరించి దర్శించుకునే ఆనవాయితీ ఉంది. ఈ ఆభరణాలన్నీ ఆలయ అధికారి, ప్రధాన అర్చకుడు కిషోర్ శర్మ సంరక్షణలో ఉండేవి. అయితే ఈ ఏడాది జూలై నెలలో అప్పటి ఈవో నరసయ్య బదిలీ అనంతరం పదవీ విరమణ పొందాడు. కొత్త ఈవోగా జయచంద్రారెడ్డి బాధ్యతలు చేపట్టారు. కానీ రిటైర్ అయిన ఈవో నరసయ్య, ఆభరణాల వివరాలు గానీ, లెక్కలు గానీ కొత్త ఈవోకు అప్పగించకపోవడంతో అనుమానాలు మొదలయ్యాయి. దీనిపై ఉన్నతాధికారులకు ఈవో జయచంద్రారెడ్డి ఫిర్యాదు చేశారు. ఇటీవల వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి ఆభరణాల విషయంలో పెద్ద చర్చ జరిగింది. గ్రామస్తులకు తెలియకుండా నకిలీ ఆభరణాలకు వెండి తాపడం చేయించి స్వామివారికి అలంకరించినట్లు వెలుగులోకి వచ్చింది. కిరీటం సహా ఆభరణాల్లో స్పష్టమైన తేడాలు కనిపించడంతో గ్రామస్తులు ప్రశ్నించగా, పూజారి సమాధానాలు తప్పించుకునే ప్రయత్నం చేశాడు. దీంతో గ్రామస్తులంతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒరిజినల్ ఆభరణాలు, డూప్లికేట్ ఆభరణాలను పోల్చి చూపిస్తూ పోలీసులకు ఆధారాలు



సమర్పించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వెంకటేశ్వర స్వామికి చెందిన వెండి ఆభరణాలను ఆళ్లగడ్డకు చెందిన ఓ వెండి వ్యాపారి వద్ద విక్రయించినట్లు గుర్తించారు. ఆభరణాల బరువు 10 నుంచి 15 కిలోల వరకు ఉండొచ్చని సమాచారం. ఈ వ్యవహారంలో మాజీ ఈవో నరసయ్య, ప్రధాన అర్చకుడు కిషోర్ శర్మలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఇద్దరూ కలిసి స్వామివారి ఆభరణాలను విక్రయించినట్లు తేలినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ వెల్లడించారు. ఇదే ఆలయానికి సమీపంలో ఉన్న చారిత్రక ప్రాధాన్యత గల పుట్టాలమ్మ అమ్మవారి ఆలయానికి చెందిన ఆభరణాలు కూడా మాయమైనట్లు సమాచారం. కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని అనేక దేవాలయాలకు చెందిన ఆభరణాలు చోరీకి గురైనట్లు దేవదాయ శాఖకు వరుస ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ ఘటనల్లో కొందరు దేవదాయ శాఖ ఉద్యోగుల ప్రత్యక్ష లేదా పరోక్ష పాత్ర ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో వ్యవహారం బయటకు రాకుండా గుట్టుగా విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది.

# సంక్రాంతి వేళ ఏపీ ప్రజలకు భారీ శుభవార్త..

## రాష్ట్రంలో అందుబాటులోకి మరో ఎయిర్‌పోర్ట్..

**అమరావతి, (నినాదం):** ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. త్వరలో మరో ఎయిర్‌పోర్ట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుంది. జూన్ చివరి నాటికి ఈ ఎయిర్‌పోర్ట్ ప్రారంభించేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఆదివారం చివరి ట్రయల్ రన్ జరగనుందని అధికారులు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే..దీని వల్ల రాష్ట్రం ఆర్థికంగా, పారిశ్రామికంగా మరింతగా అభివృద్ధి చెందనుంది. ఈ ఎయిర్‌పోర్ట్‌తో అంతర్జాతీయ రవాణా కనెక్టివిటీ అందుబాటులోకి వస్తే కొత్త కంపెనీలు రాక, హోటళ్లు, ఆతిథ్య, పర్యాటక రంగం వృద్ధి చెందనుంది. దీని వల్ల వేల మంది నిరుద్యోగులకు కూడా ఉపాధి లభించనుంది. ఇప్పటికే ఏపీలో చాలా జిల్లాల్లో ఎయిర్‌పోర్ట్‌లు ఉండగా.. ఇప్పుడు మరో కీలక ఎయిర్‌పోర్ట్ ప్రారంభానికి సిద్ధమైంది. పనులు దాదాపు పూర్తవ్వడంతో ఆదివారం ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు.

**నేడు చివరి ట్రయల్ రన్**

రాష్ట్ర ప్రజలు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న భోగాపురం ఎయిర్‌పోర్ట్ నేడు చివరి ట్రయల్ రన్‌ను పూర్తి చేసుకోనుంది. ఆదివారం ఎయిర్‌పోర్ట్ అధికారులు ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 11 గంటలకు ఢిల్లీ నుంచి విమానం ఇక్కడ ల్యాండ్ కానుంది. ట్రయల్ రన్‌లో భాగంగా ఎయిర్ ఇండియా విమానంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు ఢిల్లీ నుంచి భోగాపురంకు చేరుకోనున్నారు. ఈ చివరి ట్రయల్ రన్ పూర్తైన తర్వాత భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు సర్వీసులు అందించే విమానయాన సంస్థలతో అధికారులు చర్చలు జరపనున్నారు.



**జూన్ 26న ప్రారంభం**

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ఈ ఏడాది జూన్ 26వ తేదీన ప్రారంభించనున్నారు. ఇప్పటికే 96 శాతం పనులు పూర్తవ్వగా., తుఫాన్లను తట్టుకోలిగే సామర్థ్యంతో దీనిని నిర్మించారు. రోజుకు 200 విమానాలు దిగేలా, ఏటా 20 వేల టన్నుల సరుకు ఎగుమతి చేసేలా ఎయిర్‌పోర్ట్‌ను తీర్చిదిద్దారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో రాత్రిపూట ఏకంగా 18 విమానాలను పార్కింగ్ చేసుకోవచ్చు. ఇక 14 ఇమిగ్రేషన్ సెంటర్లను ఎయిర్‌పోర్ట్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఇక విశాఖ నుంచి ఈ ఎయిర్‌పోర్ట్‌కి సులువుగా వెళ్లేలా మూడు రోడ్లను ప్రభుత్వం నిర్మిస్తోంది. ఈ ఎయిర్‌పోర్ట్‌కి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టారు. ఎయిర్‌పోర్ట్ లోపల అల్లూరి విగ్రహం కూడా ఏర్పాటు చేస్తున్నారు. గంటకు 10 నుంచి 12 విమానాలు దిగేలా అధికారులు ఏర్పాట్లు చేస్తుండగా.. తొలి ఏడాదిలో 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించాలని లక్ష్యం పెట్టుకున్నారు.





# ఘనమైన గిరిజన జాతర... నాగోబా

నాగోబా జాతర అనేది అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో జరిగే అతిపెద్ద గిరిజన పండుగ. గోండు తెగకు చెందిన మెస్రం వంశస్థులు పది రోజులపాటు జరుపుకునే రెండవ అతిపెద్ద గిరిజన పండుగ. ఇది మహారాష్ట్ర, చత్తీస్గఢ్, ఒరిస్సా, మరియు మధ్యప్రదేశ్ లోని మెస్రం వంశానికి చెందిన గిరిజనులు ఈ పండుగలో పూజలు చేస్తారు. మహారాష్ట్ర, చత్తీస్గడ్, ఒడిస్సా, కర్ణాటక, జార?ండ్, మధ్యప్రదేశ్లోని మెస్రం వంశానికి చెందిన వేలాది మంది గిరిజనులు నాగోబా ఉత్సవంలో పూజలు చేస్తారు. ఇది పుష్య మాసంలో ప్రారంభమవుతుంది .గ్రామానికి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిన్నారం మండలంలోని గోదావరి నది నుండి తీసుకువచ్చిన నీటితో గిరిజన పూజారులు కేస్లాపూర్ లోని ఆలయంలో ఉన్న నాగోబా విగ్రహానికి అభిషేకం చేసి అనంతరం పది రోజులు ఉత్సవాలు జరుపుతారు. నాగోబా చరిత్ర: ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరలో ఒకటి సర్ప జాతిని పూజించడమే ఈ పండగ ప్రత్యేకత. అమావాస్య రోజు తమ ఆరాధ్య దైవమైన నాగోబా (శేష నారాయణమూర్తి) పురి విప్పి నాట్యమాడు తాడని గిరిజనుల నమ్మకం.
అమావాస్యనాడు సరిగ్గా ఏడు గంటల నుండి రాత్రి 12 గంటల మధ్యకాలంలో గిరిజన పూజారులకు తమ ఆరాధ్య దైవం ఆదిశేషుడు కనిపిస్తాడని వారు అందించే పాలు తాగి ఆశీర్వదించి అదృశ్యమైపోతాడని గిరిజనులు విశ్వసిస్తారు. ఈ గిరిజనుల్లో మెస్రం వంశీయులు ఆరాధ్య దైవం నాగోబా. గోండు ప్రజల దేవుడు నాగోబా. దేవాలయం అదిలాబాద్ కు 40 కిలోమీటర్ల దూరంలో ఇంద్రవెల్లి మండలంలోని ముత్తునూరు దగ్గర కేస్లాపూర్ గ్రామంలో ఉంది. ఈ పండుగను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ పండుగగా గుర్తించింది. కేస్లాపూర్ జనాభా 400 మించదు. కానీ పండగ నాడు లక్షలాది మందితో అది జనారణ్యంగా మారుతుంది. ఏటా పుష్య మాసం అమావాస్య రోజున జాతర ప్రారంభమవుతుంది. నాగోబాను విశ్వసిస్తే పంటలు బాగా పడతాయని రోగాలు మటుమాయమైపోతాయని గిరిజనుల నమ్మకం.

**చరిత్ర పూర్వపరాలు:** నాగోబా చరిత్రను గోండు గిరిజనులు రకరకాలుగా చెప్పుకుంటారు. పూర్వం మెస్రం కుటుంబానికి చెందిన నాగాయి రాణి కి నాగేంద్రుడు కలలో కనిపించి సర్పం రూపంలో ఆమె గర్భాన జన్మిస్తానని చెప్పాడని ఆ కల నిజమైందని గోండుల నమ్మకం. సర్ప రూపంలోని నాగేంద్రునికి తల్లి అంటే రాణి తన తమ్ముని కూతురు గౌరీ తో వివాహం జరిపించింది. అత్త ఆజ్ఞ మేరకు గౌరీ భర్తను బుట్టలో పెట్టుకొని గోదావరి నదికి ప్రయాణం కాగా ఒకచోట పాము ఉడుము రూపంలో కనిపించగా ఆ ఊరు ఉడుంపూర్ అయింది. ఆ తర్వాత గౌరీ ధర్మపురి వద్ద గోదావరిలో స్నానం చేయడానికి వెళ్ళగా ఆమెను చూసిన నాగేంద్రుడు మనిషి రూపంలో మారాడని అయితే పేరు ప్రతిష్టలు కావాలో సాంప్రదాయం కావాలో తెలుసుకోమనగా గౌరీ సాంప్రదాయాలను లెక్కచేయక పోవడంతో తిరిగి పాముగా మారాడని పురాణ గాధ. ఆ తర్వాత ఉడుంపూర్ నుండి గరిమల వరకు అతని కోసం వెతికిన గౌరీ గోదావరి నదిలోని సత్యవసి గుండంలో కలిసిపోయిందని నాగేంద్రుడు ఆమె వెంట ఉంచిన ఎద్దు రాయిగా మారిందని భక్తుల విశ్వాసం. ఆ తర్వాత పెళ్లి అయిన ప్రతి జంటకు నాగేంద్రుడు సన్నిధిలో పరిచయం చేయాలని(భేటీ కొరియా) చెప్పి నాగేంద్రుడు కేస్లాపూర్



గుట్టలోకి వెళ్లిపోయాడని చెప్తుంటారు. అదే కేసలాపూర్ గ్రామంగా మారిపోయింది. నాగేంద్రుడు వెళ్లిన గుట్ట వద్ద నాగోబా దేవాలయాన్ని నిర్మించారు. ప్రతి ఏటా పుష్య మాసం అమావాస్య రోజున నాగేంద్రుడు ప్రత్యక్షమవుతాడని గిరిజనులు నమ్మకం.

**పూజా విధానం:** గిరిజనుల ఆరాధ్య దేవత నాగోబా ఆదివాసి గిరిజనులు గోండు జాతికి చెందినవారు ఇక్కడ ఓ జాతర జరుపుకుంటారు. ఇచ్చటి ఉత్సవాలన్నీ ప్రభుత్వం అధికారికంగా జరిపిస్తుంది. ఈ నాగోబా జాతరను జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తారు. మామానవుడు తనను భయపెట్టే వాటిలో సర్పము ఒకటి. ఆనాడే సర్పం ఒక దేవతగా భావించి ఆరాధించుచుండె వారు. అందువలన సర్పదేవత కనిపించని ఆలయమే ఉండదు. గోండు జాతిలోని మెస్రం వంశీయులు ఈ వేడుకలను నిర్వహిస్తారు. జాతర సందర్భంగా మర్రి చెట్లకు కింది భాగంలో బసచేస్తారు. ఆడవారు బస చేసే ప్రాంతాన్నిc గోవాడ్c అంటారు. మెస్రం వంశీయులు తెల్ల వస్త్రాలను ధరించి ఉంటారు. మీరు నాగాబా గుడిలో పూజ చేసిన అనంతరం పాదయాత్ర చేస్తారు. మీరు ఇంద్రవెల్లి ఉట్నూర్ జైనురు సిర్పూర్ మీదుగా జన్నారం మండలంలోని కలమడుగు లో ఉన్న గోదావరి నదికి చేరుకుంటారు. నది లో పూజలు చేసి నది నీటిని తీసుకొని పాదయాత్రగా తిరిగి నాగోబా గుడికి చేరుకుంటారు. ఆ నీటితో నాగోబా గుడిలో పూజలు చేసి జాతర ప్రారంభిస్తారు. ఈ జాతర ప్రతి సంవత్సరం పాల్గొనమాసంలో జరుగుతుంది. ఈ జాతరే కాకుండా ప్రతి ఏటా పుష్యమాసం అమావాస్య నాటి నుండి మూడు రోజులపాటు పూజలు వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జాతరను ఘనంగా నిర్వహిస్తారు. వివిధ రాష్ట్రాల నుండి గిరిజనులు వేల సంఖ్యలో వస్తారు. గిరిజనుల సమస్యల పరిష్కార కోసం దర్బార్ను కూడా నిర్వహిస్తారు.

**నాగోబా దర్బార్:** జాతర సందర్భంగా ఏర్పాటయ్య దర్బార్ కు ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. 63 ఏళ్ల క్రితం మారుమూల గ్రామాలకు ఎలాంటి సౌకర్యాలు లేక నాగరికలు అంటేనే ఆదివాసీలు పరిగెత్తే వారు. ఈ క్రమంలో గిరిజన పరిస్థితులను ఆధ్యాయం చేయడానికి ప్రముఖ మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమాండ్ ను నిజాం సర్కార్ ఆదిలాబాద్ జిల్లాకు పంపారు. ఆయన దృష్టి జాతరపై పడింది. కొండలు, కోనలు దాటి వచ్చే గిరిజనుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందు కు జాతరలో దర్బార్ ఏర్పాటు చేయాలనుకున్నాడు. జాతర చివరన రోజున జరిగే ఈ దర్బార్ కు గిరిజన పెద్దలు తెగల నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరవుతుంటారు.

**దేవాలయ నూతన నిర్మాణం:** మెస్రం వంశీయులు తొలి నాళ్లలో నాగోబా దేవత వెలసిన పుణ్యస్థలం (పుట్ట)ను మాత్రమే పూజించేవారు. 1956లో గడ్డిపరకలతో చిన్న గుడిసెను నిర్మించారు. 1995లో సిమెంట్ ఇటుకలతో చిన్న మందిరాన్ని నిర్మించి పూజ చేశారు. 2000 సంవత్సరంలో ప్రభుత్వ సహకారంతో గుడిని నిర్మించారు. 2022లో శిలలతో అత్యంత అద్భుతంగా దేవిప్యమానంగా దేవాల యాన్ని అభివృద్ధి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి జాతరకు హితోదికంగా నిధులు మంజూరు చేస్తూ జాతర అభివృ ద్ధికి తోడ్పడుతూ పండుగలకు పెద్దపీట వేస్తుంది అనడంలో సందేహం లేదు.



**-పందిరి శ్రీనివాసులు.**
**ఎంఏ(జాగ్రఫీ)బీఈడీ**
**ఎంసీజె (జర్నలిజం)**
**పీజీడిసిజే(జర్నలిజం)**





## పలు రకాల పక్షి జాతులు అంతరిస్తున్నాయా !





**(05 జనవరి "జాతీయ పక్షుల దినం" సందర్భంగా)**

పర్యావరణానికి ఇంద్రధనుస్సు రంగుల అందాలను అద్దుతూ, ఆకాశ మార్గాన కలియ తిరుగుతూ, జీవ జాతిలో ప్రత్యేకతను సంతరించుకున్న పక్షులు విశ్వ జీవరాసులతో సహజీవనం చేస్తూ, మానవాళి జీవితాలతో అనుబంధాన్ని పెంచుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 10,000 రకాల పక్ష జాతులు అడవుల్లో, మానవ ఆవాసాల్లో సంచరిస్తున్నాయి. దురదృష్టకరంగా పక్ష జాతిలో కొన్ని రకాలైన పక్షులు అంతరించే అంచున ఉన్నట్లు, కొన్ని రకాలైన పక్షులు అంతరించిపోయాయనే వార్త మానవాళికి హెచ్చరికగా నిలుస్తున్నది. మిలియన్ల పక్షులను వేటగాళ్లు, స్మగ్లర్లు, గిరిజన జాతులు తమ స్వలాభం కోసం పట్టుకొని ఆహారం లేదా అవయవాల నిమిత్తం చంపి వేయడం గమనిస్తున్నాం. పక్షుల వల్ల జీవ వైవిధ్య పరిరక్షణ, ఫలదీకరణానికి అవసరమైన పుప్పొడి వితరణ, విత్తనాలను విస్తరించడం, పంటలకు హాని చేసే క్రిమి కీటకాలను అదుపు చేయడం, పర్యావరణ సమతుల్యత లాంటి ప్రధానమైన ప్రయోజనాలు ఉన్నాయి.

**జాతీయ పక్షుల దినం-2026:**

పర్యావరణ పరిరక్షణలో పక్షుల ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడానికి ప్రతి ఏట 05 జనవరి రోజున "జాతీయ పక్షుల దినం (నేషనల్ బర్డ్స్ డే)" పాటించడం 2002 నుంచి ఆనవాయితీగా మారింది. పక్షుల ఆవాసాల విధ్వంసం, అక్రమ వ్యాపారం కోసం వేట, వాతావరణ ప్రతికూల మార్పులను అవగాహన పరచడానికి ఈ వేదిక ఎంతగానో ప్రయోజకారిగా నిలుస్తున్నది. పక్షుల సంరక్షణకు జీవ వైవిధ్యానికి విడదీయరాని సంబంధం ఉన్నది. జాతీయ పక్షుల దినం రోజున పక్షుల పార్కుల సందర్శన, పక్షులకు ఆహార వేయడం, పక్షుల కిలకిలారావాలను వినడం, పక్షుల సంరక్షణ ప్రాధాన్యాన్ని వివరించే ఆర్ట్స్ పోటీలు నిర్వహించడం, పక్షులకు సంబంధించిన పుస్తకాలు చదవడం, అరుదైన పక్ష జాతులను గూర్చి తెలుసుకోవడం జరుగుతుంది.

**భారత్‌లో పక్షుల పరిరక్షణ చర్యలు:**

భారతీయ సంస్కృతిలో పలు రకాలైన పక్ష జాతులను ప్రత్యేక స్థానం కల్పించబడింది. భారత జాతీయ పక్షగా అందమైన నెమలికి ప్రత్యేకత కల్పించబడింది. భారత దేశవ్యాప్తంగా పక్షుల సంరక్షణ చర్యల్లో భాగంగా 72 పక్షుల అభయారణ్యాలు 1,120 రకాల పక్షజాతులకు ఆవాసాలుగా విలువైన పాత్రను పోషిస్తున్నాయి. పక్షుల సంరక్షణ రంగంలో తన జీవితాన్ని అర్పించి కృషి చేస్తున్న పక్ష ప్రేమికులు అనేకులు ఉన్నారు. వీరిలో అగ్రగణ్యుడిగా డా సలీం అలీ నిలిచి 'బర్డ్‌మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరు తెచ్చుకున్నారు. భారతీయ సంస్కృతిలో గరుడ, గండబేరుండ, పావురాలు, నెమలి, జటాయువు, హంస, రామచిలుక లాంటి పలు రకాలైన పక్షులు పురాణ ఇతిహాసాల్లో పూజ్యనీయ స్థానాన్ని ఆక్రమించడం హర్షదాయకం.

**పక్షులకు సంబంధించిన ఆసక్తికర అంశాలు:**

పెంగ్విన్ పక్షులు ఎగురలేనప్పటికీ, అవి నీటిలో అద్భుతంగా ఈదగలవు. గుడ్లగూబలు తమ తలను 270 డిగ్రీలు తిప్పి వెనుక ఉన్న దృశ్యాలను చూడగలవు. పక్ష జాతిలో అత్యంత పెద్దదైన ఉష్ట్రపక్ష ఎగరలేదు, కాని గంటకు 60 మైళ్ల వేగంతో పరుగెత్తగలవు. హమ్మింగ్ బర్డ్ మాత్రమే వెనుక వైపుకు ఎగురగలుగుతూ, సెకనుకు 80 సార్లు రెక్కలు కొట్టగలవు. ఫ్లెమింగో పక్షులు తమ ఆహారం నుంచి పింక్ రంగును పొందగలుగుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 10,000 పక్ష జాతుల్లో 900 రకాల వరకు అంతరించే ప్రమాదంలో నిలిచాయని, కనీసం నాలుగు రకాల పక్ష జాతులు ఇప్పటికే అంతరించి పోయాయని తెలుస్తున్నది. మానవ సమాజానికి దగ్గరగా నివసిస్తున్న పక్ష జాతులతో పాటు అడవుల్లో నివసించే అరుదైన పక్షులను కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ప్రతి ఒక్కరు తెలుసుకుందాం, అందమైన పక్షులను అపురూపంగా చూసుకుందాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037





## కర్షకుల కన్నీళ్లను తుడవకుంటే...

వారి బతుకంతా బరువెక్కిన బాధల గూడే
వారి గమనమంతా కన్నీటి పేజీల గాథలే
వారి కాయాన్ని ఎక్కడ కదిపిన వ్యధల తూట్లే
జిందగీ మొత్తం చెమట చుక్కల అత్తురులే

మండే సూర్యున్ని నెత్తి నెట్టుకొని
ఎముకల గూడుకు బుర్దను పూసుకొని
వరికంకిలా వంగిపోయి ఆరుగాలం కట్టపడి
కంచంలో బువ్వ పూలు పూయించే రైతు
నేడు దళారుల చేతుల్లో శీకిన బొక్కైతాండు
ఏలికల చేతుల్లో చెల్లని ఓట్లైతాండు

పైరుకు పానం పోసినోడు పాడెక్కుతుంటే
నక్లి ఇత్తన పోళ్ళు ఇంపుగ ఇగురు బెడ్తాంద్రు
ఎలగబెట్తనన్న ఏలికలు ఏండ్లు గడిచినా
సట్ట బండలై సడిలేకుండా సాగిపోతుంటే
కర్షకుల కన్నీళ్లు గోదారై పారుతుంది

పాపం వాళ్లకు రెక్కలు ముక్క లు చేయడం
తెలుసు కానీ మోసపు మాటలు తెలియవు
చెమట చుక్కలు చిందించడం తెలుసు కానీ
తాగిన రొమ్ములను తన్నడం తెలియదు
మట్టిని పిసకడం తెలుసును కానీ
మనుషులను మట్టు పెట్టడం తెలియదు

అన్నదాతను ఆదు కోకుంటే
జగతి శవపేటిక కావడం ఖాయం
కర్షకుల కన్నీళ్లను తుడవకుంటే
ఎవరైనా కాల గర్భంలో కలిసిపోవడం
ఖాయం

**-తాటిపాముల రమేశ్ (తార)**
**7981566031**

## ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్

రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగం లో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణా లను విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ ఆవి ష్కరించిన నూతన విషయం గురించి ఆస్ట్రేలియా దినపత్రికలో ప్రచురితమయిన దినం 1896 జనవరి 5వ తేదీ. అలా రాంట్జెన్ యొక్క ఆవిష్కరణ వార్తలు జనవరి 1896 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించాయి. 19 వ శతాబ్దం సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగం. అలాంటి యుగంలో భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ ఒక వింతను కను గొన్నాడు, దానిని చాలా మంది నమ్మలేదు. శాస్త్రవేత్తలు సైతం నివేదికలను ప్రాక్టికల్ జోకర్ ఉపాయం అని కొట్టి పారేశారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనే కాక భద్రతా రంగంలో నేడు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మార్చి 27,1845 - 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుద యస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యులుల అవధులలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టికలో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు. రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యా భ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరు టకు ప్రయ త్నాలు



ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలి టెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడ య్యాడు. అక్కడ మెకాని కల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి. హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యా లయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్త్‌కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హెూహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తిం చాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్ధనపై మంచ్ యూనివ ర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చిన ప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డ్ లతో పని చేశాడు. ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది. రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధ నలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయ గలవని యీయన కనుగొన్నాడు. మా మూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మా త్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రా యింట్ జెన్ కి రావటం - శాస్త్ర ప్రపంలో ఒక సరి కొత్త అధ్యాయానికే కారణ భూతమైనది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్**
**9440595494**

## బొప్పాయి పండును రోజూ తింటే కలిగే
# అద్భుతమైన లాభాలు



**మనం ఆహారంగా తీసుకునే పండ్లల్లో బొప్పాయి పండు కూడా ఒకటి. ఇది మనకు అన్ని కాలాల్లో చాలా తక్కువ ధరలో లభిస్తుంది. బొప్పాయి పండు పోషకాలతో నిండిన సూపర్ ఫుడ్ అని చెప్పవచ్చు. ఈ పండు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మలేరియా జ్వరంతో బాధపడే వారు బొప్పాయి పండును తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే బరువు తగ్గడంలో, మలబద్దకాన్ని తగ్గించడంలో, బరువును అదుపులో ఉంచడంలో ఇలా అనేక రకాలుగా బొప్పాయి పండు మనకు సహాయపడుతుంది. బొప్పాయి పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఏ విధంగా మేలు కలుగుతుందనే వివరాలను పోషకాహార నిపుణులు వెల్లడిస్తున్నారు.**

**బరువు తగ్గేందుకు..**

బొప్పాయి పండులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. తద్వారా అతిగా తినాలనే కోరిక తగ్గుతుంది. దీంతో శరీర బరువు అదుపులో ఉంటుంది. బొప్పాయి పండులో విటమిన్ ఎ తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల వయసు పైబడడం వల్ల వచ్చే కంటి సమస్యలు రాకుండా ఉంటాయి. చర్మ ఆరోగ్యానికి కూడా బొప్పాయి పండు ఎంతో సహాయపడుతుంది. దీనిలో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఎక్కువగా ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. ఫలితంగా చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మంపై ముడతలు తగ్గుతాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా ఉంటాయి. స్త్రీలల్లో వచ్చే నెలసరి నొప్పులను తగ్గించడంలో బొప్పాయి పండు అద్భుతంగా పని చేస్తుంది. నెలసరి సమయంలో తీవ్రమైన నొప్పితో బాధపడే స్త్రీలు క్రమం తప్పకుండా బొప్పాయి పండును తీసుకోవడం వల్ల నొప్పి క్రమంగా తగ్గుతుంది. బొప్పాయి పండు వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలల్లో ఇది ఒకటి. బొప్పాయి పండులో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది గర్భాశయం నుండి రక్తం సజావుగా బయటకు వెళ్లడంలో సహాయపడుతుంది.

**రోగ నిరోధక శక్తికి..**

శరీరంలో రోగనిరోధక శక్తినిపెంచడంలో కూడా బొప్పాయి పండు మనకు దోహదపడుతుంది. దీనిలో ఉండే విటమిన్ సి అనారోగ్య సమస్యలను, ఇన్ఫెక్షన్ లను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. రోజుకు బొప్పాయి పండు ఒక సర్వింగ్ ను తీసుకోవడం వల్ల మన



శరీరానికి కావల్సిన విటమిన్ సి కంటే 200 శాతం ఎక్కువగా అందుతుంది. కనుక బొప్పాయి పండును క్రమం తప్పకుండా తీసుకోవడం చాలా మంచిది. పొటాషియం, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు బొప్పాయి పండులో అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బొప్పాయి పండును తీసుకోవడం వల్ల రక్తప్రవాహం మెరుగుపడుతుంది. ధమనులు ఆరోగ్యంగా ఉంటాయి.

**కొలెస్ట్రాల్ తగ్గేందుకు..**

ఈ పండు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను కరిగించడంలో కూడా దోహదపడుతుంది. కనుక బొప్పాయి పండును తీసుకోవడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు కూడా రాకుండా ఉంటాయి. మలబద్దకంతో బాధపడే వారు బొప్పాయి పండును తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దీనిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ పండులో ఉండే ఫైబర్ పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. దీంతో మలబద్దకం సమస్య తగ్గుతుంది. బొప్పాయి పండును తీసుకోవడం వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవ్వడంతో పాటు పెద్ద పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. ఇలా అనేక రకాలుగా బొప్పాయి పండు మన ఆరోగ్యానికి మేలు చేస్తుందని దీనిని క్రమం తప్పకుండా ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఆపిల్ పండ్లతో టీ

## దీంతో ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?

***ఆపిల్ పండ్లు మన ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలు చేస్తాయన్న సంగతి మనకు తెలిసిందే. ఆపిల్స్ ను తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బరువు అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఆపిల్ ను నేరుగా తినడంతో పాటు సలాడ్, కస్టర్డ్, పుడ్డింగ్, కేక్ ల వంటి వాటిని కూడా తయారు చేసుకుని తింటూ ఉంటాం. వీటితో పాటు ఆపిల్స్ తో మనం ఆపిల్ టీని కూడా తయారు చేసుకోవచ్చు. ఆపిల్ టీ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఆపిల్ టీ ని తయారు చేసుకోవడం కూడా చాలా సులభం.***



**రోగ నిరోధక శక్తికి..**

ఆపిల్ ముక్కలను, బ్లాక్ టీ ఆకులతో చేసే ఈ టీ ని తీసుకోవడం వల్ల మొత్తం శరీరానికి మేలు కలుగుతుంది. మన ఆరోగ్యానికి మేలు చేసే ఆపిల్ టీని ఎలా తయారు చేసుకోవాలి.. అలాగే ఆపిల్ టీ ని తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు. ఆపిల్ టీ లో ఎక్కువ మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లు త్వరగా మన దరి చేరకుండా ఉంటాయి. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు ఆపిల్ టీని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దీనిలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను కరిగించడంలో సహాయపడతాయి.

**జీర్ణక్రియకు..**

ఆపిల్ టీని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఆపిల్స్ లో ఉండే మాలిక్ ఆమ్లం ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో కూడా ఆపిల్ టీ మనకు సహాయపడుతుంది. ఆపిల్ టీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అంతేకాకుండా ఈ టీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిల్లో వచ్చే ఆకస్మిక పెరుగుదల లేదా తగ్గుదల వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. ఆపిల్ టీ లో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారు టీ, కాఫీలకు బదులుగా దీనిని తీసుకోవడం వల్ల శరీర బరువు అదుపులో ఉండడంతో పాటు ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది.

**ఇలా తయారు చేయాలి..**

ఇక ఆపిల్ టీ ని ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ముందుగా ఒక గిన్నెలో మూడు కప్పుల నీరు పోసి అందులో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, ఒక టీ బ్యాగ్ వేసి మరిగించాలి. ఈ నీరు మరిగిన తరువాత అందులో ఆపిల్ ను తొక్కతో సహా చిన్న ముక్కలుగా చేసి వేయాలి. దీనిని మరో 5 నిమిషాల పాటు మరిగించి ఆ తరువాత అందులో దాల్చిన చెక్క పొడి వేసి కలిపి వడకకట్టి తీసుకోవాలి. ఇలా తయారు చేసిన ఆపిల్ టీని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది.

## కన్నడ స్టయిల్ బొప్పాయి కూట్

**కావాల్సిన పదార్థాలు**

సగం పండిన బొప్పాయి: ఒకటి
కందిపప్పు: చిన్న కప్పు, ధనియాలు: ఒక టేబుల్ స్పూన్, పచ్చి కొబ్బరి: కొద్దిగా
జీలకర్ర: అర స్పూను, మిరియాలు: అర స్పూను, పల్లీలు: అర కప్పు, ఎండు మిరపకాయలు: నాలుగైదు, ఆవాలు: అర స్పూను
ఇంగువ: చిటికెడు, నూనె: నాలుగు టేబుల్ స్పూన్లు, ఉప్పు: రుచికి తగినంత

తయారీ విధానం.... ముందుగా బొప్పాయిని చెక్కు తీసి చిన్న చిన్న ముక్కలుగా తరుక్కోవాలి. పల్లీలను వేయించి పక్కకు పెట్టుకోవాలి. పప్పును ఉడికించుకోవాలి. ఇప్పుడు మిక్సీజార్‌లో పచ్చికొబ్బరి, ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండు మిరపకాయలు, వేయించిన పల్లీలు వేసి మెత్త గా మిక్సీ పట్టుకోవాలి. దీంతోపాటు నాలుగైదు బొప్పాయి ముక్కల్ని కూడా మిక్సీ తిప్పుకొని ఆ ముద్దను పక్కకు పెట్టుకోవాలి. బాణట్లో కొద్దిగా నూనె వేసి తరిగిన బొప్పాయి ముక్కలు వేసి కొద్దిగా నీళ్లు చల్లి మూత పెట్టి మగ్గనివ్వాలి. తర్వాత ఇందాక పట్టి పెట్టుకున్న మసాలా ముద్ద, పసుపు, సరిపడా ఉప్పు, ఉడికించి పెట్టుకున్న పప్పుతో పాటు ఒక గ్లాసుడు దాకా నీళ్లు పోసి బాగా మరగనివ్వాలి. చివర్లో జీలకర్ర, ఆవాలతో ఇంగువ పోపు వేస్తే కర్ణాటక స్టయిల్ బొప్పాయి కూట్ సిద్ధమైపోతుంది.



---

## మార్కెట్

# 'నెలకు రూ.21 వేలు సంపాదన'

## గిగ్ మోడల్‌ను వెనకేసుకొచ్చిన దీపిందర్ గోయల్

జొమాటో, బ్లింకిట్ సంస్థల వ్యవస్థాపకుడు దీపిందర్ గోయ గిగ్ వర్క్ మోడల్‌ను మరోసారి వెనకేసుకొచ్చారు. వర్కర్ల వేతనం, పని పరిస్థితులపై వరుస పోస్టులు పెట్టారు. ఇటీవల గిగ్ వర్కర్ల సమ్మెలో భాగంగా 10 నిమిషాల డెలివరీ సేవలను రద్దు చేయాలన్న డిమాండ్ వినిపించింది. దీనిపై శుక్రవారం తన ఎక్స్ పోస్ట్‌లో సమర్థించుకున్నారు. తక్కువ వేతనం, సామాజిక భద్రత వంటి అంశాలూ చర్చకు రాగా.. ఆయా అంశాలపై తాజాగా వివరణ ఇస్తూ వరుస పోస్టులు పెట్టారు.

నెలకు రూ.21 వేలు

జొమాటోలో 2025లో డెలివరీ పార్ట్‌నర్ సగటు వేతనం రూ.102గా ఉందని దీపిందర్ పేర్కొన్నారు. 2024లో ఈ మొత్తం రూ.92 ఉండగా.. ఏడాదిలో 10.9 శాతం వృద్ధి నమోదైందని తెలిపారు. డెలివరీ పార్ట్‌నర్లలో చాలామంది నెలలో కొన్ని రోజులు, కొన్ని గంటలు మాత్రమే పనిచేస్తారని చెప్పారు. ఒకవేళ రోజుకు 10 గంటలు చొప్పున నెలలో 26 రోజులు పనిచేసినా ఒక్కో డెలివరీ ఏజెంట్ రూ.26,500 ఆర్జించొచ్చని, అందులోంచి పెట్రోల్, నిర్వహణ ఖర్చులు మినహాయించినా రూ.21వేలు వస్తుందని పేర్కొన్నారు. దీనికి టిప్ అదనం అని చెప్పారు.

ఏడాదికి 38 రోజులే

ఫుల్ టైమ్ వర్క్‌కు ప్రత్యామ్నాయంగా గిగ్ వర్క్ మోడల్ రూపుదిద్దుకుందని దీపిందర్ పేర్కొన్నారు. అధిక పని గంటల ప్రసక్తే ఉండబోదని చెప్పారు. 2025లో డెలివరీ పార్ట్‌నర్లు సగటున 38 రోజులు, రోజుకు, ఏడేసి గంటలు మాత్రమే పనిచేశారని పేర్కొన్నారు. మొత్తం డెలివరీ పార్ట్‌నర్లలో 2.3 శాతం మంది మాత్రమే ఏడాదిలో 250 కంటే ఎక్కువ రోజులు పని చేశారని చెప్పారు. అలాంటప్పుడు పూర్తిస్థాయి ఉద్యోగితో సమానంగా ప్రయోజనాలు, స్థిరమైన వేతనాలు కోరడం ఈ మోడల్‌కు ఏమాత్రం సరిపోదని పేర్కొన్నారు. ఫలానా చోటే పనిచేయాలని గానీ, ఫలానా షిఫ్ట్‌లోనే చేయాలన్న డిమాండ్ కూడా లేదని గుర్తు చేశారు.

ఆర్‌బీఐ భరోసా+ 8% వడ్డీ.. ఈ బాండ్ల గురించి తెలుసా?

గంటకు 16 కిలోమీటర్ల వేగమే

10 నిమిషాల డెలివరీ హామీ వల్ల డెలివరీ ఏజెంట్లు ప్రమాదాల బారిన పడతారన్న వాదనలనూ కొట్టి పారేశారు. ఆర్డర్ చేసిన ప్రదేశం నుంచి బ్లింకిట్ 2 కిలోమీటర్లు దూరం మాత్రమే ఉంటోందని దీపిందర్ పేర్కొన్నారు. దీంతో 8 నిమిషాల్లో డెలివరీ సాధ్యమవుతోందని, ఈ లెక్కన డెలివరీ ఏజెంట్లు ప్రయాణించేది గంటకు సగటున 16 కిలోమీటర్ల వేగంతోనే అని వివరించారు.

రూ.100 కోట్లు ఖర్చు

2025లో డెలివరీ భాగస్వాముల బీమా కోసం జొమాటో, బ్లింకిట్ సంయుక్తంగా రూ.100 కోట్లు పైనే ఖర్చు చేశాయని దీపిందర్ తెలిపారు. ఒక్కో డెలివరీ పార్ట్‌నర్‌కు రూ.10 లక్షల ప్రమాద బీమా కవరేజీ కల్పిస్తున్నట్లు చెప్పారు.

అదనంగా ఇవీ..

మహిళా డెలివరీ ఏజెంట్లకు నెలకు వేతనంతో కూడిన రెండు విశ్రాంత సెలవులు ఇస్తున్నామని దీపిందర్ తెలిపారు. ట్యాక్స్ ఫైలింగ్‌లో సహకారం, ఎన్‌పీఎస్ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. 95 వేల మంది ట్యాక్స్ ఫైలింగ్ సదుపాయాన్ని వినియోగించగా.. 54 వేల మంది పెన్షన్ స్కీమ్‌కు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇన్ని కల్పిస్తున్నా గిగ్ వర్కర్ల పని పరిస్థితుల గురించి ఆందోళన వ్యక్తంచేయడం సమంజసమా? అని దీపిందర్ ప్రశ్నించారు.

# కోటి ఉద్యోగాల కొత్త సంవత్సరం

## నియామకాల బాటలో కార్పొరేట్ సంస్థలు - భారీ ప్రణాళికల్లో గోద్రేజ్, టాటా, మోతీలాల్ ఓస్వాల్

కొత్త ఏడాదిలో భారీ సంఖ్యలో నియామకాలకు దేశంలోని కంపెనీలు సిద్ధమవుతున్నాయి. గతేడాది కంటే ఈ ఏడాది ఉద్యోగాల సృష్టి అధికంగా ఉండొచ్చని స్టాఫింగ్ సేవల సంస్థ టీమ్‌లీజ్ అంచనా వేస్తోంది. బృందాల విస్తరణ, క్యాంపస్ నియామకాల పునరుద్ధరణ, వైవిధ్యమైన లక్ష్యాలపై కంపెనీలు దృష్టి పెట్టడం ఇందుకు కారణమని చెబుతోంది.

**అన్ని విభాగాల్లోనూ సందడి...**

2026లో 1-1.2 కోట్ల ఉద్యోగాలను దేశీయ కార్పొరేట్ రంగం సృష్టించొచ్చని పేర్కొంది. 2025లో ఈ అంచనా 80 లక్షలు - కోటి మధ్య ఉంది. కొత్త నైపుణ్యాలకు ఉన్న గిరాకీకి అనుగుణంగా నియామక ప్రణాళికలను కంపెనీలు విస్తృతం చేస్తున్నాయని, అదే సమయంలో అన్ని విభాగాల్లో ఉద్యోగులను పెంచుతున్నట్లు హెచ్‌ఆర్ వర్గాలు వెల్లడించాయి.

**ఈవై ఇండియాలో...**

భారీ సంఖ్యలో నియామకాల కోసం చూస్తున్న సంస్థల్లో నైపుణ్య సేవల కంపెనీ ఈవై ఇండియా ఉంది. 2026 జూన్ కల్లా 14,000- 15,000 మందిని నియమించుకోవడానికి సన్నాహాలు చేస్తున్నట్లు కంపెనీ చీఫ్ హెచ్‌ఆర్ అధికారి ఆర్తి దువా తెలిపారు. కంపెనీకి క్యాంపస్ నియామకాలు ఎప్పుడూ కీలకమన్నారు. బిజినెస్ స్కూల్స్, ఇంజినీరింగ్ కళాశాలలు, లా కాలేజీలు, అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమాల నుంచి ఏటా 2,000 మందిని కంపెనీ నియమించుకుంటుంది. ప్రస్తుతం కంపెనీకి దేశంలో 50,000 మంది ఉద్యోగులు ఉన్నారు.

**డియాజియోలో...**

డిజిటల్, సరఫరా కార్యకలాపాలు, విభాగాల విస్తరణ వంటి వృద్ధికి సంబంధించిన అంశాల్లో సామర్థ్యాలకు అనుగుణంగా నియామకాలు ఉంటాయని డియాజియో ఇండియా సీహెచ్‌ఆర్ఓ శిల్పా పేర్కొన్నారు. లింగ వైవిధ్యాన్ని మెరుగుపరచాలని కంపెనీ చూస్తోంది. ప్రస్తుతం కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల్లో 30%, నాయకత్వ పదవుల్లో 31% చొప్పున మహిళలు ఉన్నారు.

**ఇతర కంపెనీలు సైతం..**

వర్ధమాన, భవిష్యత్‌కు అవసరమైన ఉద్యోగుల నియామకాలకు టాటా మోటార్స్ మొగ్గుచూపుతోంది. బ్యాటరీ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వాహనాలు, హైడ్రోజన్ ఇంధనం, ఇంజినీరింగ్, ఆర్ అండ్ డీ, వాణిజ్య కార్యకలాపాలు, కస్టమర్ సర్వీస్ వంటి విభాగాల్లో నియామకా



లపై దృష్టి పెట్టింది. నియామకాల వ్యూహంలో భాగంగా వైవిధ్యమైన శ్రామికశక్తిని గోద్రేజ్ కన్జూమర్ ప్రోడక్ట్స్ ఆశిస్తోంది. దివ్యాంగులు, ఎల్‌జీబీటీక్యూ, సిస్ మహిళల ప్రాతినిధ్యాన్ని 31% నుంచి 2026-27కు 33 శాతానికి పెంచాలని భావిస్తోంది. టెక్, డేటా సైన్స్, ఏఐ, సపోర్ట్ ఉద్యోగుల కోసం చూస్తున్నట్లు మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వెల్లడించింది. నాయకత్వ పదవుల్లో మహిళలను పెంచాలని భావిస్తున్నట్లు తెలిపింది. కొత్త నియామకాలతో పాటు ప్రస్తుత ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడానికి పెట్టుబడులు కొనసాగిస్తామని ఎక్కువ శాతం కంపెనీలు స్పష్టం చేశాయి.




# ఆర్‌బీఐ భరోసా+ 8% వడ్డీ..

## ఈ బాండ్ల గురించి తెలుసా?

ఆర్‌బీఐ రెపో రేటును ఇటీవల తగ్గించడంతో దాదాపు అన్ని బ్యాంకులూ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించేశాయి. ఏ కమర్షియల్ బ్యాంక్ చూసినా 6-6.50 శాతం మించి వడ్డీ ఇవ్వడం లేదు. దీంతో అధిక వడ్డీతో కూడిన పెట్టుబడి సాధనాల కోసం చాలామంది అన్వేషిస్తున్నారు. ముఖ్యంగా రిస్క్ వద్దనుకునేవారికి ఓ స్కీమ్ అందుబాటులో ఉంది. అదే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టిన ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్స్, 2020. ఈ బాండ్లపై అధిక వడ్డీతో పాటు ఆర్‌బీఐ భరోసా ఉంటుంది. దీనిపై ప్రస్తుతం ఏటా 8.05 శాతం వడ్డీ చెల్లిస్తున్నారు. ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్లలో వడ్డీ రేటు ఎల్లప్పుడూ ఒకేవిధంగా ఉండదు. ఆరు నెలలకో సారి మారుతూ ఉంటుంది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన నేషనల్ సేవింగ్స్ స్కీమ్ తో ఈ వడ్డీ రేట్లు ముడిపడి ఉంటాయి. NSC వడ్డీ రేటును పెంచితే ఈ బాండ్ల రేటు కూడా పెరుగుతుంది. అలాగే NSC వడ్డీ రేటు తగ్గితే ఈ బాండ్లపై వడ్డీ కూడా తగ్గుతుంది. ఎన్ఎస్‌సీ అందించే వడ్డీ రేటు కన్నా 0.35 శాతం ఎక్కువ రేటు ఈ బాండ్లపై లభిస్తుంది. 2026 జనవరి- జూన్ అర్ధ వార్షికానికి 8.05 శాతంగా వడ్డీ రేటును ఆర్‌బీఐ తాజాగా ఖరారు చేసింది. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ 7.7 శాతం వడ్డీ రేటు లభిస్తుండగా.. ఆర్‌బీఐ బాండ్లపై 8.05 శాతం వడ్డీ అందుతుంది. ఏడాదికి రెండు సార్లు (జనవరి 1, జులై 1) వడ్డీ మొత్తం మీ ఖాతాలో జమ అవుతుంది.

# రూపాయి.. ఈ ఏడాది ఎందాకా?

## క్షీణిస్తే రూ.93కు.. పుంజుకుంటే రూ.87.50కు - అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందంతోనే దిశానిర్దేశం

భారత్‌పై అమెరికా భారీగా విధించిన సుంకాల ప్రభావంతో 2025లో డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ సుమారు 5% పతనమైంది. గత మూడేళ్లలోనే దేశీయ కరెన్సీకి ఇదే అత్యధిక క్షీణత. ఆసియాలో పేలవ ప్రదర్శన కనబరచిన దేశాల కరెన్సీల్లో ఒకటిగానూ రూపాయి నిలిచింది. డిసెంబరులో రూ.91.0775 వద్ద కొత్త జీవనకాల కనిష్ఠాన్ని కూడా తాకింది. భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం సాధ్యమైనంత త్వరగా కుదరకపోతే.. రూపాయి బలహీనతలు ఇక్కడితో ఆగకపోవచ్చని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**ఆర్‌బీఐ జోక్యం మాటేమిటి?**

అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి నెలకొన్న తరుణంలో.. రూపాయి కదలికల విషయంలో ఆర్‌బీఐ జోక్యం ఎలా ఉండొచ్చన్నదే కీలకం కానుంది. గతేడాది రూపాయి విషయంలో జోక్యం చేసుకునేందుకు సమర్థ వ్యూహాలను ఆర్‌బీఐ అనుసరించలేదనే అభిప్రాయం ఉంది. అయితే ఆర్‌బీఐ వద్ద విదేశీ మారకపు నిల్వలు భారీగా తగ్గడం, డాలరుకు అధిక గిరాకీ నేపథ్యంలో ఒకవేళ అమెరికా అధిక సుంకాలు కొనసాగితే రూపాయి విలువను ఆర్‌బీఐ మరింత పడనిచ్చే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

**ఒప్పందం కుదిరినా..**

అమెరికాతో భారత్‌కు వాణిజ్య ఒప్పందం కుదిరినప్పటికీ.. రూపాయి మారకపు విలువ పెరిగే విషయంలో మరీ అంత సానుకూల అంచనాతో లేమని కొందరు విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే.. ఒప్పందం అనంతరం ఒకవేళ రూపాయి పుంజుకున్నా, విదేశీ మారకపు నిల్వలను పెంచుకునే ఉద్దేశంతో డాలర్లను కొనేందుకే ఆర్‌బీఐ ప్రాధాన్యం ఇస్తుందని చెబుతున్నారు. ఈ కారణం వల్ల రూపాయి విలువ పుంజుకోవడం పరిమితంగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**2026లో ఎలా ఉండొచ్చు..**

ప్రస్తుత సంవత్సరంలో రూపాయి కదలికలకు ప్రధానంగా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన పరిణామాలే దిశానిర్దేశం చేయనున్నాయి. ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదరకుంటే.. 2026లో డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 89-93 శ్రేణిలో చలించవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఒప్పందం కుదిరితే 87.50-88కు పుంజుకునే అవకాశం ఉంటుందంటున్నారు. వాణిజ్య ఒప్పందం కుదిరినా.. భారత వస్తువులపై సుంకాలను 15-20 శాతానికి అమెరికా తగ్గించినప్పుడే సానుకూల పరిణామంగా చూడాలని అభిప్రాయపడుతున్నారు.



# కార్యకర్తలకు అండగా ఉంటా

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, జనవరి 4 (నినాదం ) : నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మ రెడ్డి సమక్షం లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మ రెడ్డి మాట్లాడుతూ రెండు పర్యాయాలు విజయవంతంగా ప్రజల మన్ననలు, కార్యకర్తల మద్దతు తో ఎంతగానో సేవలు అందించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు. డివిజన్ ప్రజలు ఎలాంటి పనులు ఉన్నా వారికి నేను ఎల్లపుడు అందుబాటులో ఉంటా అని లక్ష్మ రెడ్డి అన్నారు. పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లో గల కొన్ని ఏరియాలు శక్తి సాయి నగర్ డివిజన్ లో కలుపడం, రెండు భాగాలు అవ్వటం పట్ల ఎలాంటి ఇబ్బంది లేదని కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో అండగా ఉంటానని అన్నారు. డివిజన్ లో పార్టీ ని సంస్థాగతంగా బలపరుచుకోవాలని, ఇతర పార్టీల విమర్శల ను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్ర చాప్టర్ ఆరంభం




ఆల్వాల్, జనవరి4 (నినాదం) : గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ జి విబిఎల్ ఆధ్వర్యంలో మంత్ర చాప్టర్‌ను ఆల్వాల్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జీవీబీఎల్ వ్యవస్థాపకులు ఉ సీఈఓ రాజశేఖర్ మాంచి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టైటిల్ కౌన్సిల్ అధ్యక్షుల జిల్లా ప్రసాద్‌తో పాటు కౌన్సిల్ సభ్యులు రవి కొండూరి, తరుణ్ చింత, పెద్ది నవీన్ పాల్గొన్నారు. లాంచ్ అంబాసిడర్ లింగ కృష్ణ మూర్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంత్రా చాప్టర్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్ ఇల్లెందుల మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన వ్యాపార నెట్‌వర్కింగ్ ద్వారా సభ్యుల వ్యాపార వృద్ధే లక్ష్యమని తెలిపారు. ఇతర చాప్టర్ హెడ్‌లు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు చర్యలు

### కొలన్ హన్మంత్ రెడ్డి




కుత్బుల్లాపూర్, జనవరి 4 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 274 డివిజన్ బాచుపల్లి కాకతీయ నగర్ కల్చరల్ అసోసియేషన్ వాసులు అభివృద్ధి అంశాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ, తాగు నీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు లేవని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన హన్మంత్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీ ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బొంపల్లి విజయ్, వైస్ ప్రెసిడెంట్ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్ ముప్పా, ట్రెజరర్ దశరథం బండి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధిరాల సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, ఆలేటి శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పేదోడి స్వంత ఇంటి కల నిజం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం

### దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట(దుబ్బాక)నినాదం: తొగుట మండలంలోని జెప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబమైన కమ్మరి అనంతుల లక్ష్మి నాగభూషణం ఇందిరమ్మ నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేసి మిఠాయిలు పంచారు. ఎల్లారెడ్డిపేట గ్రామ ఉపసర్పంచ్ మహ్మద్ గౌస్ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన లింగాల స్వామి 25000 రూపాయల కన్వల్ గ్రామానికి చెందిన బత్తుల యాదయ్యకు 60,000 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం ఆయన మాట్లాడుతూ పల్లెలో నిరుపేదల స్వంత ఇంటి కల నిజం చేయడంలో నాడు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం దూసుకుపోతుంది అన్నారు. మరి ముందు జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు ఎవరికి అవకాశం ఇచ్చిన పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా పని చేసి ప్రజలలోకి మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్ళి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలుపు దిశగా పని చేయాలి అన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), సర్వాయిల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్యయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరి సర్పంచులు, సర్పంచ్ కనకయ్య, చిక్కుడు మస్తి కాంతి స్వామి, గౌడగు ఉమ్మయ్య నర్సింలు, రాంపురం రమేష్, ఉపసర్పంచ్ నూనె శ్యామల, వార్డ్ సభ్యులు బట్టికారు స్వామిగౌడ్, లావణ్య, బాలరాజు, రామవ్వ, పద్మ, సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి, భూపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వంటా సత్యయ్య, ఆత్మకూరు రాజు, భూపాల్ రెడ్డి, రవి, కొండల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ లు బ్రహ్మానందం రెడ్డి, ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి

### కద్లాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్
### మాన్విత లేడీస్ కార్నర్ ప్రారంభోత్సవంలో
### ముఖ్య అతిథిగా పాల్గొన్న కద్లాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



మహేశ్వరం జనవరి 4 (నినాదం) : కద్లాల్ మండల గానుగుమర్ల తండా గ్రామపంచాయతీ కి చెందిన శ్రీను మమత కద్లాల్ మండల కేంద్రంలో మన్విత లేడీస్ కార్నర్ షాప్ ఓపెనింగ్ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా కద్లాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఎదగడం ఎంతో గొప్ప విషయమని అలా స్వయంకృషితో ఎదగాలని దృఢ నిశ్చయంతో శ్రీను మమత మాన్విత లేడీస్ కార్నర్ పెట్టడం జరిగిందని ఈరోజు మన్విత లేడీస్ కార్నర్ షాప్ ఓపెనింగ్ చేయడం జరిగిందని వారు మంచి లాభాలతో ముందుకు వెళ్లాలని వారు అన్నారు. శ్రీను మమత దంపతులను దశరథ్ నాయక్ శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్ ప్రియా రమేష్ నాయక్ శ్రీను నాయక్ నాయకులు బాబా కుట్యా సక్రు హరి గోపి జగన్ రమేష్ పవన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేసిన కొలను హనుమంత రెడ్డి




కుత్బుల్లాపూర్, జనవరి 4 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 292వ డివిజన్ సుభాష్ నగర్‌లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ద్వారంపూడి నాగిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్‌లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం వల్ల గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో వర్షపు నీటితో లోతట్టు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించా లనే లక్ష్యంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ పనులు పూర్తయిన తర్వాత డ్రైనేజ్ సమస్యలు, వర్షపు నీరు నిలిచిపోయే పరిస్థితులు గణనీ యంగా తగ్గి, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, అధికారులు, కాంట్రాక్టర్లు నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేసేలా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, ద్వారంపూడి నాగిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హన్మంత్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ చేరికలు స్థానికంగా కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాయి. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ద్వారం పూడి నాగి రెడ్డి, మహిళా ప్రెసిడెంట్ తులసి, అర్చన, భాస్కర్ రెడ్డి, హరికిరణ్, కరణ్ రాజు, చారి, చందు, రాహుల్, బాలాజీ, జగదీష్, కొమరయ్య, ఆటో రవి, సతీష్, మౌలాలి, శ్రీనివాస్, కృష్ణ, శంకర్, వినోద్, అశ్విన్, తదితరులు పాల్గొన్నారు.

## సానెం రాజుగౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ బొంతు రాంమోహన్



కాప్రా, జనవరి4 (నినాదం) : కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సానెం రాజు గౌడ్ పుట్టినరోజు సందర్భంగా శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామో హన్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన

## ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు



జవహర్‌నగర్, జనవరి4 (నినాదం): మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి మేడ్చల్ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాజాగా ఏర్పడిన డివిజన్ల విభజన పై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా జిట్టా మాట్లాడుతూ జవహర్ నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే మల్లారెడ్డి చేసిన కృషి మరువలేనిదని జవహర్ నగర్ సర్కిల్ ముఖ్యంగా అభివృద్ధికి రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి జిల్లాలోనే ఆదర్శ ఎమ్మెల్యేగా మన్ననలు పొందారన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని మల్లారెడ్డికి అందజేశారు.

### సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డికి శుభాకాంక్షలు

## తెలిపిన కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, జనవరి 4 (నినాదం) : సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎమ్. రమేష్ రెడ్డి ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువా కప్పి ఫ్లవర్ బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

### నేరేడ్మెట్ మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ
### రాష్ట్ర అధ్యక్షులు పుట్ట పురుషోత్తం రావు పిలుపు




ఏఎస్‌రావు నగర్, జనవరి 4 (నినాదం): మున్నూరు కాపులు ఐక్యతతో ఉండి, అన్ని రంగాల్లో రాణించాలని కలిసికట్టుగా పనిచేస్తేనే సంఘ అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు సర్దార్ పుట్ట పురుషోత్తం రావు అన్నారు. నేరేడ్మెట్ మున్నూరు కాపు అధ్యక్షులు సింగం మధుసూదన్ పటేల్, ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడు బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఐక్యతతో పనిచేస్తేనే సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా సంఘం మరింత ఎదుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్ పాల్గొని సంఘం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు, మాజీ ములుగు జిల్లా సింగం సత్యయ్య పటేల్ మాట్లాడుతూ, సంఘ అభివృద్ధికి ఐక్యతే కీలకమని అన్నారు. యువత సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగం రాజు పటేల్, సింగం నరసింహ పటేల్, తోట అంజయ్య, అప్పల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శి కోల నాగేష్, వెంకటేష్, సింగం రాజు పటేల్, తోట రాములు పటేల్, శ్రీనివాస్ పటేల్, కనకరాజు పటేల్, శ్రీపాల్ పటేల్, బాల్లయ్య పటేల్, శ్రీకాంత్ పటేల్, కనకయ్య పటేల్, వెంకటేష్ పటేల్, సురేష్ పటేల్, పంద పటేల్, సుధాకర్ పటేల్, మురళి పటేల్, ఉపేందర్ పటేల్, కరుణాకర్ పటేల్, సిదయ్య పటేల్, స్వామి పటేల్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు హాజరై క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# శంబీపూర్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువజన విభాగం అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు



కుత్బుల్లాపూర్, జనవరి4 (నినాదం) : మేడ్చల్‌ఉమల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, జీహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా శంభీపూర్ రాజు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవ ర్గంలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, యువతకు ప్రోత్సా హం, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నా రు. పార్టీ శ్రేణులు ఐక్యతతో పని చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శంభీపూర్ రాజు నాయకత్వానికి అభినందనలు తెలిపారు.

## శంషాబాద్ రజక సంఘం నూతనఅధ్యక్షుడిగా మల్కాజ్గిరి రాజశేఖర్



రాజేంద్రనగర్ జనవరి4 (నినాదం) : శంషాబాద్ రజక సంఘం నూతన కమిటీ అధ్యక్షుల గా మల్కాజ్గిరి రాజశేఖర్ ఉపాధ్యక్షులుగా రాపోలు మల్లేష్ మేనేపల్లి సాయికుమార్ లను నూతనంగా ఎన్నుకు న్నారు. శంషాబాద్ మండల పరిధిలో ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయిల్ కుమార్, మాజీ అధ్యక్షుడు అనిల్ కుమార్ హాజరై నూతన, రజక సంఘం అధ్యక్షని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా సంఘ ఐక్యత, రజకుల సంక్షేమం కోసం నూతన కమిటీ సమిష్టిగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఎన్నికైన నూతన కమిటీలో అధ్యక్షుడిగా మల్కాజ్గిరి రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా రాపోలు మల్లేష్, సాయికుమార్, జనరల్ సెక్రటరీగా సిహెచ్. నర్సింగ్, ట్రెజరర్‌గా చామినేటి కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా మల్కాజ్గిరి తేజలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు రమేష్, తీగల రమేష్, మల్కాజ్గిరి రాజు, రాపోలు రాజు (బొట్టు), ప్రభాకర్, మల్కాజ్గిరి అశోక్, రాపోలు తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే సంఘ సభ్యులు శ్రీను, రవికుమార్, నాగేశ్వరరావు, క్రాంతి, నాగరాజు, సిద్దు, శివకుమార్, వినోద్, రాముక్క, లోకేష్, పాండు, రాజేష్, మహేష్, నాగరాజు, నవీన్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు.. పేదవాడి ఇంటి కల

### బండ్లగూడ జాగీర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి



రాజేంద్రనగర్, జనవరి 4 ( నినాదం ) : ఇందిరమ్మ ఇల్లు.. పేదింటి కల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే నెరవేరుతుందని రాజేంద్రనగర్, మున్సిపల్ కార్పొరేషన్ బండ్ల గూడ జాగీర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని హైదర్ షాకోట్ విలేజ్ పెరస్మాన్ కుటుంబ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఇచ్చిన మాట నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, ఏ బ్లాక్ అధ్యక్షుడు నవీన్, హిమాయత్ సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, బోగుల శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, కొరివి గణేష్, మాజీ కార్పొరేటర్ రాము, ఎస్ శంకర్, కుమ్మరి వేణు, శాంతినగర్ వార్డు సభ్యుడు శ్రీనివాస్ ముదిరాజ్, లక్ష్మణ్, బాల కుమార్ యాదవ్, రాంప్రసాద్, ఎన్నే కుమార్, కట్ట విష్ణు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లికి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ



అల్వాల్, జనవరి 4(నినాదం) : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మైనంపల్లి నివాసానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మ కాంత్ రెడ్డి, భవిత, గాయత్రి, సూర్య కిరణ్, శ్రీరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## జేపీ దర్గా వద్ద భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



మహేశ్వరం, జనవరి4 (నినాదం): షాద్‌నగర్ మండలం లోని ప్రసిద్ధ జేపీ దర్గాను భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజలందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నారు. దూదు చౌహాన్ మాట్లాడుతూ దేశంలో మతసామరస్యం, సామాజిక ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని, పరస్పర గౌరవం, ప్రేమతోనే సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. భగవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రేమా జవహర్లాల్, ఉప సర్పంచ్ హిరాసింగ్‌తో పాటు శ్రీను, తులసి రామ్, సాయి చవాన్, రమేష్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. దర్గాలో జరిగిన ఈ దర్శనం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్**



**కరీంనగర్, జనవరి 4(నినాదం):** సంక్రాంతి పండుగ ముగ్గుల పండుగగా పిలుస్తారని, సాంప్రదాయక కళారూపా లను ముగ్గు లుగా పిలుస్తారని తద్వారా ఇంటికి సంపదను - శ్రేయస్సును తెస్తుం దని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక 45 డివిజన్లో గల ఒక ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి రంగవల్లి కల పోటీల ముగింపు సమావేశానికి, బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, శ్రేయ స్సును తెస్తుందని దుష్ట శక్తులను నివారి స్తుందని చెప్పారు. అదేవిధంగా అద్భు త మైన ముగ్గులు వేసినటువంటి మహిళల కు శుభాకాం క్షలు తెలియజేశారు. సమా జ హితమైన కార్యక్రమాలు చేస్తున్న అజీమ్ ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని చైతన్యవంతమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిం చారు.అబశ్రీశ్రీ. విశి ష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త సింగమరాజు మాట్లాడుతూ, ముగ్గులు సంక్రాంతి పండుగకు గొప్ప సూచికని, ముగ్గుల ద్వారా పండుగ శోభ వెల్లివిరు స్తుందని, గృహాలకు శోభ వస్తుందని చెప్పారుఅబశ్రీశ్రీ. మహిళలకు ప్రత్యేకమైన టువంటి పండగ సంక్రాంతి పండుగ అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు సంస్కృతి సంప్రదాయా లను పరిరక్షిస్తూ సమాజ హితమైన కార్యక్రమాలకు చేయూతనివ్వాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో సంచలనాత్మక విజయాలను సాధిస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. కరీంనగర్ సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి మాట్లాడుతూ, పల్లె సంస్కృతికి అద్దం పట్టేలా సంక్రాంతి పండుగను నిర్వహించు కోవా లనీ ప్రేమ ఆప్యాయతలతో కుటుంబ సభ్యులతో సమ యాన్ని గడిపి సంక్రాంతి యొక్క వైభవాన్ని తెలుసుకో వాల్సినటువంటి అవసరం ఎంతగానో ఉందని గుర్తు చేశారు. చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన అజీమ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి , మహిళా కాంగ్రెస్ నాయకురాలు గందె కల్పన, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**కరీంనగర్, జనవరి 4(నినాదం):** పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రేకుర్తి డివిజన్ లో అంబేద్కర్ చౌరస్తా నుండి సమ్మక్క కు వెళ్లే రోడ్డు 15 లక్షలతో 200 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. అనంతరం హుస్సేనీ పుర లో 33 వ డివిజన్, 32 డివిజన్ కొంత భాగం మెయిన్ రోడ్డు వరకు 15 లక్షలతో 200 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణం కొరకు మరో 5 లక్షలతో ఇరువైపుల మురుగు కాలువ నిర్మాణా నికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం నిరంతర ప్రక్రియ అని గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అంతర్గత రోడ్లను అభి వృద్ధి చేయకుండా గాలికి వదిలేశారని స్థానిక నాయకుల ప్రజల కోరిక మేరకు సుడా నిధులు మరియు ఇతర నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. డిఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్, అజ్మల్ కాంగ్రెస్ నాయకులు రహ్మత్ హుస్సేన్, ఎండి తాజ్ ఆయా డివిజన్ల స్థానిక నాయకులు జక్కుల నాగరా ణి మల్లేశ గౌడ్,ఎండి చాంద్,అస్తాపురం రమేష్, పాల్గొన్నారు.



# సత్యం ఎప్పుడు రాజకీయాల నుంచి తప్పుకుంటావ్

**కొండగట్టుకు పవన్ కళ్యాణ్ నిధుల మంజూరును స్వాగతిస్తున్నాం**

**కాంగ్రెస్‌తో అభివృద్ధి ఏం జరగలేదు**

**ఎమ్మెల్యే సత్యంపై ఫైర్ ఐన మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్**



**కరీంనగర్, జనవరి 4(నినాదం):** నీ సవాలును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గా రాజీనామా చేసి కొండగట్టు పై జంక్షన్ వద్ద చర్చకు రాగలవు. డేటు సమయం చెప్పు.. మా నాయ కులతో కలసి వస్తా, అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఒక హెటల్ లో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మీడియా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా మాట్లాడు తూ, కొండగట్టు ఆంజనేయ స్వా మి దేవాల యానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిధులు మంజూరు చేయడం శుభ పరిణామమని అన్నారు. పవన్ కళ్యాణ్ కుటుంబానికి ఆంజనేయ స్వామి..కుటుంబ దైవమని, అటు వంటి పవిత్ర దేవాలయానికి నిధు లు మంజూరు చేయడం భక్తులం దరికీ ఆనందాన్ని కలిగించే అంశ మని పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరుతో తెలంగాణ ప్రభుత్వం లో కూడా చలనం వచ్చిందని వ్యా ఖ్యానించారు. కొండగట్టు అభివృద్ధి విషయంలో అబద్ధాలతో ప్రజలను మభ్య పెడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై తీవ్ర విమర్శలు గుప్పిం చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొండగట్టు దేవాలయానికి ఒక్క రూపాయి నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చేసిన వ్యా ఖ్యకు మేడిపల్లి సత్యం కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. శాసనమండలి సాక్షిగా గత ప్రభు త్వం 100 కోట్లు నిధులు కేటా యించిందని మంత్రి కొండా సురేఖ చెప్పింది. మీ ప్రభుత్వ మంత్రి చెప్పింది నిజమా... అబద్ధ మా,దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలని సవాలు విసిరారు. బిఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో జరిగిన అభివృద్ధిని తన ఖాతాలో వేసుకుంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అనవ సరమైన, అర్థంలేని మాట లు మానేసి ప్రజల అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యేకు సూచిం చారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా తను ఉన్న సమయంలో ఎంత అభివృద్ధి చేశా రో ఎన్నో కోట్ల రూపాయల నిధు లు మంజూరు చేసి.. కొండగట్టుకు చేసిన అభివృద్ధిని.. గణాంకా లతో పాటు అభివృద్ధి చేసిన చిత్రపటా లతో సహా మీడియా ద్వారా ప్రజల కు వివరిం చారు. 1.25 కోట్ల రూపాయలు వెచ్చించి కొత్త కోనేరు నిర్మాణం. రెండున్నర కోట్ల రూపా యలతో మెట్ల దారి సుందరీకరణ. యాభై లక్షల రూపాయ లతో రామ స్తుప నిర్మాణం..రెండున్నర కోట్ల రూపాయలతో ..దీక్ష విరమణ మండపం..50 లక్షల రూపాయ లతో కళ్యాణ కట్ట ముందు సిసి ఫ్లోరింగ్..30 లక్షలతో గుడి ముం దు భాగంలో చదును..కొత్తగా ఈ వో కార్యాలయ నిర్మాణం.. రూ. 2.55 కోట్లు.దేవాలయం పక్కన భక్తులకు షెడ్డు నిర్మాణం..50 లక్షల రూపాయలు..శాశ్వత మంచి నీటి పరిష్కారం కై ఎస్ వి సి పరిధిలోని రామప్ప నుండి ప్రత్యేక పైప్ లైన్ గుట్ట కింద సంపు నుండి పైకి పైప్ లైన్, రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు..రూ.7 కోట్ల రూపా యలు గుట్ట కింద షాపింగ్ కాంప్లె క్స్ నిర్మాణం..రూ. కోటి.. బేతాళ ఆలయం వద్ద ఫ్లోరింగ్ రూ..20 లక్షలు..రూపాయలు. 15 లక్షలతో భక్తుల క్యూ లైన్...వరద కాలువ నుండి సంతలొల్లలో దిగి పంపు హౌస్ ఏర్పాటు నీటి పంపింగ్.. రూ.13.50 కోట్ల ఇలావందల కోట్ల రూపాయలు వెచ్చించి కొండ గట్టు అభివృద్ధిచేశామని .. ఇవన్నీ కళ్ళకు కనపడటం లేద అన్నారు.

# లూయిస్ బ్రెయిలీ ఆశయాలకు అండగా ఉంటాం

**అందుల అక్షర ప్రదాతకు ఘన నివాళి**

**ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్, జనవరి 4(నినాదం):** వికలాంగుల కాలనీలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందులకు అక్షర ప్రదాత, అందుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ బ్రెయిలీ లిపి ద్వారా వేలాది మందికి విద్య, ఉపాధి అవకాశాలు కల్పించి, అనేక మంది అందుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడని కొనియాడారు.లూయిస్ బ్రెయిలీ జీవితం మనకు ఇచ్చిన సందేశం వికలాంగత అడ్డంకి కాదు నిర్లక్ష్యమే అడ్డంకి అని పేర్కొంటూ, ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా ఉద్యోగ సంఘాలు ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తాయని స్పష్టం చేశారు. అంద ఉద్యోగులకు ట్రాన్సర్లలో మినహాయిం పులు ఇచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అలాగే పదోన్నతులు, డిపార్ట్మెంటల్ టెస్టుల్లో మినహాయింపులు కల్పించే దిశగా నిరంతరం పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగా ణ ఎన్జీవో సంఘం అంద ఉద్యోగులకు రెండు కనుల్లా నిలిచి, ఏ అవసరం వచ్చినా తోడుఉనీడగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ సమాఖ్య సలహాదా రు కె. నర్సయ్య మార్గదర్శకత్వంలో, విజువల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గురు ప్రసాద్ ఆధ్వ ర్యంలో నిర్వహించబడింది.జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ అర్వీందర్ సింగ్, సర్వే ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, నేషనల్ బ్లైండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ సురేష్ తదితరులు పాల్గొని లూయిస్ బ్రెయిలీ ఆశయాలను కొనసాగించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.

## బాధిత కుటుంబానికి వారాహి ఫౌండేషన్ బియ్యం వితరణ

**ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు వారి కుటుంబాన్ని ఆదుకోవాలి**

**ఫౌండేషన్ చైర్మన్ కుడికాల భాస్కర్, డైరెక్టర్ చిలుక మారి శ్రీనివాస్ విజ్ఞప్తి**



**జమ్మికుంట, జనవరి 4 (నినాదం):** హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో అందేశ రమేష్ - భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు అభిరామ్ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ గత 3 రోజుల క్రితం చనిపోగా వారి కుటుంబాన్ని వారాహి ఫౌండేషన్ డైరెక్టర్ చిలుక మారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్,డైరెక్టర్లు పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ చేయడం జరిగింది.ఈ అనంతరం వారు మాట్లాడుతూ... నిరుపేద కుటుం బానికి చెందిన అందేశ రమేష్ - భాగ్యలక్ష్మి నిరుపేద కుటుంబం అని,ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని,అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులు వారికి అండగా నిలిచి ఆర్థికంగా సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారాహి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కుడికాల భాస్కర్,వారాహి ఫౌండేషన్ డైరెక్టర్ చిలుకమారి శ్రీనివాస్, వారాహి ఫౌండేషన్ డైరెక్టర్ జినుకల లక్ష్మణరావు పటేల్, ఇప్పకాయల సాగర్,మమునూరి ప్రవీణ్,తుని సమ్మయ్య,కొత్తూరి జీవన్,మాడుగుల సురేష్, సంఘాల రాజు,మైస కొమురయ్యా,ఎడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వికేఎస్పీ ప్రమాణ స్వీకారం మహోత్సవం

**-అధ్యక్షుడిగా గుండా రాజేంద్రప్రసాద్**



**జమ్మికుంట, జనవరి 4 (నినాదం) :** జమ్మికుంట వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వికేఎస్పి జమ్మికుంట క్లబ్ కు 2026 సంవత్సరానికి అధ్యక్షులుగా గుండా రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి చందా సంతోష్, కోశాధికారి చిదురాల పూర్ణచందర్, ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగాలుగా సిరిపురం రాజేష్, గవర్నర్ పుల్లూరి బాలమోహన్, ఎల్లంకి ప్రదీప్,లతోపాటు వైస్ గవర్నర్ తంగళ్ళపల్లి రాజభాస్కర్, రీజియన్ చైర్ పర్సన్ రామిడి శ్రీనివాస్, జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్, వాసవి క్లబ్ అధికారులు కె వెంకటేశ్వర్లు, గంప సురేందర్, అయిత సుధాకర్, సుద్దాల శ్రీనివాస్, యాంసాని రమేష్ బాబు, బళ్ళు రమేష్, పుట్టూరి రమేష్, అయిత రమాదేవి, రావికంటి నీలకంఠం, గుండా కేదారి, అయిత స్వాతి, గార్లతోపాటు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వికేఎస్పి క్లబ్ సేవలను అందరికీ అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## నిఖార్సైన జర్నలిజానికి నినాదం పత్రిక దిక్సూచి

**-2026 క్యాలెండర్ ఆవిష్కరించిన జీవన్ రెడ్డి**



**జగిత్యాల ప్రతినిధి జనవరి 4 నినాదం:** నిఖార్సైన జర్నలిజానికి నినాదం దినపత్రిక దిక్సూచి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు ఆదివారం ఇందిరాభవన్లో నినాదం దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ న ఆవిష్కరించారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిలా పని చేయాలని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని చూడగొనే విధంగా పత్రికలు బాధ్యతాయుతంగా వ్యవహరించడంతో సమాజంలో సామాన్యుడికి న్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల నినాదం ప్రతినిధి జక్కుల రవీందర్రావు నినాదం ఫోటోగ్రాఫర్ కడార్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సమావేశం

**యువతే బహుజన రాజ్య సాధనకు పునాది**

**బీఎస్పీ నేతల స్పష్టీకరణ**



**జమ్మికుంట, జనవరి 4 (నినాదం):** హైదరాబాద్ నగరంలోని బహు జన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాల యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ అధ్యక్షతన బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సమా వేశం అత్యంత ఘనంగా జరిగిం ది. ఈ సమావేశానికి రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి పార్టీ ముఖ్య నేతలు, జిల్లా అధ్యక్షులు, ఇంచా ర్జీలు, రాష్ట్ర కార్యద ర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశానికి ప్రాధాన్యత ను చాటారు. తెలంగా ణలో బీ ఎస్పీ పార్టీని మరింత బలో పేతం చేయడం, బహుజన వర్గాల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రానున్న రాజకీయ పరిస్థితులను ఎదుర్కొనే విధానాలపై ఈ సమా వేశంలో సుదీర్ఘంగా చర్చ జరి గింది. ముఖ్యంగా యువతను పార్టీ వైపు ఆకర్షించడం, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బహు జన ఉద్యమాన్ని విస్తరించడంపై నేతలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో హుజురాబాద్ అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన పల్లె ప్రశాంత్ గారిని సెంట్రల్ కోఆర్డినే టర్లు అతార్ సింగ్ మరియు సురేష్ ఆర్యలను పార్టీ నేతలు ప్రత్యేకంగా సన్మానించారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ, బహుజన ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ల డంలో కీలక పాత్ర పోషిస్తున్నం దుకు గాను ఈ సన్మానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం కర తాళ ధ్వనులతో మార్మోగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ, సెంట్రల్ కోఆర్డినేటర్ అతార్ సింగ్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే బాధ్యత యువత భుజాల పైనే ఉందని స్పష్టంగా తెలిపారు. తెలంగాణలో బహుజన రాజ్య సాధన యువత వల్లనే సాధ్యమవు తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బీఎస్పీ సిద్ధాంతాలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచ నలు గ్రామగ్రా మానికి చేరాలంటే యువత ముందుండి పనిచే యాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా బీఎస్పీ అధినేత్రి బెహన్ జీ మాయావతి పిలుపునం దుకొని నిర్వహించిన జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమం గురించి ఆయ న ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రానికి పార్టీ నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో పూర్తి చేసిన వ్యక్తి కేవలం యువకుడైన పల్లె ప్రశాంత్ మాత్ర మేనని ఆయన వెల్లడించారు. పార్టీ పట్ల పల్లె ప్రశాంత్ చూపిన అంకితభావం, నిబద్ధత, కష్టపడి పని చేసే తత్వం ప్రతి కార్యకర్తకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నా రు. ఇలాంటి యువ నాయకులను పార్టీ అధినా యకత్వం తప్పకుండా గుర్తించి ప్రోత్సహిస్తుం దని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ ఆర్య మాట్లాడు తూ బీఎస్పీ పార్టీకి జనకళ్యాణ్ దివాస్ అత్యంత కీలకమైన కార్యక్ర మమని తెలిపారు.దీంతో బహు జనుల సమస్యలను నేరుగా ప్రజ ల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను విస్తృ తంగా ప్రచా రం చేయవచ్చని అన్నారు. జనక ళ్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని విజ యవంతంగా పూర్తి చేసిన పల్లె ప్రశాంత్‌కు ప్రత్యేక అభినం దనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిం త ఉత్సాహంతో పనిచేయాలని ఆకాంక్షించారు. బీ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ మాట్లాడు తూ బీఎస్పీని బలపరచడంలో యు వత కీలక పాత్రపోషిం చబోతుం దని ధీమా వ్యక్తం చేశారు. యు వత ముందుకు వచ్చి బాధ్యతలు తీసుకుంటేనే బహుజనుల రాజ్యం సాధ్యమవుతుందని అన్నారు. ఈ క్రమంలో పల్లె ప్రశాంత్ యువ తకు ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొంటూ, పార్టీ కోసం నిస్వా ర్థంగా పని చేసే ప్రతి కార్యకర్తను పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు.ఈ సమావేశంలో పల్లె ప్రశాంత్‌ను అభినందించిన వారి లో తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్లు బాలయ్య, దయానందరావు, నిషా ని రామచంద్రం, చంద్రశేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, తెలంగాణలోని పలు జిల్లాల ఇంచార్జీలు, జిల్లా అధ్యక్షులు తదితరులు ఉన్నారు.మొత్తంగా ఈ సమావేశం బీఎస్పీ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, తెలంగా ణలో బహుజన ఉద్యమాన్ని మరిం త బలంగా ముందుకు తీసుకెళ్లే దిశగా కీలకంగా నిలిచిందని నేత లు అభిప్రాయపడ్డారు.

## అట్టహాసంగా వాసవీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**అధ్యక్షుడిగా గుడివాడ వెంకట సతీష్ ఎన్నిక**

**క్లబ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం**

**అధ్యక్ష కార్యదర్శులు**



**జమ్మికుంట, జనవరి 4 (నినాదం):** వాసవి క్లబ్ జమ్మికుంట2026 వ సంవ త్సరానికి గాను ఆదివారం రోజున సువర్ణ ఫంక్షన్ హాల్లో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుడివాడ వెంక ట సతీష్ ప్రధాన కార్యదర్శి రేణికుం ట రాజు ఆర్థిక కార్యదర్శి అయితు శ్రీని వాస్ లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందుల కిషోర్ రీజన్ ఇంచార్జ్ పవిత్ర శ్రీనివాస్ గవర్నర్ బాలమోహన్ వైస్ గవర్నర్ తంగళ్ళపల్లి రాజ భాస్కర్ హాజరై నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చే యించి బాధ్యతలను అప్పగించారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, వాసవి మాత ఆశీస్సులతో వాసవి క్లబ్ కుటుంబ సభ్యుల సహకా రంతో క్లబ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ క్లబ్బును ముందుకు తీసుకెళ్తా మని తెలిపారు. క్యాబినెట్ ట్రెజరర్ కుం కుమట్టి వెంకటేశ్వర్లు ఐపిసి గంప సురేం దర్ ఆర్ సి రామిడి శ్రీనివాస్ జిల్లా బా ధ్యులు ఆకినపల్లి శ్రీనివాస్ అయిత సుధా కర్ గందెప్రవీణ్ కుమార్ రావి కం టి మధు రావికంటి నీల కంఠం వ్యాం సా ని రమేష్ సుద్దాల శ్రీని వాసు లంకల ప ల్లి శరత్ జెడ్సి అయితు రమేష్ అఖి లాం డం వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## 'పారమిత' విజ్ కిడ్ కాంటెస్ట్‌కి విశేష స్పందన



**కరీంనగర్, జనవరి 4(నినాదం):** స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విజ్ కిడ్ కాంటెస్ట్‌కి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కాంటెస్ట్ ని 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న పారమితేతర విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 3500 కి పైగా విద్యార్థులు ఈ పరీక్ష ని రాసారు. ఈ విజ్ కిడ్ కాంటెస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము పిల్లలను మ్యాథ్స్, సైన్స్ విభాగాలలో ప్రోత్సాహించడానికి, వారిలోని ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడుతుంది.ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతీ తరగతి నుండి పదిమంది విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు మరియు జ్ఞాపికలు అందజేయబడుతాయి. అన్ని తరగతులకు కలిపి మొత్తం నగదు పురస్కారం 4 లక్షల రూపాయలను అందజేస్తామని పారమిత పాఠశాలల చైర్మన్ డాప ఇ.ప్రసాదరావు తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ మాట్లాడుతూ, విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని, నేర్చుకోవాలనే ఆసక్తిని మరియు ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఈ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, పాల్గొన్నారు.

## మున్సిపల్ బరిలో మాచర్ల రాజు

**29వ వార్డు నుండి పోటీకి సిద్ధం**

**ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా**

**ప్రజలు ఆశీర్వదిస్తే కౌన్సిలర్‌గా సేవలు అందిస్తా**



**జమ్మికుంట, జనవరి 4 (ని నాదం) :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మున్సి పల్ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటన విడుదల చేయడంతో ఆశావాహులు యువకులు ఈ సారి భారీ ఎత్తున బరిలో దిగ డానికి రంగం సిద్ధం చేసుకుం టున్నారు. అందులో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని 29వ వార్డు నుండి బిసి బిడ్డ మాచర్ల రాజు గౌడ్ కౌన్సిలర్ గా పోటీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటు న్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో 29 వ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉంటానని ప్రజల ఆశీర్వాదం తో గెలిచి నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని తెలిపారు. 29వ వార్డు ప్రజల ఆశీర్వాదం తనపై ఉందని వారి ప్రోత్బలంతోనే బరిలో నిల్చుంటున్నానని వారికి సేవ చేసే అదృష్టం నాకు కలిగించాలని రాజు వారిని కోరారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలవారు టికెట్ ఇస్తే పార్టీ గుర్తుపై పోటీ చేస్తానని లేకపోతే ఇండిపెండెంట్ గా అయినా బరిలో ఉంటానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా విజయం సాధిస్తానని నమ్మకం తనకు ఉందని 29వ వార్డులో ఎక్కువ మంది బీసీలు ఉన్నారని వారికి తోడు ఓసీల నుంచి నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారని వారి అండతో నాకు గెలుపు సులభతరం అవుతుందని రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. నిజాయితీతో కూడిన పరిపాలన అందిస్తానని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వారి కష్టసుఖాల్లో అండగా ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. క్రికెట్ ప్లేయర్ గా జమ్మికుంట పట్టణ ప్రజలకు యువతకు సుపరిచితుడైన మాచర్ల రాజు పై 29వ వార్డు ప్రజలు ఒక అవకాశం ఇద్దామనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

## రెండవ డివిజన్ ఓటరు జాబితాను సరి చేయాలి

**కరీంనగర్, జనవరి 4(నినాదం):** కరీంనగర్ నగరపాలక సంస్థ 2వ డివిజన్ ఓటరు జాబితాకు సంబంధించి అనేక పొరపాట్లు , తప్పిదాలు జరిగాయని , వెంటనే ఇక్కడి డివిజన్ ఓటర్ జాబితాను సవరించడానికి తగిన చర్యలు చేపట్టాలని బిజెపి మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆదివారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. డివిజన్లో తప్పుడు గా నమోదు చేసిన ఓటర్లను తొలగించాలని, రెండవ డివిజన్ సంబంధించిన ఓటర్లను మూడవ డివిజన్ లో కలిపిన విష యం లో , సవరణలు చేపట్టాలన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**ధర్మపురి ప్రతినిధి.జనవరి 04 ( నినాదం) :** ప్రతీ పౌరుడు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ధర్మపురి ఎస్ ఐ జి. మహేష్ అన్నారు. ఆదివారం జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలను తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా నాలుగు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, నంబర్ ప్లేట్ లేని మూడు వాహనాల తో పాటు సరైన ధ్రువ పత్రాలు లేని ఏడు వాహనాలను గుర్తించి సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. నిబంధనల ప్రకారం వాహనాలపై ఈ చలాన్ కేసులు నమోదు చేసారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఎస్ ఐ మహేష్ మాట్లాడుతూ వాహనాల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారని అందులో భాగంగా వాహన యజమా నులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం కూడా నేరం అని తెలిపారు. వాహనాల యజమానులు అన్ని సరైన ధృవపత్రాలు కనీసం సాఫ్ట్ కాఫీ ఐనా వెంట ఉంచుకోవాలని సూచించారు. త్రిపుల్ రైడింగ్, క్యాష్ డ్రైవింగ్ వంటి వాటి విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.కొందరు వాహనదారులు నెంబర్ ప్లేట్ లను నిబంధనలకు విరుద్ధం గా అమర్చుతున్నారని , మరికొందరు నెంబర్ ప్లేట్లు కనబడకుండా వీటిని బెండ్ చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందని వాటిని సరిచేసుకోవాలని సూచించారు. వాహనదారులు తమ వాహనాల పై ఏదన్నా జరిమానాలు ఉంటే వెంటనే చెల్లించాలని కోరారు.ఈ తనిఖీల్లో ధర్మపురి పోలీసులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఓటరు జాబితాలో బోగస్ ఓట్లపై ఫిర్యాదు

**అధికారుల నిర్లక్ష్యంతో పెరిగిన బోగస్ ఓట్లు..**

**బిజెపి నేత కంకణాల రమారెడ్డి**

**ఇతర రాష్ట్రాల వలసవాదులకు**

**అక్రమంగా ఓటు హక్కు**



**జమ్మికుంట,జనవరి 4 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ ఓటరు జాబితాలో భారీగా బోగస్ ఓట్లు ఉన్నాయని బిజెపి మహిళా నేత కంకణాల రమా రెడ్డి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. 28వ వార్డులో ఓ ఇంటి యజమానులకు తెలియకుండానే 14 కొత్త పేర్లు చేర్చారని, ఒకే వార్డులో సుమారు 180కి పైగా అక్రమ ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల వారికి నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీలో ఓటు హక్కు కల్పించారని మండిపడ్డారు.. చత్తీస్గఢ్ బీహార్ మహారాష్ట్ర లాంటి ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి ఉపాధి కోసం వలస వచ్చినటువంటి కూలీలకు కూడా కొంతమంది ఇంటి నెంబర్లు వేసి అక్రమ ఓట్లను నమోదు చేపించారని వాటిని వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ లోపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో నిజాయితీగా పని చేయాల్సిన బూతు స్థాయి అధికారులు కొంతమంది ఇచ్చేటువంటి లోపకారి ఒప్పందాలు చేసుకొని వారికి అనుగుణంగా ఓటర్ లిస్టు తయారు చేపిస్తున్నారని అలాంటి బిఎల్ఓ లపై ఉన్నతాధికారులు చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని వారిని తొలగించాలని కోరారు గతంలో కొంతమంది ఇలాంటి బోగస్వట్లతోనే గెలుపొందారని వీటిపై ఆర్డిఓ కలెక్టర్ ఎన్నికల కమిషనర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ కొన్ని ఓట్లను మాత్రమే తొలగించి మిగతా ఓట్లు అలాగే కొనసాగుతున్నాయని తప్పులతడకగా ఓటర్ లిస్టు ఉందని ఎద్దేవా చేశారు.. కొంతమంది మున్సిపాలిటీ పరిధిలో వార్డులు మారినప్పటికీ ఇదే వార్డులో వారికి ఓటు హక్కు కల్పించాలని కొంతమంది అద్దెకు ఉండేటువంటి కుటుంబాలు వేరే ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ వారి ఓట్లు తొలగించకుండా యధావిధిగా ఓటర్ లిస్టులో కొనసాగుతున్నాయని అధికారులు వెంటనే తాము ఇచ్చే లిస్టు ప్రకారం వారి ఓట్లను తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొత్తూరి సాగర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## హిమ సోయగం

**వెల్గటూర్‌ను కప్పేసిన పొగమంచు**



**వెల్గటూర్,డిసెంబర్04(నినాదం న్యూస్):** మండలంలో శనివారం ఉదయం పొగమంచు అందాలు కనువిందు చేశాయి.ఆయా గ్రామాల్లో పంట పొలాలను పొగమంచు దట్టంగా కమ్మేయడంతో సహజ సిద్ధమైన మంచు దుప్పటి అందాలు చూపరులను కట్టిపడేశాయి.పంట పొలాలపై,రహదారులపై ఎటు చూసినా పొగ మంచు దట్టంగా వ్యాపించడంతో రోడ్లు పూర్తిగా మసకబారిపోయాయి.ఉదయం ఎనిమిది గంటల వరకు కూడా ఎదురుగా వచ్చే వాహనా లు కనపడక పోవడంతో వాహనదారులు హెడ్ లైట్లు వేసుకుని ప్రయాణం చేయాల్సి వచ్చింది. పొగమంచు వల్ల మన ప్రాంతం కొద్దిసేపు ఊటీ,కొడై కెనాల్ వాతావరణాన్ని తలపించా యని పలువురు మార్నింగ్ వాకర్స్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బాధితులను ఇబ్బంది పెడితే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం

**బాధితులకు బీఆర్ఎస్ భరోసా**
**నోటీసులతో కంటికి కునుకు లేదంటున్న బాధితులు**
**50 ఏళ్ల నుంచి ఇక్కడే బతుకుతున్నామని ఆవేదన**
**బాధితులకు ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే బొల్లం**




**కోదాడ, నినాదం:** కోదాడ పెద్ద చెరువును ఆక్రమించుకున్నారని వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని చెప్పి గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు 372 మందికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే... నోటీసులు జారీ తో భయభ్రాంతులకు గురవుతున్న పట్టణ పరిధిలోని సాయిబాబా థియేటర్ సమీపంలోని వీధులలో రేకుల ఇల్లు ,గుడిసెలు తిరిగి బాధితులను సోమవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ధైర్యం చెప్పి ఓదార్చారు.. నోటీసులు జారీ అయిన 372 మందిలో 200 మంది దారిద్ర రేఖ దిగువ భాగానఉండి కూలీ నాలి చేసుకొని నిరుపేదలు ఉండటం గమనార్హం.... 50 సంవత్సరాల నుండి ఇక్కడే జీవిస్తున్నామని 40 గజాల స్థలంలో ఇల్లు కట్టుకొని పొట్ట కూటి కోసం కూలికెళ్లి బతుకుతుంటే ఈ సమయంలో నోటీసులతో కంటిమీద కునుకు లేదని తమ గోడును వెళ్లబోసుకున్నారు.. వేల గజాల ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని మా మీద ఈ జులుం ఏమిటని కన్నీటి పర్యంతరమయ్యారు. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, మీ పక్షాన న్యాయ, ప్రత్యక్షపోరాటం చేస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు.. బాధితులు ఆక్రమణదారులైతే ఇళ్ల నిర్మాణానికిఅనుమతులు ఎలా ఇచ్చారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు.. ఇంటి పన్ను నీటి పన్ను కరెంటుబిల్లులు చెల్లిస్తున్నప్పుడు ఈ విషయం ఎందుకు గుర్తుకు రాలేదని అసహనం వ్యక్తం చేశారు.. కోర్టు నోటీసుల పేరుతో రెవెన్యూ మున్సిపల్ అధికారులు బాధితులను భయభ్రాంతులను చేయటం సమంజసం కాదన్నారు.. అనుమతులు ఇచ్చిన అధికారులే బాధితుల పక్షాన నోటీసులకు సమాధానం చెప్పాలన్నారు. ఓ పక్క కోదాడ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు లంచాలకు అలవాటు పడి ప్రభుత్వ స్థలాలను ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని అపార్ట్మెంట్లు కట్టుకున్న దురాక్రమణదారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని.. పేదోళ్లపై ప్రతాపం చూపిస్తున్నారని ఆరోపించారు. నిరుపేదలను ఆక్రమణదారులు అనటం శోచనీయమన్నారు. మరొక్కసారి బాధితులను ఇబ్బంది పెడితే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. బాధితులకు అండగా ఉంటామని, మీ ఇళ్లకు నేనే భరోసా అని మాజీ ఎమ్మెల్యే బొల్లం బాధితులకు గుండె ధైర్యం కల్పించారు.. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ మాజీ కౌన్సిలర్ చింతల నాగేశ్వరరావు ముఖ్య నాయకులు ఉన్నారు.

## మిర్యాలగూడ కాంగ్రెస్‌కు బిగ్‌షాక్

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు**



**మిర్యాలగూడ డిసెంబర్ 4 (నినాదం):** మున్సిపల్ ఎన్నికలవేళ మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ టౌన్ 47 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వీణా అలీం ఆ పార్టీ కి రాజీనామా చేసి ఆదివారం మిర్యాలగూడ పట్టణ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ సమక్షంలో పార్టీలోకి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సిద్దార్థ మాట్లాడుతూ వార్డు ఇన్చార్జి ఎంపి రుక్సానా-అలీం దంపతులు తన అనుచరులు కాంగ్రెస్ పార్టీకి చెందిన 200 మందితో ఆ పార్టీ కి రాజీనామా చేసి తీర్థం పుచ్చుకున్నారు. ఎవరెవరు శ్రీనివాస రెడ్డి , అన్నభీమోజు నాగార్జున చారి , ఎండి.మగ్దుం పాషా , ఎండి.ఇలియాస్ ఖాన్, ఎండి.మాజిద్ , పెద్ది శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారని వారు తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన అన్నారు. త్వరలోనే బిఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు ఉండబోతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జె డి ఆర్ ని, ఎండి.ఆసిం, ఎండి.షోయబ్, ఇమ్రాన్,మొయిద్,మునీర్, ఎంపి .గఫార్,ఎస్.సైదా,వెంకన్న,రఫీ బాబా, హాజీ బాబా,అమాన్, రియాన్, సయిల్,జస్సు,జావీద్,ఇద్దు,షేక్ జావీద్, జాని, గంటా సైదులు, మైనారిటీ మహిళలుతదితరులు ఉన్నారు.

## గ్రీన్ వుడ్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు



**మహాదేవపూర్, జనవరి 4,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోనిగ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు సంబరాలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమ సృజనాత్మకతను సాంప్రదాయ కళా ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థినిల తల్లులతో కలిసి సాంప్రదాయ రూపాలు ప్రకృతి దృశ్యాలు సంక్రాతి పండుగ విశిష్టతను తెలిపే ముగ్గులను వేశారు. రంగు రంగుల ముగ్గులతో బోగి మంటలు, పాల పొంగులు, హరిదాసులరూపం. గాలిపతాలు మొదలగు కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం కలకాలలాడింది. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతిసంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగ పడుతాయని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతిగామచ్చ సౌమ్య 2016,ల రూపాయలు. రెండవ బహుమతిచల్లూరి కళ 1516,తృతీయ బహుమతి పోటు రజిని 1016 రూపాయల నగతు గెలుపొందారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాసరెడ్డి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసరెడ్డి. డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిగ్నల్ స్తంభాన్ని ఢీకొని ద్విచక్ర వానదారుడు మృతి



**డోర్నకల్/మరిపెడ, జనవరి 04(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బురాన్పురం శివారు ప్రాంతంలో తిరుమలయ పాలెం బచ్చోడు తండకు చెందిన ధరావత్ రవీందర్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం పై బురాన్పురం వెళ్తుండగా ఎన్ హెచ్ 365 మూల మలుపు వద్ద ఉన్నటువంటి సిగ్నల్ స్తంభాన్ని ఢీకొని అక్కడికక్కడే మృతి మృతి చెందారు. ఈ ప్రమాదానికి సంబంధించిన ఘటన స్థలాన్ని పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.మరిపెడ ఎస్సై వీరభద్ర రావు మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు ప్రయాణికులు రోడ్డు భద్రతా నియమాలను పాటించి,ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని మీడియా ద్వారా తెలియజేసిన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా ప్రయాణాలు చేసి ప్రమాద బారిన పడుతున్నారన్నారు.ఓ ఇంటి పెద్ద ప్రమాదంలో చనిపోతే కుటుంబం రోడ్డున పడుతుందని ద్విచక్ర వాహనదారులు తెలుసుకొని ప్రమాద బారిన పడకుండా వాహనాలు నడపాలన్నారు.

# నాది ఓటు పదవితో సంబంధం కాదు పేగు బంధమే




**ప్రజాస్వామ్యంలో పైసలు ఎప్పుడు గెలవవు**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**

**మహదేవపూర్, జనవరి 4, (నినాదం):** ప్రజాస్వామ్యంలో పైసలు ఎప్పుడూ గెలవవు ప్రజలతో నాది ఓటు పదవితో సంబంధం కాదు పేగు బంధమే అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. ఆదివారం మహదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఎప్పుడు పైసలే గెలుస్తాయని అనుకోవద్దని, డబ్బున్న ఎంతోమంది నాయకులు ఓటమిని చవి చూశారని గతంలో ఇందిరాగాంధీ ,ఎన్టీ రామారావు, చిరంజీవి లాంటి వాళ్లు ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని ఎద్దేవా చేశారు. ప్రజలను ప్రేమించాలని వాళ్లతో ప్రేమించబడితే పైసలు లేకున్నా విజయం సాధించగలరని ఇందుకు గ్రామపంచాయతీ ఎన్నికలే నిదర్శనమని పదేళ్లు అధికారంలో లేకపోయినా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు గత అసెంబ్లీ ఎన్నికల్లో 100 కోట్ల మేర ఖర్చు చేశారని తెలిపారు. తనది ఓటు పదవితో సంబంధం కాదని ప్రజలతో పేగు బంధమేనని ఆ బంధంతోనే 20 ఏళ్లుగా మీతో ఉంటున్నానని , చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అడ్డువస్తున్నారని ఎలికేశ్వరం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 100 ఇండ్లు మంజూరు చేశారని అయినా ప్రజలు మాత్రం మారలేదు అన్నారు. ప్రజలు చైతన్యవంతులు అయ్యేవరకు తన పోరాటం ఆగదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మహిళ అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, అలీమ్ ఖాన్, పెండ్యాల మనోహర్, పోల్సాని వంశీ, తడుకల రమేష్, ఆన్కారి ప్రకాష్‌తో పాటు నూతనంగా గెలిచిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, వార్డు మెంబర్లు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ



**మహదేవపూర్ జనవరి 4, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎం పి ఎల్ క్రికెట్ క్రీడలో పాల్గొంటున్న రెబల్ టీం క్రీడాకారులకు మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు యువతకు క్రమశిక్షణ ఐక్యత శరీర ధృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెబల్ టీం మేనేజ్ మెంట్ సభ్యులు రాజేందర్, లక్ష్మనారాయణ, ఇమ్రాన్, లక్ష్మణ్, నరేష్, ఆసిఫ్, నిష్కల్, అయ్యప్ప తో పాటు పలువురు పాల్గొన్నారు.

## యాప్ బుకింగ్ నిలుపుదల చేయాలి

**యూరియా సరఫరా గ్రామాల వారీగా చేయాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బద్ధం కృష్ణారెడ్డి**



**కోదాడ, నినాదం:** యూరియా సరఫరా లో యాప్ బుకింగ్ నిలుపుదల చేసి గ్రామల వారిగా రైతులకు సరఫరా చేయాలి అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... యాప్ సామాన్య రైతులు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం, ఫోన్ ఉన్న డౌన్ లోడ్ చేసుకునే పరిజ్ఞానం తక్కువ ఉండటం, సిగ్నల్స్ అందుబాటులో లేకపోవడం వలన రైతులు యాప్ ద్వారా యూరియా పొందలేకపోతున్నారన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా బ్లాక్ మార్కెట్ లో విక్రయం అధిక ధరలకు రైతులు కొనుగోలు చేయడం జరుగుతుంది అని అన్నారు. బ్లాక్ మార్కెటును అరికట్టి అవసరం లేని మందులు రైతులకు విక్రయం చేయకుండా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## శ్రీ చైతన్యలో కన్నుల పండువగా సంక్రాంతి సంబరాలు



**కోదాడ, నినాదం:** కోదాడ పట్టణ పరిధిలోని శ్రీ చైతన్య రెసిడెన్షియల్ క్యాంపస్ లో విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ముందస్తుగానే సంక్రాంతి సంబరాలను ఆదివారం కన్నుల పండువ జరుపుకున్నారు.. తొలుత భోగిమంటల తో చలికాచుకొని ఆ తర్వాత మహిళా ఉపాధ్యాయులు రంగవల్లులు తీర్చిదిద్దారు. అనంతరం హరిదాసుల వేషధారణలో చిన్నారులు. గంగిరెద్దుల సయ్యాట అలరించింది. సంక్రాంతి పండుగలో ప్రత్యేకమైన బొమ్మల కొలువు పొంగలి వంట ఏర్పాటు చేయటం విశేషం. ఈ వేడుకలో విద్యార్థులు ఉపాధ్యాయులతో పాటు ప్రిన్సిపల్ గోపాలస్వామి డీన్ శేఖర్ పాల్గొన్నారు

## క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ



**మహాముత్తారం, జనవరి 4, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎం పి ఎల్ క్రికెట్ టోర్నీలో పాల్గొంటున్న మహా మొత్తం 11 క్రీడాకారులకు కలకొండ శ్రావణ్ రెడ్డి టీ షర్టుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు నవీన్ నాయక్ మాట్లాడుతూ మిత్రుడు శ్రావణ్ రెడ్డి తాను కోరగానే క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టీ షర్ట్ లు టీంకు పంపిణీ చేయడం పట్ల ఆయన అతనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మధుకర్, నగేష్, మహిపాల్, రణవేష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ మేరకు రేషన్ పంపిణీ సదుపాయం



**కోదాడ, నినాదం:** అనంతగిరి మండలం పాలవరం గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ ఇచ్చిన హామీ మేరకు రంగాయిగూడెం గ్రామంలో రేషన్ పంపిణీ సదుపాయం ఏర్పాటు చేసి ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. పాలవరం వెళ్లి రేషన్ తీసుకురావడానికి ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని వారి ఇబ్బందుల దృష్ట్యా పంపిణీ సదుపాయం అందుబాటులోకి తెచ్చామని సర్పంచ్ నరేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర పుల్లారెడ్డి, భానోత్ బాబు నాయక్ మట్టపల్లి రామకోటయ్య బెల్లంకొండ అంజయ్య ఉన్నారు.

# అభ్యర్థుల ఎంపిక మంత్రి కోమటిరెడ్డిదే తుది నిర్ణయం




**పట్టణ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**

**నల్లగొండ ప్రతినిధి జనవరి 4 (నినాదం):** నల్లగొండ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థుల టికెట్ కేటాయింపు విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిదే తుది నిర్ణయమని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు తేల్చి చెప్పారు. ఆదివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం లో అన్ని వార్డుల మాజీ కౌన్సిలర్లు, బూత్ ఇన్చార్జీలు, ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో నిర్వహించిన సమావేశం లో మాట్లాడారు. నల్లగొండ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ల పార్టీ టికెట్ కేటాయింపుకు సం బంధించి ఇప్పటివరకు ఎవ్వరికీ హా మీ ఇవ్వలేదని, మున్సిపా లిటీ ఎ న్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఎవరికి వచ్చినా పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిందేనని, అందు కు ప్రతి ఒక్కరూ కట్టు బడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. నల్గొండ పట్టణంలో 48 వార్డులు ఉండగా రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కే టాయించిన తర్వాత గెలుపు అవ కాశాలు అధికంగా ఉన్నవారికే మంత్రి నాయక త్వంలో వార్డు కౌన్సిలర్ల అ భ్యర్థుల ఖరారు చేయబడుతుందని తెలిపారు. ఇప్పటికే రిజర్వేషన్ ఖరారు అయినట్లు, సీట్లు కేటాయించినట్లు సో షల్ మీడియాలో కొందరు తప్పుడు పోస్టులు పెడుతూ అయోమయా నికి గురి చేస్తు న్నారని, అటువంటి వదంతులను ఎవ్వరు కూడా నమ్మవద్దని సూ చించారు. నల్లగొండ పట్టణంలో అన్ని వార్డుల లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జ రుగుతు న్నాయని తెలిపారు. అం డర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరిగే ట ప్పు డు ప్రజలకు కొంత ఇబ్బందులు తలెత్తుతాయని, వీటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఉందన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ఓటర్ల జాబితాలో వార్డుల ఓటర్లు ఇతర వా ర్డులో, ఇతర వార్డుల ఓటర్ల జాబితా మనవార్డులలో పడినప్పు డు వీటన్నింటినీ మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ఓటర్ల జాబితా పై మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సవరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలకు సంబంధించి ఈరోజే చివరి రోజు కావడంతో ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు, బూత్ ఇన్చార్జీలు, ముఖ్య నాయకులు మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# మెంచు అశోక్ కుమార్ గౌడ్‌కు మాతృవియోగం

**నివాళులర్పించిన మాజీ వార్డ్ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**




**డోర్నకల్/మరిపెడ, జనవరి 04(నినాదం):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మెంచు అశోక్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి తల్లి కీర్తిశేషులు మేంచు సక్కుబాయి మరణించారన్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మిర్యాల లోని వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మేంచు సక్కుబాయి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అల్వాల ఉపేందర్ ప్రజాపతి,గంధసిరి బిక్షపతి, యువ నాయకులు పొన్నం వినయ్, చెన్నూరిమహేష్,దుగుండ్ల వెంకన్న, పాల బిందెలసోమయ్య, కుదురుపాక విష్ణు, రాచకొండ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**ఎస్వీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశులు**

**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 4(నినాదం) :** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎల్ఎంఎస్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ డిగ్రీ, మరియు డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ సర్టిఫికెట్ల తో పాటు బయోడేటా ను తీసుకుని రావాలని సూచించారు. ఇతర వివరాలకు ప్లేస్ మెంట్ ఆఫీసర్ అశోక్ కుమార్ 99666 27969 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# సాగర్ ఆయకట్టులో అలుకుడు, డ్రం సీడ్ పద్ధతిలో వ్యవసాయం



**మిర్యాలగూడ, జనవరి 4(నినాదం):** నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు ప్రాంతంలో వరి సాగులో నాటే పద్ధతికి స్వస్తి చెప్పి అలుకుడు వ్యవసాయం పట్ల రైతులు మొగ్గు చూపుతున్నారు. వరి నాటుతో పెట్టుబడులు పెరుగుతుండటం తగ్గించుకునే దిశగా వరి నాటు విధానాన్ని రైతులు మెల్ల మెల్లగా తగ్గించుకుని అలుకుడు విధానాన్ని అవాలంబిస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్లో 20 శాతం అలుకుడు వ్యవసాయం చేయగా, రబీలో 30 శాతానికి పెరిగింది. వరి నాటు కూలిలకు, నారు పెంపకానికి సుమారు ఏడున్నర వేల నుండి 8వేల రూపాయల వరకు వస్తుండటంతో అలుకుడు వల్ల ఆ మేరకు ఖర్చు తగ్గడం, కూలీల అవసరం పూర్తిగా తగ్గడంతో రైతులు అలుకుడు విధానం పై మొగ్గు చూపుతున్నారు. వరి నాటుతో ఎకరాకు 40 బస్తాలు దిగుబడి వస్తుందని, అలుకుడు విధానం లో కూడా అంతే దిగుబడి వస్తున్నదని అలుకుడు విధానమే మేలయిందని రైతులు అలుకుడు విధానాన్ని ఇప్పటివరకు 30 శాతం అవాలంబిస్తున్నారు భవిష్యత్ లో మరి కొంతమంది రైతులు పాటించే అవకాశాలున్నాయి.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

**పట్టణ సీఐ వెంకటయ్య**



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 4(నినాదం):** క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యమని పట్టణ సీఐ వెంకటయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం 19వ వార్డు అంబేద్కర్ నగర్ గ్రౌడ్ లో తగ్స్ ఆఫ్ బిఎస్ఎన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. త్వరలో పోలీస్ నియామక నోటిఫికేషన్ రానున్న తరుణంలో క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నవీన్, అంగిడి ఉపేందర్,ఎర్ర మాధవరెడ్డి, పుల్లయ్య, థక్స్ ఆఫ్ బి ఎస్ ఎన్ యూత్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు రవితేజ, నవీన్, శాంతి వర్ధన్, ఖదీర్, భార్గవ్, మనీ, రాహుల్, రాజు, రాజేష్, దీక్షత్, భారత్, నితీన్, అరుణ్, శరత్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు అంటేనే గొప్ప మనసున్న వ్యక్తులు

**అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 4 (నినాదం) :** ఆర్యవైశ్యులు అంటేనే మానవతా, సహాయానికి మనసున్న మారాజు లాంటివారని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. ఆదివారం కిషన్ గంజిలోని ఆర్యవైశ్య సంఘంలో నిరుపేద ఆర్యవైశ్యలకు ధనపాల్ లక్ష్మిబాయి-విట్టల్ గుప్తా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో అలాగే ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రతినెల 500 రూపాయలు పెన్షన్ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో ఆర్యవైశ్య సంఘం నుండి రూ.300, తన ట్రస్టు ద్వారా రూ.200 మొత్తం 500 రూపాయలు ప్రతి నెల నిరుపేద ఆర్యవైశ్యులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో 72 మందికి తమ ద్వారా పింఛన్ అందుతున్నట్లు ఆయన చెప్పారు. అలాగే అందించే 500 పెన్షన్ తో పాటు ప్రతి నెల దాతలు ముందుకు వచ్చి 500 రూపాయల పింఛన్ తో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందివ్వడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆర్యవైశ్య పేద ప్రజలకు ప్రభుత్వం నుండి ఇండ్ల స్థలాలు రాకున్నా, పింఛన్ రాకున్నా తన క్యాంపు కార్యాలయానికి వచ్చి పేరు నమోదు చేసుకొని వెళ్ళవచ్చని వారికి అర్హులైతే పింఛన్ వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముక్క దేవేందర్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు దన్‌పాల్ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, గాలి నాగరాజు గుప్తా, లాబిశెట్టి శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సందేశంతో అలరించిన హాస్య లఘుచిత్రం

### 'అబ్బా!.. మీరేది క్లారిటీగా చెప్పరా?' డిజిటల్ రిలీజ్

**గోదావరిఖని, జనవరి 4 (నినాదం):**



లఘుచిత్రాల నిర్మాణంలో వినోదంతో పాటు సామాజిక బాధ్యత కూడా ఉండాలని సినీ, సాంస్కృతిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. నిరీక్షణ ఆర్ట్స్ క్రియేషన్స్ నిర్మించిన 'అబ్బా!.. మీరేది క్లారిటీగా చెప్పరా?' అనే హాస్య లఘుచిత్రాన్ని శనివారం గోదావరిఖనిలోని నిరీక్షణ న్యూస్ కార్యాలయంలో డిజిటల్‌గా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, గోదావరి కళాసంఘాల సమాఖ్య గౌరవ సలహాదారులు కాసిపాక రాజమౌళి, సీనియర్ కళాకారుడు సిరిపురం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఈ లఘుచిత్రాన్ని నిరీక్షణ న్యూస్ యూట్యూబ్ ఛానల్‌లో అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అశ్లీలత లేకుండా కూడా నవ్వులు పండించేలా లఘుచిత్రాన్ని రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇందులో నటించిన శ్రీచంద్ పేరబత్తిన, శాంతి నిరీక్షణ, జాన్ ఈవెన్ హాస్య పాత్రలతో ప్రేక్షకులను అలరించారని తెలిపారు. దర్శకుడు చంద్రపాల్ గతంలాగే మరో మంచి హాస్య లఘుచిత్రాన్ని అందించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో లీడ్ రోల్ పోషించిన నటి శాంతి నిరీక్షణతో పాటు మేజిక్ రాజా, చంద్రపాల్, బెన్ని, లెన్ని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ ఖోఖో ఎంపిక పోటీలు

- క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి
- క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 04 (నినాదం):**
జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలం నిమ్మనపల్లిలోని,పల్లవి పాఠశాల ప్రాంగణంలో పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి సహకారంతో జిల్లా స్థాయి ఖోఖో ఎంపిక పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ ఖోఖో టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కృష్ణయ్య,జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి వేల్పుల కుమార్,పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్,ప్రిన్సిపల్ జరీనా ఖాన్ హాజరై క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి,ఒలంపిక్ పతాకాన్ని ఆవిష్కరించి, పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ,క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని,క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు.ఆ దిశగా నైపుణ్యం గల క్రీడాకారులు ముందుకు సాగాలని,తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర స్థాయిలో మంచి ప్రదర్శనతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు.కాగా వివిధ పాఠశాలల నుంచి 250 మంది సబ్ జూనియర్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు పాఠశాల యజమాన్యం భోజన వసతి కల్పించారు.పోటీలను న్యాయనిర్ణేతలు పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించడంతో క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు.క్రీడా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను వీక్షంచి క్రీడాకారులను ప్రోత్సహించారు.జిల్లా స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని మరింత పెంపొందిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖో ఖో ఇండియా ప్లేయర్ గెల్లు మధుకర్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, సంధ్య, భాస్కర్, పాఠశాల ఇంచార్జ్ శ్వేత, సరిత, ఉమాదేవి, అనిల్, శ్రీనివాస్, ఇమ్రాన్, అశోక్, తిరుపతి, సీనియర్ క్రీడాకారులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం

**మంథని టౌన్ జనవరి 04 (నినాదం):**



మంథనిలో సీనియర్ పాత్రికేయుని కుటుంబాన్ని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం ఆదివారం పరామర్శించారు. మంథని కి చెందిన సీనియర్ పాత్రికేయ మిత్రుడు సహస్ర గలం దిన పత్రిక తూర్పాటి రాము తండ్రి మొట్టమొదటి ఫోటోగ్రాఫర్ తూర్పాటి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి పెద్దకర్మలో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు మోత్కూరి శ్రీనివాస్, కొడారి మల్లేష్ యాదవ్, మహవాది సతీష్, రామడుగు శ్రీనివాస్, రాజబాబు, సదువల్ ,శంకర్, లక్ష్మణ్, వేణు, సంతోష్ గౌడ్,,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**కాగజ్ నగర్ జనవరి 4(నినాదం)**
జిల్లాలోని మున్సిపాలిటీ లలో వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. ఆదివారం జిల్లాలోని ఎం. సి. గఫి ఆంగ్ల మాధ్యమ పాఠశాల, డి. ఎ. వి. లక్ష్మీ పత్ సింఘానియా పాఠశాలలను సందర్శించి కాయ పోలింగ్ కేంద్రాల పరిధిలో కల్పిస్తున్న సౌకర్యాలు, సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాను టి ఈ పోల్ పోర్టల్ లో అందుబాటులో ఉంచడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితా ఉంటుందని, మున్సిపల్ ఓటర్లను వార్డుల వారిగా మ్యాపింగ్ చేయాలని తెలిపారు. చనిపోయిన, వలస వెళ్లిన ఓటర్ల తొలగింపు కొరకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి జాబితా నుండి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిశీలించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## కోర్టు భవనాల నిర్మాణ పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి

### హైకోర్టు న్యాయమూర్తి సుజన



**నిర్మల్ ప్రతినిధి,(సారంగాపూర్) జనవరి 04.(నినాదం):**
ఆదివారం సారంగాపూర్ మండలం చించోలి. బి గ్రామ సమీపంలో పలు కోర్టుల భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుజన, లక్ష్మణ్, నర్సింగ్ రావు, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు పాల్గొన్నారు. ముందుగా కోర్టు భవనాల నిర్మాణానికి సంబంధించి భూమి పూజ చేశారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా న్యాయమూర్తి సుజన మాట్లాడుతూ, జిల్లాలో నూతన కోర్టు భవనాలకు భూమి పూజ చేయడం సంతోషకరమైన విషయమని వివరించారు. కోర్టు భవనాలను త్వరితగతిన పూర్తి చేసి న్యాయ సేవలకు వినియోగంలోనికి తీసుకురావాలని పేర్కొన్నారు.

**నూతన కోర్టు భవనాలకు అనువైన స్థలం కేటాయించడం గొప్ప విషయం : హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణ్.**

జిల్లాలో నూతన కోర్టు భవనాల నిర్మాణానికి చక్కని చదునైన స్థలాన్ని అధికారులు కేటాయించడం ఎంతో సంతోషకరమైన విషయమని వివరించారు. కోర్టులను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయ సేవలు అందించడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. కోర్టు భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్ రావు. కోర్టులు ఆధునీకరణ చెందడం ద్వారా, అధునాతన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా సమాజానికి న్యాయ సేవలు మెరుగ్గా, త్వరితగతిన అందించడానికి వీలు కలుగుతుందని హైకోర్టు న్యాయమూర్తి నర్సింగ్ రావు అన్నారు. జిల్లాలో నూతనంగా 12 న్యాస్థానాల భవనాలకు శంకుస్థాపనలు చేయడం శుభపరిణామం అని సంతోషం వ్యక్తం చేశారు.

**నూతన కోర్టు భవనాల నిర్మాణంతో ప్రజలకు లాభం చేకూరుతుంది: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నూతన జిల్లా కోర్టు భవనాల నిర్మాణంతో ప్రజలకు న్యాయవాదులకు ఎంతో లాభం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. చించోలి.బి గ్రామ సమీపంలో నూతన కోర్టు భవనాలను నిర్మించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ప్రధాన న్యాయస్థానం పాటు, సీనియర్ జూనియర్ సివిల్ సెషన్స్ పోక్సో, ఎస్సీ, ఎస్టీ, ఫ్యామిలీ న్యాయస్థానాలతో సహా మొత్తం 12 కోర్టు భవనాలను నిర్మించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కోర్టు భవన నిర్మాణాలు అందుబాటులోకి వస్తే ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలతోపాటు న్యాయమూర్తులకు, కోర్టు అధికారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. కోర్టు భవనాల నిర్మాణ పనులు నిర్ణిత గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, ఎస్పీ జానకి షర్మిలలు మాట్లాడుతూ, నూతన భవనాల నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపనలు చేయడానికి హైకోర్టు న్యాయమూర్తులు జిల్లాకు రావడం సంతోషకరమైన విషయమని తెలిపారు. నూతన న్యాయస్థానాల భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలని ఆకాక్షించారు. కార్యక్రమానికి హాజరైన న్యాయమూర్తులు, కలెక్టర్ ను శాలువాలతో సన్మానించి, వారికి జ్ఞాపికలు అందజేశారు అంతకుముందు జిల్లా కేంద్రానికి చేరుకున్న న్యాయమూర్తులకు, అటవీ శాఖ వసతిగృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు సాయికుమార్, ఉపేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, ఇతర అధికారులు, కోర్టు అధికారులు, న్యాయమూర్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలన రాష్ట్రాన్ని

# అప్పుల బారిన పడేసింది

- పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది
- విమానాశ్రయం ఏర్పాటు దిశగా చర్యలు వేగవంతం
- బీజేపీ పాలన కార్పొరేట్ మాత్రమే ప్రాధాన్యం ఇస్తోంది
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



**గోదావరిఖని, జనవరి 4 (నినాదం):**
మంచి ఆదాయం ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ అప్పు ల్లోకి నెట్టిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ విమర్శించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమ యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రెండు సంవత్సరాలుగా ప్రజా పాలన అందిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో పేదల అభ్యున్నతి పూర్తిగా విస్మరించబడిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తరువాత నూతన రేషన్ కార్డుల మంజూరులో వేగం పెరిగిందని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరు చేయాలని పార్లమెంట్‌లో డిమాండ్ చేశామని, మళ్లీ కేంద్రం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.రాజకీయ ఒత్తిడుల కారణం గా తెలంగాణకు రావాల్సిన సెమికండక్టర్ ఇండస్ట్రీని ఆంధ్రప్రదేశ్‌కు మళ్లిం చడం కేంద్ర ప్రభుత్వ తీరుకు నిదర్శనమని ఎంపీ ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం పేదల కంటే కార్పొరేట్ కంపెనీలకే ప్రాధాన్యం ఇస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసినదీ బీజేపీయే అని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఇప్పటి వరకు రూ.4,500 కోట్ల నిధులు తెచ్చినట్లు ఎంపీ తెలిపారు. రోడ్లు, రైల్వే లైన్లు, ఓవర్‌బ్రిడ్జిలకు ప్రత్యేక నిధులు కేటాయించబడినట్లు వివరించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తోందని ఆయన ఆరోపించారు.రామగుండం ఎరువుల కర్మాగారంలో యూరియా ఉత్పత్తి తగ్గిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను వెంటనే అందించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు.పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లో విమానాశ్రయం ఏర్పాటు కోసం కేంద్ర మంత్రిని కలిసి చర్చించినట్లు ఎంపీ వెల్లడించారు. సర్వే ఫీజుగా రూ.50 లక్షలు చెల్లించి సర్వే పనులు ప్రారంభించామని తెలిపారు. లెదర్ పార్క్ ఏర్పాటు దిశగా కూడా చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.సింగరేణి మారుపేర్ల సమస్యతో పాటు కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. పెద్దపల్లి ప్రజల ఆశీస్సులతో న్యూయార్క్‌కు వెళ్లే అవకాశం లభించిందని ఎంపీ వంశీ కృష్ణ అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మినిమం వేజ్ బోర్డ్ మాజీ చైర్మన్ బాబర్ సలీం పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి కుమార్ స్వామి, పిల్లి మల్లికార్జున్, విజయ్ , కోటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన

## మంచరామి సర్పంచ్ ఉప్పు లక్ష్మి

**సుల్తానాబాద్, జనవరి 04(నినాదం):**
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ని సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రా మ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధిం చి పలు అంశాలపై చర్చించారు.మంచరామి గ్రా మంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం ఎప్పు డూ అవసరమని సర్పంచ్ ఉప్పు లక్ష్మీ తెలిపారు. గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే విజయ రమణా రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు.



# ఆశల పల్లకిలో మాజీ కౌన్సిలర్లు

### తమదే విజయమని ధీమాగా ఉన్న మాజీలు

**చెన్నూర్ జనవరి 4 (నినాదం):**
మున్సిపల్ ఎన్నికల తరుణంలో ఆశావాదులకు బంపర్ ఆఫర్ పలకనుందా? రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆశావాదులు తమకు బంపర్ ఆఫర్ పలకనుందని ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో గత మున్సిపల్ ఎన్నికల సమయంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అధికారంలో ఉన్నసమయంలో మొట్టమొదటిసారిగా చెన్నూర్ లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అన్ని తానే వ్యవహరించి రాజ్యాంగానికి విరుద్ధంగా పట్టణంలో మునిసిపల్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేసిన చాలామంది ఆశావాదులను డబ్బులతో కొనుగోలు చేసి 8 వార్డులలో ఏకగ్రీవం చేసి ఎటువంటి రాజకీయ అవగాహన లేని మరియు ఓటు బ్యాంకు లేని ఒక వ్యాపారిని మునిసిపల్ చైర్మన్గా ఎన్నుకొని తన పెత్తందారి వ్యవస్థను నిలుపుకున్నాడు. ఆ సమయంలో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టి బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా పోటీచేసిన పోటీ దారులను డబ్బులు వెచ్చించి కొనుగోలు చేశాడనేది జగమెరిగిన సత్యం. అర్హత లేని చాలామందికి బిఆర్ఎస్ పార్టీ నుండి బీఫాంలు ఇచ్చినప్పటికీ వారు పోటీ చేస్తే గెలుస్తారో లేదో అనే సంశయంతో పోటీ దారులను విత్ డ్రా చేయించి సుమన్ తన పంతం నెగ్గించుకున్నారు. కానీ గెలిపించుకున్న కొంత మంది కౌన్సిలర్ లు వార్డుల అభివృద్ధికి కృషి చేయకపోవడం, వల్లనే దాని ఎఫెక్ట్ ఎమ్మెల్యే ఎన్నికలలో బాల్క సుమన్ ఓటమికి ప్రధాన కారణమని చెప్పుకోవచ్చు. 18 మంది కౌన్సిలర్లు అధికార పార్టీలో ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ఎన్నికలలో పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కి ఎటువంటి లాభం చేకూర లేదు.కానీ ప్రస్తుతం రాబోయే మున్సిపల్ ఎన్నికలలో గతంలో ఉన్న కౌన్సిలర్లు తమకే బిఆర్ఎస్ పార్టీ నుండి బీఫాంలో వస్తాయని ధీమాగా ఉన్నారు . గతంలో పనిచేసిన కౌన్సిలర్లు తమ నాయకుడు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి తిరిగి తమను కౌన్సిలర్లుగా గెలిపిస్తాడని నమ్మకంతో ధీమాగా ఉన్నారు. సుమన్ చెన్నూర్ లో ఎప్పుడు అడుగుపెట్టిన ఆ నాయకులు జేజేలు కొడుతూ అతి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ ఫోటోలు దిగుతూ సోషల్ మీడియాలో హల్చల్ చేస్తారు. ఆ నాయకులు తమ వార్డులలో ఎంతవరకు అభివృద్ధి చేశారు పట్టణ ప్రజలకు తెలుసు. కానీ ఈసారి ఎన్నికలలో తప్పనిసరిగా ప్రజల సమస్యలను అర్థం చేసుకొని ప్రజలకు పనిచేసే నాయకుడినే ఎన్నుకుందామని ప్రజలు వేచి చూస్తున్నారు. ఒకవైపు వివేక్ వెంకటస్వామి సరియైన అభ్యర్థుల కోసం సర్వే నిర్వహించి సరైన అభ్యర్థులను గెలుపు గుర్రాలను పోటీలో పెడదామని ఆలోచనలో ఉండగా. మరి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గతంలోనే మాదిరిగా తిరిగి ఈసారి కూడా ఏకగ్రీవ ఎన్నికలను ప్రోత్సహిస్తారా అని పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు.



## కార్మికుల ఆకలి తీర్చిన కోనప్ప

### బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**కాగజ్‌నగర్ జనవరీ 4(నినాదం):**
తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 13 రోజులుగా సమ్మె బాట పట్టిన కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఐదు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, అలాగే నిలిచిపోయిన ఈఎస్ఐ. పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నిరసనను ఉధృతం చేశారు. నిరసనలో భాగంగా నిన్న కార్మికులు మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధించి, అధికారులెవరినీ లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. నిన్నటి రాత్రి తీవ్రమైన చలిని కూడా లెక్కచేయకుండా కార్మికులందరూ మున్సిపల్ ఆవరణలోనే పడుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. అండగా నిలిచారు కార్మికులు చలిలో పడుకున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చలించిపోయారు. ఆయన ఆదేశాల మేరకు ఉదయం బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా అధ్యక్షుడు అంబాల ఓదెలు ఆధ్వర్యంలో కార్మికులందరికీ వేడివేడి అల్పాహారం వడ్డించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి కోనప్ప మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు, వారి ఖాతాల్లో జీతాలు జమ అయ్యే వరకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు కార్మికుల శ్రమను గుర్తించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీల నిర్వహణపై నిర్మల్ ఖానాపూర్ ఎమ్మెల్యేలతో చర్చించిన డివైఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 04.(నినాదం):**
జిల్లాలో నిర్వహించనున్న రెండవ సీఎం కప్ పోటీలు–2026 లకు సంబంధించి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి ఆదివారం నిర్మల్, ఖానాపూర్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్ లను వారి వారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలలో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం కప్ పోటీల నిర్వహణ ఏర్పాట్లను ఎమ్మెల్యేలు, డివైఎస్ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలు..సీఎం కప్ పోటీలలో భాగంగా నిర్వహించే టార్చ్ ర్యాలీ, క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సీఎం కప్ పోటీల నిర్వహణకు సంబంధించి వివరాలను డివైఎస్ఓ, ఎమ్మెల్యేలకు వివరించారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో డివైఎస్ఓతో పాటు, ఎస్ఎఫ్జి సెక్రటరీ రవీందర్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు భోజన్న, ఇమ్రాన్, పోశెట్టి లు ఉన్నారు.

## ఆదివాసి కొలవార్ సర్పంచులకు సన్మానం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 4 (నినాదం) :**
ఆదివాసీ కొలవార్(మన్నేర్ వార్లు) సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు డబ్బా బాపు అధ్వర్యంలో ఆదివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం భవనంలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,ఉపసర్పంచ్,మరియు వార్డు సభ్యులుగా ఎన్నికైన ఆదివాసీ కొలవార్(మన్నేర్ వార్లు) లను కొలవార్ జాతీయ అధ్యక్షులు సుంకె కిష్టయ్య, రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య, జిల్లా అధ్యక్షులు డబ్బా బాపు శాలువాలతో, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఆదివాసీ కొలవార్ ప్రజలు గ్రామ అభివృద్ధితో పాటు ఆదివాసీ కొలవార్ల సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలని వారు కోరారు. అలాగే జనవరి 8 న జరిగే ఆదివాసీ కొలవార్ ఆత్మ గౌరవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కొలవార్ సంఘస్తులు, సర్పంచులు పాల్గొన్నారు.

## ముదిరాజులు రాజకీయంగా చైతన్యమవ్వాలి

### ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 04.(నినాదం):**



నేడు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో జరిగిన ముదిరాజ్ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు సన్మాన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులు రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ముదిరాజులు యాచించే స్థాయి నుంచి శాచించే స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏ గ్రూపులోకి మార్చడానికి తన వంతు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తానని హామీనిచ్చారు. రాబోయే మున్సిపల్, ఎంపిటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో ముదిరాజులు అధిక స్థాయిలో గెలుపొందే విధంగా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేసి, రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉద్బోటించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులు ఉపసర్పంచ్లు , వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు చొప్పరి శంకర్ ముదిరాజ్, మద్దెల సంతోష్ ముదిరాజ్, గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, అల్లుడు జగన్ ముదిరాజ్, బొజ్జ నారాయణ ముదిరాజ్, శివయ్య ముదిరాజ్, పాతర్ల హరీష్ ముదిరాజ్, దర్శనం దేవేందర్ ముదిరాజ్, మొగిలి రాములు ముదిరాజ్, ఉడుత గంగాధర్ ముదిరాజ్, బోండ్ల గంగాధర్ ముదిరాజ్, సోలాపూర్ రాజేశ్వర్ ముదిరాజ్, కిష్టయ్య ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, అదేవిధంగా ముదిరాజ్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

నినాదం

సోమవారం । తెలంగాణ
5 జనవరి 2026
www.ninadam.in

# పాకాల చెరువులోకి దేవాదుల నీటి విడుదల

**మంత్రి సీతక్క పర్యవేక్షణలో ములుగు పంప్‌హౌస్‌లో మోటార్ల ప్రారంభం**



**నల్లబెల్లి, జనవరి 4(నినాదం):** వరంగల్ జిల్లా నర్సంపేట ములుగు దేవాదులపంప్‌హౌస్ నుంచి పాకాల చెరువులోకి సాగునీటిని విడుదల చేసేందుకు దేవాదుల ఇంజనీరింగ్ అధికారులు మోటార్లను ప్రారంభించారు. నర్సంపేట నియోజకవర్గ రైతులకు సాగునీటి భరోసా కల్పించాలనేలక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క ప్రత్యక్ష పర్యవేక్షణలో చేపట్టారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.పాకాల చెరువుతో పాటు మాన్సింగ్ తండా, మూడుచెక్కలపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న వేల ఎకరాల వ్యవసాయ భూములకు నీటి సరఫరా కల్పించేందుకు రెండు ప్రధాన పైప్‌లైన్ల ద్వారా నీటిని పంపిస్తున్నారు. దీంతో వరి, మిర్చి, కూరగాయలు తదితర పంటలకు తక్షణ సాగునీటి అవసరాలు తీరనున్నాయని వ్యవసాయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటీవల వర్షాల కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు దేవాదుల నీటి విడుదల ఊరటనిచ్చిందని స్థానికులు తెలిపారు.ఇదే క్రమంలో వారం రోజుల అనంతరం రంగయ్య చెరువులోకి కూడా నీటిని విడుదల చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు దేవాదుల ఇంజనీరింగ్ అధికారులు వెల్లడించారు. దీని ద్వారా మరిన్ని గ్రామాలకు సాగునీటి సౌకర్యం అందనుందని పేర్కొన్నారు. సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదుల ములుగు జిల్లా చీఫ్ ఇంజనీర్ కుమారస్వామి,సూపరింటెండింగ్ ఇంజనీర్ స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ, డిప్యూటీ ఇంజనీర్ యశ్వంత్, అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్‌తో పాటు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దేవాదుల నీటి విడుదలతో ప్రాంతీయ వ్యవసాయ రంగానికి కొత్త ఊపొచ్చిందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కోదాడకు చేరిన జాగృతి జనం బాట

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఘనంగా స్వాగతం పలికిన మహిళలు**

**అనంతగిరి మండలంలో సైతం పర్యటించిన కవిత**



కోదాడ,నినాదం: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జాగృతి జనం బాట ఆదివారం కోదాడకు చేరింది. సూర్యాపేట నుండి బయల్దేరిన ఆమె బైపాస్ రోడ్డు నుండి కోదాడలోని ఖమ్మం క్రాస్ రోడ్డుకు ర్యాలీగా తరలి వెళ్లారు చేరుకున్నారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో గిరిజన మహిళలు వేషధారణలో బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఖమ్మం క్రాస్ రోడ్ నుండి రంగా థియేటర్ వరకు జాగృతి కార్యకర్తలతో తరలి వెళ్ళారు.రహదారి వెంట సెల్ఫీలు కరచాలనికి మహిళలు ,అభిమానులు ఉత్సాహం చూపించారు. జనానికి అభివాదం చేస్తూ ర్యాలీ లో పాల్గొన్నారు.కేసీఆర్ బిడ్డ అంటూ కవిత ను చూసేందుకు జనం ఎగబడ్డారు. ఆమె రాష్ట్ర కార్యదర్శి కందులు మధు, జాగృతి నాయకులు ఉన్నారు.

**ఉద్యమకారుడు మహమూద్ కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత పరామర్శ..**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ప్రముఖ ఉద్యమకారుడు దివంగత ఎం.డి. మహమూద్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం పరామర్శించారు. కోదాడ పట్టణంలోని రోషమ్మ గారి వీధిలో ఉన్న మహమూద్ నివాసానికి వెళ్లిన ఆమె, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2021లో మహమూద్



మరణించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ సమయంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహమూద్ భార్య షహీనాజ్, కుమారుడు మజహర్‌లతో మాట్లాడి, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**గొప్ప పథకం అంటూ ప్రశంసించిన కవిత..**

అనంతగిరి మండలం గొండ్రియల గ్రామంలో కవిత పర్యటించారు. గ్రామంలోని శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు స్వయంగా నిర్వహిస్తున్న మన ఊరు మహాలక్ష్మి పథకం గురించి గ్రామస్తుడు బుచ్చి రాములు కవిత దృష్టికి తీసుకువెళ్లారు.గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు ఈ పథకం ద్వారా డబ్బులు ఇవ్వడం నిజంగా గొప్ప విషయం అని కొనియాడారు. మిగతా గ్రామాలు గొండ్రియల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# సమన్వయంతో పని చేస్తే అద్భుత ఫలితాలు

**కలెక్టర్ జితేష్ వి పటేల్**






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి4 (నినాదం) :** ప్రభుత్వ ఉద్యోగులు సమన్వ యంతో పనిచేస్తే జిల్లాలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టీఎన్జీవో, టీజీవో, ట్రస్మా ఆధ్వర్యంలో పాల్వంచ లోని ఓ గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన ఃప్రగతి టుగెదర్ః కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సాధించిన ప్రగతికి సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. జిల్లా అభివృద్ధికి కావలసిన వనరులు పుష్కలంగా ఉన్నాయని.. వాటిని ఉపయోగించుకోవడంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మునగ, అజోల్ల, సమీకృత వ్యవసాయం, కొర్రమీను, కంజు పిట్టల పెంపకం, బయోచార్, ఇటుకల తయారీ వంటి వాటిల్లో మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. వీటిపై మరింత దృష్టి సారిస్తే జిల్లా రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ.. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికే గిరిజన విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేందుకు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగిస్తున్నామ న్నారు. గిరిజన మ్యూజియాన్ని ఆధునికరించి సందర్శకుల సంఖ్యను పెంచినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆదివాసి సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం

**గుండాల, జనవరి 4 (నినాదం):** మండల కేంద్రంలో ఆదివారం యాపలగడ్డ గ్రామ సమీప పగిద్దరాజు గద్దెల దగ్గర ఆదివాసీ సంక్షమ పరిషత్ మండల అధ్యక్షులు పూనెం రమణబాబు అధ్యక్షతన ఆదివాసీ సర్పంచ్, ఉపసర్పంచులను ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోరం సీతారాములు(గుండాల), కల్తి రాధ(ముత్తాపురం), కల్తి రజిత (మామకన్ను), చింత వెంకటేశ్వర్లు(లింగగూడెం), కల్తి కృష్ణారావు (దామరతోగు), కల్తి కృష్ణవేణి(సాయనపల్లి), ఈసం సుమలత(శంభునిగూడెం), ఢిల్లీ వసంతరావు(శెట్టుపల్లి), ఉప సర్పంచులు.(గుండాల) తాటి పాపారావు, (పడుగోనిగూడెం) జోగ రాజేష్, (ముత్తాపురం) తాటి రమేష్,(మామకన్ను) కోడెం భరత్, (శంభూనిగూడెం) వట్టం కృష్ణయ్య, (కచనపల్లి) పూనెం అశోక్ కుమార్, (లింగగూడెం) కుంజ శోభన్ బాబు, (రోళ్లగడ్డ) ఈసం ప్రేమ్ సాగర్, (సాయనపల్లి) తోలేం సమ్మయ్య, (చెట్టుపల్లి) ఈర్ప సమ్మయ్య, (దామరతోగు) కల్తీ సత్యవతి లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ మండలంలో 1/70 చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయడానికి మీరంతా కృషి చేయాలని, రేపు రాబోయే రోజులో లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే నినాదానికి మీ తోడ్పాటు అందించాలని, ఆదివాసీల ఆస్తిత్వం కోసం జరగబోయే ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆదివాసీ సంక్షమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర, ఆదివాసీ సంక్షమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి ముక్తి రాజు, తుడుందెబ్బ ప్రచార కార్యదర్శి తాటి మధు, పెండెకట్ల మహేందర్, గొగ్గెల సుధాకర్, పూనెం వసంత్, ఎదలపల్లి వసంత్, కల్తి జోగయ్య, మోకాళ్ళ కృష్ణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో అన్ని మున్సిపాలిటీలో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ



**పాలేరు జనవరి4 (నినాదం) :** ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా లో అన్ని మున్సిపాలిటీ లో పోటీ కి సిద్ధం గా ఉంది,విధ్య,వైద్య ఉపాధి హామీల తో పార్టీ ముందుకు వెళ్తుంది,సామాజిక కార్యకర్తలు,నీతి నిజాయితీ గా పాలన చేయాలి అనే ఉద్దేశం తో పని చేసే వారికీ ప్రాధాన్యం.సమాజం లో మార్పు కోరుకునే వారు ముందుకు రావాలి అని పార్టీ కోరుతుంది.ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీ కావడం తో బ్యాలెట్ లో మొదటి గా పార్టీ గుర్తు చీపురు ఉంటది.గత నెలలో పంజాబ్ లో స్థానిక ఎన్నికలు లో 93% విజయం సాధించింది.పంజాబ్ లో ప్రభుత్వం పాలన తీరు కు ఆమ్ ఆద్మీ పార్టీ కి ప్రజలు బ్రహ్మరధం పట్టారు 4 ఇయర్స్ పరిపాలన లో ప్రజా వ్యతిరేకత లేక పోవడం పాలన తీరు కు నిదర్శనం.గోవా,కేరళ లో కూడా ఆమ్ ఆద్మీ పార్టీ కి మంచి ఫలితాలు వచ్చాయి, తెలంగాణా లో సర్పంచ్, వార్డు మెంబెర్లు కూడా గెలిపోందారు.తెలంగాణా లో మున్సిపాలిటీలో ఆప్ పార్టీ గట్టి పోటీ ఇస్తుంది అని.ప్రజా వ్యతిరేక.పాలన చేస్తున్నా కాంగ్రెస్,బీజేపీ విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్తాము అని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జ్ లు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు.

NINADAM CINEMA

# ట్రెడిషనల్ వేర్‌లో టాలీవుడ్ నటి..

**ముట్టుకుంటే కందిపోయేలా ఉన్నావంటూ కామెంట్స్**



టాలీవుడ్ యాంకర్ కమ్ నటి అనసూయ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఈ భామ జబర్దస్త్ కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్ షో ద్వారా ఎంతో పేరు సంపాదించుకుంది. దీంతో ఈ చిన్నదానికి సినిమాల్లో నటించే అవకాశం వచ్చింది. అలా రామ్ చరణ్ నటించిన 'రంగస్థలం' మూవీలో రంగమ్మత్తగా నటించి మెప్పించింది. దీంతో అక్కడి నుంచి ఆమె కెరీర్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఆ తర్వాత కూడా 'పుష్ప' 'పుష్ప-2' వంటి భారీ సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఇటీవల వచ్చిన అరి వంటి సినిమాల్లో.. కూడా ఆమె నటన ప్రత్యేకంగా నిలిచింది. ఇదిలా ఉంటే.. అనసూయ సోషల్ మీడియా లో చేసే రచ్చ అంతా ఇంతా కాదు. నిత్యం ఫొటోలు, వీడియోలు పంచుకుంటూ.. తన అభిమానులతో తరచూ కమ్యూనికేట్ అవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గామారింది. తాజాగా అనసూయ తన సోషల్ మీడియాలో చీరలో ట్రెడిషనల్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో గ్రీన్ కలర్ శారీకి మల్టీ కలర్ బ్లౌజ్‌తో పెయిరప్ చేసింది. ఇక పూలు పెట్టుకొని షార్ట్ నెక్లెస్‌ను వేసుకుంది. చెవులకు బుట్టాలు, చేతులకు గాజులు, వేలికి రింగ్, కొప్పు వేసుకుని వాటికి పూలు పెట్టుకుని చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోస్ నెట్టింట వైరల్‌గా మారగా.. వీటిని చూసిన నెటిజన్లు ముట్టుకుంటే కందిపోయేలా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# నేను ఆ టైంలో రెడ్ లైట్ ఏరియాకు వెళ్లాను..



శ్వేతా బసు ప్రసాద్ 'కొత్త బంగారు లోకం' సినిమాతో తెలుగు తెరకు హీరోయిన్‌గా పరిచయమైంది. వరుణ్ సందేశ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాకు శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం వహించాడు. అప్పట్లో ఈ సినిమా ఒక ట్రెండ్ సెట్టర్. అలా ఆ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్‌గా మారింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించినా ఈ సినిమా ఇచ్చినంత హిట్ ఏది ఇవ్వలేదు. అయితే కొన్నేళ్లు ఇండస్ట్రీకి కనిపించకుండా వెళ్ళిపోయిన ఈ అమ్మడు ప్రజెంట్ బాలీవుడ్‌లో వరుస సినిమాలు, సిరీస్‌లు చేస్తూ హీరోయిన్‌గా రాణిస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ శ్వేతా బసు ప్రసాద్‌కు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఒకప్పుడు బరువు పెరిగి బొద్దుగా కనిపించే శ్వేత ఇప్పుడు బరువు తగ్గి.. సన్నజాజి తీగలా మారింది. నిత్యం హాట్ హాట్ ఫొటోస్‌ను షేర్ చేస్తూ కుర్రకారుకు కునుకు లేకుండా చేయడంలో అమ్మడు ముందు ఉంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ చిన్నది ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. 'నేను లాక్ డౌన్ సమయంలో 'ఇండియా లాక్ డౌన్ల అనే సినిమాలో నటించాను. అందులో వేశ్య పాత్రలో నటించాను. అయితే ఈ సినిమాలో భాగంగా ముంబైలోని రెడ్ లైట్ ప్రాంతంలో నివసించే మహిళలు లాక్ డౌన్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు అనేది స్వయంగా తెలుసుకోవడానికి.. నేను ముంబైలోని రెడ్ లైట్ ఏరియాలోని కామాటిపురను సందర్శించాను' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

# ఎలిగెంట్ లుక్‌లో టాలీవుడ్ హీరోయిన్..

**గార్జియస్ అంటూ నెటిజన్ల కామెంట్స్**



'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ల సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన రకుల్ ప్రీత్ సింగ్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఇక ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే వరుస విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. అలా రామ్ చరణ్ అల్లు అర్జున్ రవితేజ మహేష్ బాబు వంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి క్రేజ్ సంపాదించింది. ఇక 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ల, 'లక్ష్యం', 'సరైనోడు', 'నాన్నకు ప్రేమతో', 'ధ్రువ' వంటి సూపర్ హిట్స్‌తో టాలీవుడ్‌లో టాప్ రేంజ్‌లో నిలిచింది. అయితే ఈ మధ్య రకుల్‌కి టాలీవుడ్‌లో అవఅబశ్రీశ్రీకాశాలు కరువఅబశ్రీశ్రీయ్యాయి. దీంతో బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తుంది. ఇక ఈ భామ పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే నిర్మాత జాకీ భగ్నానిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. అప్పటినుంచి భర్తతో మ్యారేజ్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా రకుల్ తన ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ షేర్ చేసింది. అందులో బేబీ పింక్ కలర్ లెహంగాలో బుట్టబొమ్మలా రెడీ అయింది. జుట్టు విరబోసుకొని, ఎలిగెంట్ లుక్‌లో సూపర్ క్యూట్ అనిపించింది. ఇక ఈ పిక్స్‌కు 'హలో, నూతన సంవత్సరం. దయతో, ప్రశాంతంగా మరియు గులాబీ రంగులో ఉందాం' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. ఇక దీన్ని చూసిన నెటిజన్లు గార్జియస్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# వామ్మో వాయ్యో అంటూ ఆ ఫొటోలు షేర్ చేసిన హీరోయిన్..



**ఎందుకు ఇంత హాట్‌గా ఉన్నావంటూ కామెంట్స్‌రి**

మాస్ మహారాజ్ రవితేజ నటిస్తున్న తాజా సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఆషిక రంగనాథ్ డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇక దీన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 13న గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇక ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చి సాంగ్స్, టీజర్స్, పోస్టర్స్ అన్నీ సినిమాపై ఆసక్తిని పెంచాయి. అయితే తాజాగా ఈ సినిమాలోని 'వామ్మో.. వాయ్యో..' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియా తనదైన మాస్ బీట్స్‌తో స్వరపరిచిన ఈ పాటకు దేవ్ పవార్ సాహిత్యం అందించగా, స్వాతి రెడ్డి తన గాత్రంతో పాటకు మరింత హుషారుని తీసుకువచ్చారు. ప్రస్తుతం ఈ న్యూస్ యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఈ క్రమంలో తాజాగా ఆషికా రంగనాథ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేసింది. అందులో వామ్మో వాయ్యో సాంగ్ కోసం తాను రెడీ అయినది, డ్యాన్స్ స్టెప్స్ నేర్చుకున్నది, ఈ పాట టైంఅబశ్రీశ్రీలో తీసుకున్న ఫొటోలను షేర్ చేస్తూ.. 'వామ్మో వాయ్యో.. మొట్టమొదటి మాస్ తెలుగు పాట. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, నేను నా హృదయాన్ని నింపుకుని వెనకడుగు వేయకుండా డ్యాన్స్ చేశాను. అన్ని ప్రయత్నాలు, కష్టమంతా ప్రతి పనికి విలువ.. పిచ్చి ప్రేమకు ధన్యవాదాలు .. అలాగే శేఖర్ మాస్టర్, రవితేజ, డింపుల్ హయాతీకి కూడా థాంక్యూ' అంటూ రాసుకొచ్చింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారగా.. దీన్ని చూసిన నెటిజన్లు ఎందుకు ఇంత హాట్‌గా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787